ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..
29.6.2025 ఆదివారం Sunday
సంపుటి (volume): 1
సంచిక (Issue): 29
పేజీలు : 16
Pages : 16
వెల రూ. 2.00
Published from : Hyderabad
Circulated to : Telangana

రిపోర్టర్లు కావలెను
జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.
తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.
9119949944
7897222788 - 7897222789



# డూప్లికేటుగాళ్లు!

## చెట్టు పేరుచెప్పి.. కాయలమ్ముతున్న వైనాలు

నిఖార్సైన 'నేటి సాక్షి' జర్నలిజంపై 'బురదజల్లే' కుట్రలు

సమాజ చీడ పురుగుల నుంచి 'వసూళ్ల పర్వం'?

పత్రికా క్రేజ్ ను సొమ్ము చేసుకుంటున్న కొందరు 'గులాబ్ జామున్' రాయుళ్లు

పత్రికకు సంబంధం లేకున్నా.. మనోడే.! మనం ఎంత చెబితే అంతని బిల్డప్పులు

కుదిరితే మనోడు.. బెడిసికొడితే 'జప్ఫాగాడు'

ప్రధాన పార్టీల వద్ద.. ప్రభుత్వ అధికారుల వద్ద సమాచారం రాకుండా అడ్డుకట్టలు

'నిజాలను-వాస్తవ రూపం'గా అందిస్తోన్న 'నేటి సాక్షి'పై నెగెటివ్ ప్రచారం

వివరాలు 6వ పేజీలో



## వైద్యారోగ్య శాఖ పోస్టులకు ఆర్థికశాఖ ఆమోదం

607 పోస్టులకు భర్తీకి నోటిఫికేషన్

ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

.. వివరాలు 2లో



## తాటికాయ గ్రామంలో అమానవీయం

మహిళను వివస్త్రను చేసి చిత్రహింసలు

ఆలస్యంగా వెలుగు చూసిన ఘటనతో పోలీసుల విచారణ

.. వివరాలు 2లో



# 2029లో నియోజకవర్గాల పునర్విభజన

## జంటనగరాల దాహార్తిని తీర్చిన ఘనత పీజేఆర్‌దే

పీజేఆర్ ఇల్లు జనతా గ్యారేజ్ లాగా ఉండేది

కంచగచ్చిబౌలి భూములను అభివృద్ధి చేస్తాం

పీజేఆర్ ప్లై ఓవర్‌ను ప్రారంభించిన సీఎం

2029లో నియోజకవర్గాల పునర్విభజన జరగబో తోందని.. శేరిలింగంపల్లి 4 నియోజక వర్గాలుగా మారుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చడంలో పీజేఆర్‌ది కీలకపాత్ర అని కొనియాడారు.



### పీవీ జయంతి సందర్భంగా సీఎం నివాళి

ఆర్థిక సంస్కరణల పితామహుడిగా కొనియాడిన రేవంత్

నెక్లెస్ రోడ్డు పివి ఘాట్ వద్ద నివాళి అర్పించిన మంత్రులు

02



# యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్య

శుక్రవారం రాత్రి బలవన్మరణం

శనివారం ఉదయం వెలుగులోకి..

ఉదయం నుంచి విభిన్న కథనాలు

ఆత్మహత్యే అని తేల్చిన వైద్యులు

పూర్ణచందర్‌రావుపై తల్లిదండ్రుల ఫిర్యాదు

తీరా రాత్రి మీడియాకు పూర్ణచందర్‌రావు సుదీర్ఘ లేఖ

**హైదరాబాద్, జూన్28:** ప్రముఖ న్యూస్ ఛానెల్‌లో పనిచేస్తున్న యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్య చేసుకున్నారు. హైదరాబాద్ చిక్కడపల్లి జవహర్ నగర్‌లోని శీలమ్స్ రెసిడెన్సిలోని ఆమె నివాసంలో బలన్మరణానికి పాల్పడ్డారు. పోలీసుల వివరాల ప్రకారం ఐదేళ్ల కిందట భర్తతో విడాకులు తీసుకున్నారు. ఆమె 12 ఏళ్ల కుమార్తె, మరో స్నేహితుడితో కలిసి ఉంటున్నారని మొదట తెలిసింది. అతనితో మనస్పర్థల కారణంగా ఆత్మహత్య చేసుకుంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని శవపరీక్ష కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. స్వేచ్ఛ తల్లిదండ్రులు రాంనరర్‌లో ఉంటున్నారు.

వివరాలు 4వ పేజీలో

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# 2029లో నియోజకవర్గాల పునర్విభజన



# వైద్యారోగ్య శాఖ పోస్టులకు ఆర్థికశాఖ ఆమోదం

### 607 పోస్టులకు భర్తీకి నోటిఫికేషన్.. ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, జూన్ 28 :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలిసారి వైద్య ఆరోగ్యశాఖలో ఉద్యోగాల భర్తీకి భారీ నోటిఫికేషన్ జారీ చేసింది. మొత్తం 607 పోస్టుల భర్తీకి ఆర్థికశాఖ అనుమతి ఇచ్చినట్టు ఇచ్చినట్టు తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (టీజీఎంహెచ్ఎఆర్బీ) సెక్రటరీ గోపీకాంత్‌రెడ్డి తెలిపారు. మల్టీ జోనల్1 లో 379 పోస్టులు, మల్టీ జోనల్2 లో 228పోస్టుల భర్తీకి నియామక పక్రియ జరగనుంది. జూలై 10వ తేదీ నుంచి దరఖాస్తుల స్వీకరణ పక్రియ ప్రారంభం కానున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. రాష్ట్రంలో వైద్య ఆరోగ్యశాఖ చాన్నాళ్ల తర్వాత భారీ ఉద్యోగ నోటిఫఇకేషన్ జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని మెడికల్ కళాశాలల్లో 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ ఖాళీలను ఈ నియామకం కింద భర్తీ చేయనున్నారు. దరఖాస్తు చేసుకునే వారి వయసు 46 ఏళ్ల లోపు ఉండాలి. సంబంధిత విభాగంలో అర్హత కలిగిన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ఓపెన్ చేసి పూర్తి వివరాలను తెలుసుకోవచ్చు. దరఖాస్తుల స్వీకరణ పక్రియ జూలై 10వ తేదీ నుంచి ఆరంభమ వుతుంది. జూలై 17 సాయంత్రం 5 గంటలలోపు అర్హులైన అభ్యర్థులు అధికారిక వెబ్ సైట్ - లో అప్లై చేసుకోవాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తులు స్వీకరిస్తారని గుర్తుంచుకోవాలి. దరఖాస్తు ఫీజు రూ.500 లు కాగా ప్రాసెసింగ్ ఫీజు రూ.200 చెల్లించాల్సి ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగ అభ్యర్థులు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. జూలై 18-జూలై 19 వరకూ అప్లికేషన్ ఎడిట్ ఆప్షన్ ద్వారా వివరాలు సరిచేసుకునే వెసులుబాటు ఉంటుంది. ఈ పోస్టుకు ఎంపికైన వారికి నెల జీతం రూ.68,900- రూ.2,05,500 మధ్య ఉంటుంది. నోటిఫికేషన్ ద్వారా పూర్తి వివరాలను తెలుసుకోవచ్చు.

# తాటికాయ గ్రామంలో అమానవీయం

### మహిళను వివస్త్రను చేసి చిత్రహింసలు

### ఆలస్యంగా వెలుగు చూసిన ఘటనతో పోలీసుల విచారణ

**హనుమకొండ, జూన్ 28 :** జిల్లాలో అత్యంత అమానవీయ ఘటన చోటు చేసుకుంది. ఓ మహిళను వివస్త్రను చేసి చిత్రవధ చేసిన ఘటన వెలుగు చూసింది. ధర్మసాగర్ మండలం తాటికాయలలో ఈ దారుణం జరిగింది. వివాహేతర సంబంధం పెట్టుకుందని ఓ మహిళను ఇనుప గ్రిల్స్ కట్టి, వివస్త్రను చేసి జననాంగాలపై జీడి పోసి చిత్రవధకు గురి చేశారు. తప్పు చేశామని క్షమించాలని వేడుకున్నా కూడా వినకుండా దాడి చేశారు. ఈ ఘటనపై సుమోటోగా కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు.

తాటికాయల గ్రామానికి చెందిన యువతితో మునుగు మండలం బోలోలుపల్లికి చెందిన రాజుకు పదేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ముగ్గురు సంతానం. అయితే ఇటీవల కాలంలో రాజు.. మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. పదిరోజుల క్రితం ఇద్దరు కలిసి గ్రామం నుంచి పారిపోయారు. వీరిద్దరి కోసం గాలించిన రాజు కుటుంబసభ్యులు ఎట్టకేలకు వారిని వెతికి పట్టుకుని తాటికాయల గ్రామానికి తీసుకొచ్చారు. ఆపై మహిళ పట్ల అత్యంత కిరాతకంగా వ్యవహరించారు. ఆమెను ఇనుప గ్రిల్స్‌కు కట్టి వివస్త్రను చేసి జననాంగాలపై జీడి పోసి దారుణంగా చిత్రవధ చేశారు. తరువాత ఇద్దరికీ గుండు గీయించారు. ఐదు రోజుల క్రితం జరిగిన ఈ ఘటన నేడు వెలుగులోకి వచ్చింది. ఈ దారుణ ఘటన అనంతరం రాజు, మహిళ కనిపించకుండా పోయారు. మహిళపై దాడి దృశ్యాలను కొందరు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అది కాస్తా వైరల్‌గా మారింది. దీంతో ధర్మసాగర్ పోలీసులు తాటికాయల గ్రామానికి చేరుకుని దాడిలో పాల్గొన్న కుటుంబసభ్యుల వివరాలను సేకరించారు. మహిళను చిత్ర హింసలకు గురిచేసిన కుటుంబాన్ని అదుపులోకి తీసుకున్నారు. అలాగే కనిపించకుండా పోయిన రాజు, మహిళ ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# కోల్‌కతా ఘటనలో సెక్యూరిటీ గార్డు అరెస్ట్

### ఇప్పటికే ముగ్గురిని అరెస్ట్ చేసిన పోలీసులు

**కోల్‌కతా,జూన్ 28 :** దేశవ్యాప్తంగా సంచలనం రేపుతున్న దక్షిణ కోల్‌కతా లా కాలేజీ సామూహిక అత్యాచార ఘటనలో పోలీసులు తాజాగా సెక్యూరిటీ గార్డును అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ముగ్గురని అరెస్ట్ చేశారు. అంతకుమునుపు, ప్రధాన నిందితుడితో పాటు మరో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. పోలీసు వర్గాల కథనం ప్రకారం, విద్యార్థినిపై లైంగిక దాడి జరిగిన సమయంలో సెక్యూరిటీ గార్డు ఆ పరిసరాల్లోనే ఉన్నాడు. నిందితుడి సూచనల మేరకు అతడు గార్డు రూమ్‌లో బాధితురాలిని ఒంటరిగా వదిలి వెళ్లిపోయాడు. సహాయం కోసం ఆమె పలుమార్లు వేడుకున్నా అతడు జోక్యం చేసుకోలేదు. ఈ ఘటన గురించి కాలేజీ అధికారులకు లేదా పోలీసులకు ఫిర్యాదు చేయడం సెక్యూరిటీ గార్డు బాధ్యత. కానీ అతడు ఇవేవీ చేయలేదని పోలీసులు చెబుతున్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శించిన విషయం సెక్యూరిటీ గార్డును ప్రశ్నించినప్పుడు స్పష్టమైందని అన్నారు. ఈ నేపథ్యంలో అతడిని అరెస్టు చేసినట్టు తెలుస్తోంది. జూన్ 25న సెక్యూరిటీ గార్డు గదిలో నిందితురాలిపై కొన్ని గంటల పాటు లైంగిక దాడి జరిగింది. కాలేజీకి చెందిన తృణమూల్ కాంగ్రెస్ ఛాత్ర పరిషత్ విభాగం మాజీ ప్రెసిడెంట్ మోనోజిత్ మిశ్రా ఈ దారుణానికి పాల్పడగా మిగతా ఇద్దరు అతడికి సహకరించారు. శుక్రవారం ఈ ఘటన వెలుగులోకి రావడంతో కలకలం రేగింది. కాలేజీ మెయిన్ గేట్‌ను లాక్ చేశాక, సెక్యూరిటీ గార్డును గది బయట కూర్చోబెట్టి తనపై దారుణానికి ఒడిగట్టారని బాధితురాలు పేర్కొన్నారు. సెక్యూరిటీ గార్డు అక్కడే ఉన్నా సాయం చేయలేదని తెలిపారు. ప్రధాన నిందితుడైన మోనోజిత్ మిశ్రాను బుధవారం పోలీసులు అరెస్టు చేశారు. సహ నిందితులు జైబ్ అహ్మద్ (19), ప్రమిత్ ముఖర్జీని పోలీసులు గురువారం అరెస్టు చేశారు.

### జంటనగరాల దాహార్తిని తీర్చిన ఘనత పీజేఆర్‌దే

### పీజేఆర్ ఇల్లు జనతా గ్యారేజ్ లాగా ఉండేది

### కంచగచ్చిబౌలి భూములను అభివృద్ధి చేస్తాం

### పీజేఆర్ ఫ్లై ఓవర్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,జూన్28 :** 2029లో నియోజకవర్గాల పునర్విభజన జరగబోతోందని.. శేరిలింగంపల్లి 4 నియోజకవర్గాలుగా మారుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చడంలో పీజేఆర్‌ది కీలకపాత్ర అని కొనియాడారు. పీజేఆర్ కృషి వల్లే హైదరాబాద్‌కు గోదావరి, కృష్ణా జలాలు వచ్చాయని ఉద్ఘాటించారు. శనివారం పీజేఆర్ ఫ్లై ఓవర్‌ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఆటంకాలను అధిగమించి కంచ గచ్చిబౌలిని అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. అక్కడి భూముల్లో అభివృద్ధి ఆటంకాలు తాత్కాలికమేనని, కంచ గచ్చిబౌలిలో కొత్త కంపెనీల ఏర్పాటుతో 5 లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. కొండాపూర్-గచ్చిబౌలి మార్గంలో 6 లైన్లతో 1.2 కిలోమీటర్ల పై వంతెనను ప్రభుత్వం నిర్మించింది. రూ.182.72 కోట్ల వ్యయంతో గచ్చీబౌలి నుంచి కొండాపూర్ వరకు వంతెన నిర్మాణం చేపట్టింది. దీంతో గచ్చిబౌలి చౌరస్తా దగ్గర ట్రాఫిక్ సమస్య తగ్గనుంది. దీనిని ప్రారంభించిన అనంతరం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఉపాధి కోసం చాలామంది హైదరాబాద్ వస్తుంటారని తెలిపారు పేదల నాయకుడిగా పీజేఆర్ గొప్పపేరు సంపాదించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశంసించారు. ప్రజలు ఎప్పుడు పిలిచినా పలికే నాయకుడు పీజేఆర్ అని అభివర్ణించారు. గతంలో పీజేఆర్ ఇల్లు ఒక జనతా గ్యారేజ్‌లా కనిపించేదని గుర్తుచేసుకున్నారు. జంటనగరా ల్లో 25 ఏళ్లపాటు పీజేఆర్ శకం నడిచిందని గుర్తుచేసుకు న్నారు. పీజేఆర్ మంత్రిగా ఉన్నప్పుడే హైటెక్ సిటీకి పునాది పడిందని తెలిపారు. హైటెక్ సిటీని ముందుకు తీసుకెళ్లింది చంద్రబాబే అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. భాగ్యనగర అభివృద్ధికి ఎవరూ అడ్డుపడినా ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎన్నికల వరకే రాజకీ యాలు.. ఆ తర్వాత అభివృద్ధిపైనే తమ దృష్టి అని స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా మార్చాలని కోరారు. అభివృద్ధిలో స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళుతున్నామని అన్నారు. రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులను తెచ్చేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను కొందరూ అడ్డుకునే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయం ముసుగులో అవాంతరాలు కల్పిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'హైదరాబాద్‌లో ఆర్టీసీ డీజిల్ బస్సులు ఉండొద్దని నిర్ణయించాం. డీజిల్ బస్సులను జిల్లాలకు తరలించాలని ఆదేశించాం. హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ వాహనాలకు పన్ను మినహాయింపు ఇస్తున్నామని అన్నారు. ఆటోలు కూడా సిఎన్‌జి ఎలక్ట్రిక్ వెర్షన్‌లోకి మారాలి. హైదరాబాద్ నగరంలో అనేక నాలాలు, చెరువులు కబ్జాకు గురయ్యాయి. ఆక్రమణలకు గురైన వాటిని హైడ్రా ద్వారా తొలగిస్తున్నాం. ఎన్ కన్వెన్షన్‌లో రెండెకరాలను ప్రభుత్వానికి స్వచ్ఛందంగా అప్పగించి.. నటుడు నాగార్జున నిజమైన హీరో అనిపించుకున్నారు. రంగారెడ్డి జిల్లాకు శ్రీధర్‌బాబును ఇన్‌చార్జి మంత్రిగా చేశాం. రంగారెడ్డి జిల్లా అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లాలి. మెట్రో, మూసీ ప్రాజెక్టులకు కేంద్రం సహకరించడం లేదు. రేపు అమిత్ షా తెలంగాణకు వస్తున్నారు.. మరోసారి కలిసి విజ్ఞప్తి చేస్తాం. రాజకీయాలు వదిలేసి హైదరాబాద్ అభివృద్ధికి కలిసి పనిచేద్దాం.నేను దాదాపు 35 సార్లు ఢిల్లీ వెళ్లా. ప్రధాని సహా అనేకమంది కేంద్రమంత్రులను కలిశా. కానీ రాష్ట్రానికి కేంద్రం నుంచి చెప్పుకోదగ్గ ప్రాజెక్టులు రాలేదు. హైదరాబాద్‌కు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఏం ఇచ్చారు. ఈ విషయం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆలోచించుకోవాలి. తెలంగాణ ప్రజలు బీజేపీకి 8 మంది ఎంపీలను ఇచ్చారు. కేంద్రం నుంచి బీజేపీ నేతలు ఏం తెచ్చారో చెప్పగలరా' అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. 3 లేయర్లుగా తెలంగాణను విభజించాలనుకున్నాం. రాబోయే 100 రోజుల్లో కోర్ అర్బన్ రీజియన్‌కు సంబంధించిన ప్రణాళికలు సిద్ధమవుతాయి. కాలుష్యం కారణంగా నేడు దిల్లీలో నివసించలేని పరిస్థితి ఏర్పడింది. దేశ రాజధానిలో నివసించలేని పరిస్థితి వచ్చిందంటే పాలకులు సరైన ప్రణాళిక లేకపోవడమే కారణం. వర్షం వస్తే చెన్నై అతలాకుతలమవుతోంది, బెంగళూరు నగరం ట్రాఫిక్‌లో చిక్కుకుంటోంది. దిల్లీ, చెన్నై, బెంగళూరు నుంచి మనం నేర్చుకోవాలి. హైదరాబాద్‌లో కాలుష్యం తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాం. డీజిల్ బస్సులను నగరానికి అవతలకు పంపించే చర్యలు చేపట్టాం. నగరంలో 3వేల ఎలక్ట్రిక్ బస్సులు మాత్రమే తిరిగేలా చూస్తాం. ఎలక్ట్రిక్ కార్లు, ఆటోలు కొంటున్న వారికి పన్ను లేకుండా చేస్తున్నాం. నాలాలు కబ్జాలకు గురవడం వల్లే నగరంలో ముంపు తీవ్రత పెరిగింది. చెరువుల్లో అక్రమ నిర్మాణాలను మాత్రమే హైడ్రా కూల్చివేసింది. వరద నీళ్లు వెళ్లేందుకు చెరువుల్లేకుండా కొందరు కబ్జాలు చేశారు. బతుకమ్మకుంటను భారాస నాయకులు ఆక్రమించుకుంటే.. కబ్జా నుంచి విడిపించాం. హైదరాబాద్‌పై ఒత్తిడి పెరుగుతున్నందునే 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని చేపట్టాం. 2029లో నియోజకవర్గాల పునర్విభజన జరగబోతోంది. శేరిలింగంపల్లి నియోజకవర్గం నాలుగు నియోజకవర్గాల ుగా మారబోతోంది. అందరికీ అభివృద్ధిలో భాగస్వాముల య్యే అవకాశం వస్తుంది' అని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# పీవీ జయంతి సందర్భంగా సిఎం తదితరుల నివాళి

### ఆర్థిక సంస్కరణల పితామహుడిగా కొనియాడిన రేవంత్


### నెక్లెస్ రోడ్డు పివి ఘాట్ వద్ద నివాళి అర్పించిన మంత్రులు

**హైదరాబాద్,జూన్ 28 :** మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌లోని పీవీ ఘాట్ వద్ద పలువురు కాంగ్రెస్ నేతలు నివాళి అర్పించారు. భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీవీ నరసింహారావు సేవలను గుర్తుచేసుకున్నారు. బహుభాషాకోవిదుడిగా, రచయితగా, ఆర్థిక సంస్కరణల పితామహుడిగా ఆయన దేశానికి ఎనలేని సేవలను అందించారని కొనియాడారు. దేశాన్ని ప్రగతిపథంలో నడిపించడంలో పీవీ పాత్ర ఎనలేనిదన్నారు. సీఎంతో పాటు ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేంద్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి.. పీవీకి నివాళులు అర్పించారు. మాజీ ప్రధాని పీవీ నరసింహరావు జయంతి సందర్భంగా పీవీ ఘాట్‌లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రధానిగా, ముఖ్యమంత్రిగా పీవీ దేశంలో రాష్ట్రంలో అనేక సంస్కరణలు తెచ్చారన్నారు. ఆర్థిక సంస్కరణల తో భారత దేశాన్ని ప్రపంచంలో బలమైన ఆర్థిక శక్తిగా నిలబెట్టారని గుర్తుచేశారు. భూ సంస్కరణలతో సమాజంలో సమానత్వానికి కృషి చేశారని తెలిపారు. భూ సంస్కరణలో భాగంగా కాంగ్రెస్ ఇప్పటి వరకు 24 లక్షల ఎకరాలకు పైగా భూమిని పేదలకు పంచిందన్నారు. తెలంగాణలో గత పదేళ్లు పాలించిన ప్రభుత్వం ధరణి తెచ్చి పేదలను ఇబ్బంది పెట్టిందని విమర్శించారు. పేదల హక్కులను కాపాడడానికి భూ భారతి చట్టాన్ని తెచ్చామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. విద్యారంగం బలోపేతం పీవీతోనే సాధ్యమైందన్నారు. దేశ ఆర్థిక రంగంలో ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఆయన అనేక సంస్కరణలు తెచ్చారని వివరించారు. కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, సీనియర్ నేత వి.హనుమంతరావు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల బీజేపీ అధ్యక్షుల ఎన్నిక

మొదటి పేజీ తరువాయి

విడుదలైంది. మూడు రోజుల్లో ఎన్నికల పక్రియ పూర్తి చేయాలని అధిష్ఠానం నిర్ణయించింది. బీజేపీ రాష్ట్ర ఎన్నికల అధికారి, ఎంపీ పాకా సత్యనారాయణ విజయవాడలో మీడియా సమావేశం నిర్వహించి.. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించారు. పాకా సత్యనారాయణ మాట్లాడుతూ? 'అంతర్గత ప్రజాస్వామ్యం పాటిస్తున్న ఏకైక పార్టీ బీజేపీ అన్నారు. ఆదివారం అధ్యక్ష ఎన్నిక నోటిఫికేషన్ జారీ అవుతుంది. 30న ఉదయం 11 నుంచి 1 వరకూ నామినేషన్ స్వీకరణ పక్రియ ఉంటుంది. 30న మధ్యాహ్నం 1 నుంచి 2 వరకూ నామినేషన్ల స్క్రూటిని నిర్వహిస్తారు. సాయంత్రం 4 లోపు ఉపసంహరణకు గడువు. జూలై 1న అధ్యక్ష ప్రకటన, బాధ్యతల స్వీకరణ ఉంటుంది. జాతీయ కౌన్సిల్ పీసీ మోహన్ ఎన్నికల అబ్జర్వర్‌గా ఉంటారని చెప్పారు.అలాగే తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక కోసం ఆదివారం నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. సోమవారం నామినేషన్లు స్వీకరిస్తారు. జులై 1న ఎన్నికలు నిర్వహిస్తారు. ఈ మేరకు బీజేపీ పార్టీ ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుతం దగ్గుబాటి పురందేశ్వరి, కిషన్‌రెడ్డిలు తెలుగు రాష్ట్రాలకు అధ్యక్షులుగా ఉన్నారు. నోటిఫికేఏషన్‌తో భాజపా సంస్థాగత ఎన్నికల పక్రియ తుది దశకు చేరుకుంది. రెండురాష్ట్రాల్లోనూ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక కోసం ఆదివారం నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. సోమవారం నామినేషన్లు స్వీకరిస్తారు. జులై 1న ఎన్నికలు నిర్వహిస్తారు. ఈ మేరకు పార్టీ ప్రకటన విడుదల చేసింది. తెలంగాణ నుంచి పలువురు పోటీలో ఉన్నారు. డికె అరుణ, ఈటెల రాజేందర్, రఘునందన్ రావు,రామచంద్రరావులు ప్రధాన పోటీదారులుగా ఉన్నారు.



# మంత్రి అడ్లూరికి తప్పిన ప్రమాదం

**ధర్మపురి, జూన్28 :** రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ మైనార్టీ,వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కారు ప్రమాదానికి గురైంది. ఆయన ప్రయాణిస్తున్న కారును మరో కారు ఢీకొట్టింది. దీంతో మంత్రి కారు టైరు ఊడిపోయింది. శనివారం సాయంత్రం మెట్‌పల్లి నుంచి ధర్మపురి వెళుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదంలో మంత్రితో పాటు ఎవ్వరికీ ఏమీ కాలేదని తెలుస్తోంది. ఇక, తన కారు టైరు ఊడిపోవంటంతో కార్యకర్త కారులో మంత్రి వెళ్లిపోయారు. ఇదిలావుంటే మాజీ మంత్రి హరీష్ రావుకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కౌంటర్ ఇచ్చారు. 'నిరుద్యోగులకు బీఆర్ఎస్ ఎన్ని ఉద్యోగాలు ఇచ్చిందో హరీష్ చెప్పగలరా. బీఆర్ఎస్ ఇచ్చిన ఉద్యోగాలపై శ్వేత పత్రం విడుదల చేసే దమ్ముందా. ఒక్క ఉద్యోగికి అయినా.. కేసీఆర్ నియామక పత్రం అందించారా. ప్రజలను డైవర్ట్ చేసేలా హరీష్ మాట్లాడుతున్నారు.

నిరుద్యోగులను ఏడిపించింది మీరు కాదా. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బీఆర్ఎస్ పాడు చేసింది. కాంగ్రెస్ పాలనను చూసి ఓర్వలేక పోతున్నావా. నిరుద్యోగుల గురించి మాట్లాడే హక్కు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులకు లేదు. మీ మనుగడ కోసమే ప్రభుత్వంపై బురద జల్లుతున్నారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఒకే ఏడాదిలో 59 వేల ఉద్యోగాలు ఇవ్వలేదు' అని అన్నారు.

# ఇరిగేషన్ శాఖను భ్రష్టు పట్టించిన కేసీఆర్

## ప్రాజెక్టుల నిర్వహణను పట్టించుకోని నాటి పాలకులు.. జూరాల ప్రాజెక్టును సందర్శించిన మంత్రి ఉత్తమ్




**గద్వాల :** పదేళ్ల కేసీఆర్ పాలనలో ఇరిగేషన్ శాఖని భ్రష్టు పట్టించారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లపాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాజెక్టులకు మాజీ సీఎం కేసీఆర్ మె-యింటనెన్స్ చేయలేదని మండిపడ్డారు. శనివారం జూరాల ప్రాజెక్టని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ నేతలు సందర్శించారు. ప్రాజెక్ట్ క్రస్ట్ గేట్లను, 4,8 గేట్స్ ఐరన్ రోప్‌లను పరిశీలించారు. అనంతరం మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో కమీషన్లకు కక్కుర్తి పడ్డారని ఆరోపించారు. భారీ వాహనాలను జూరాలపై నడపటం సేఫ్టీ కాదని ఆనాడే అధికారులు నిర్ధారించారని... కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. జూరాల డ్యామ్‌కు అనుసంధానంగా మరో బ్రిడ్జికి రూ. 100 కోట్లు ఇప్పుడే మంజూరు చేస్తున్నామని ప్రకటించారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. భారీ వాహనాల వల్ల జూరాల ప్రాజెక్ట్‌కు ప్రమాదం ఉందని తెలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తరపున రూ. 100 కోట్లు మరో బ్రిడ్జి నిర్మాణానికి మంజూరు చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. పదేళ్ల పాటు కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉండి ప్రాజెక్ట్‌లను పట్టించుకోకపోవడంతోనే దెబ్బతింటున్నాయని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో పూడికతీత పనులు కూడా చేపట్టలేదని ధ్వజమెత్తారు. జూరాల ప్రాజెక్ట్ పూడికతీత పనులు వెంటనే చేపడతామని స్పష్టం చేశారు. రూ.300 కోట్లతో రెండవ గ్యాంటి క్రెన్ మంజూరు చేస్తున్నామని తెలిపారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.నీటిని ర్యాలంపాడు రిజర్వాయర్‌లో నింపేలా పనులు చేపడుతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. మల్లమ్మకుంట రిజర్వాయర్ పనులను కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. 90శాతం పూర్తయినా నె÷-టటెంపాడు పనులను కూడా కేసీఆర్ ప్రభుత్వం పూర్తి చేయలేకపోయిందని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వంలో నె÷-టటెంపాడుకి రూ.2,753 కోట్లు మంజూరు చేశామని గుర్తుచేశారు. డిసెంబర్ నాటికి వందశాతం పనులు చేసి నె÷-టటెంపాడు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. మక్తల్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని అన్నారు. ఇరిగేషన్ శాఖలో 1100 మంది ఇంజనీర్లను నియమించామని ప్రకటించారు. ప్రతిపక్షాలు సాగు, నీటి ప్రాజెక్ట్‌లపై తప్పుడు ప్రచారాలు చేయొద్దని హితవు పలికారు. ఇరిగేషన్ శాఖ అభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. వర్షాలు ముందుగా రావడంతో జూరాల ప్రాజెక్ట్ పనులు పూర్తి కాలేదని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. జూరాల ప్రాజెక్ట్‌పై ప్రతిపక్షాల నేతలు ప్రజలను భయాందోళనకు గురి చేశారని చెప్పారు. కాళేశ్వరం కుంగిపోతే ఏమికాదని మాట్లాడిన బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు జూరాలపై అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని ÷ర్ అయ్యారు. ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూసిన.. వారు నమ్మరని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.

# నేడు పసుపుబోర్డు కార్యాలయ ప్రారంభం

### అమిత్ షా చేతలు మీదుగా బోర్డుకు శ్రీకారం

### ఇచ్చిన హామీని నెరవేర్చిన ఘనత బిజెపిదే

### నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్



**నిజామాబాద్,జూన్28 :** పసుపుబోర్డు సాధించడం, ఇక్కడే బోర్డు కార్యాలయం ఏర్పాటు చేసుకోవడం నిజామాబాద్ రైతుల విజయమని ఎంపి ధర్మపురి అర్వింద్ అన్నారు. ఆదివారం నిజామాబాద్‌లో పసుపుబోర్డు కార్యాలయాన్ని హోంమంత్రి అమిత్ షా ప్రారంభించనున్నారు. ఈ క్రమంలో ఆదివారం తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రానున్నారు. ఉదయం 11.25 గంటలకు గుజరాత్ లోని అహ్మదాబాద్ ఎయిర్ పోర్టు నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1 గంటకు బేగంపేట విమానశ్రయానికి చేరుకోనున్నారు. మధ్యాహ్నం 1.45 గంటలకు బేగంపేట్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయలోని హెలిప్యాడ్ వద్దకు చేరుకోనున్నారు. అక్కడి నుంచి వినాయక్ నగర్ లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్నీ ప్రారంభించడానికి వెళ్లనున్నారు. ఇక, మధ్యాహ్నం 2 గంటలకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రారంభించ నున్నారు. 2 నుంచి 2.30 వరకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయంలోనే ఉండనున్నారు. మధ్యాహ్నం 2.35 గంటలకు నిజామాబాద్ లోని కంటేశ్వర్ క్రాస్ రోడ్ లో ఏర్పాటు చేసిన డి శ్రీనివాస్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. 2. 45 నుంచి 4 గంటల వరకు పాలిటెక్నిక్ గ్రౌండ్ లో జరిగే కిసాన్ మహా బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించనున్నారు. సాయంత్రం 5 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్టుకు చేరుకుని ఢిల్లీకి తిరుగు ప్రయాణం అవుతారు. ఈ సందర్భంగా అర్వింద్ మాట్లాడుతూ బిజెపి అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్రం ప్రభుత్వం దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తుందని అర్వింద్ అన్నారు. పసుపుబోర్డుకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఘనత బిజెపిదన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం పసుపు బోర్డును సాధించుకున్నామని అన్నారు. ఈనెల 29వ తేదీన నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించడానికి కేంద్ర మంత్రి అమిత్‌షా వస్తున్నారని చెప్పారు. రైతు సభకు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. దీంతో పసుపురైతులకు గిట్టుబాటు ధరలు దక్కడంతో పాటు, అంతర్జాతీయంగా ఎగుమతులకు అవకాశం పెరుగుతుందని అన్నారు. మోడీ 11 ఏళ్లలో కోట్లాది మంది పేదలకు ఇళ్లు కట్టించారని, వారికి నల్లా కనెక్షన్లు ఇప్పించారని ఎంపీ అన్నారు. అంతర్జాల సౌకర్యాన్ని విస్తరించారని, మారుమూల గ్రామాలకు విద్యుత్తు సౌకర్యం కల్పించారని, దేశంలో 60 కోట్ల మందికి ఆయుష్మాన్ భారత్ సౌకర్యం అందిస్తుందని, 50 కోట్ల మందికి జన్‌ధన్ బ్యాంకు ఖాతాలు ఇచ్చారని చెప్పారు. కొత్తగా 88 ఎయిర్‌పోర్టులు ఏర్పాటు చేశారని అన్నారు.

# పివికి కెసిఆర్ ఘన నివాళి

### ఘనంగా నివాళి అర్పించిన పార్టీ నేతలు



**హైదరాబాద్,జూన్28 :** పీవీ మన తెలంగాణ ఠీవి.. భారతదేశ ఆణిముత్యం..' అని బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్‌రావు అభివర్ణించారు. పీవీ స్ఫూర్తితో ప్రజా సంక్షేమ పాలన కొనసాగించడమే వారికి మనం అర్పించే నివాళి అని పేర్కొన్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయన దేశాభ్యున్నతికి చేసిన కృషిని కేసీఆర్ స్మరించుకున్నారు. తెలంగాణ బిడ్డగా, పాలనాదక్షుడిగా, భారత ప్రధానిగా.. క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థను గాడినపెట్టి, జాతి ఔన్నత్యాన్ని నిలబెట్టిన గొప్ప వ్యక్తి పీవీ అని ప్రశంసించారు. బహు భాషా కోవిదుడుగా, సాహితీవేత్తగా, రాజకీయ దురంధరుడుగా, దేశ ఆర్థిక సంస్కరణల పితామహుడిగా ప్రసిద్ధిగాంచిన తీరు అజరామరమని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా కొద్దికాలమే పనిచేసినా ఆయన తెచ్చిన పాలనా సంస్కరణలు ఆదర్శమని కొనియాడారు. వారి కీర్తిని విశ్వవ్యాప్తం చేయాలనే తెలంగాణ ప్రజల ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకొని 'పీవీని తెలంగాణ ఠీవిగా' ప్రపంచానికి చాటిన ఘనత బీఆర్ఎస్ సర్కారుకే దక్కిందని తెలిపారు. పీవీ శతజయంత్యుత్సవాలను ఘనంగా జరుపుకోవడమే కా కుండా, భవిష్యత్తు తరాలు ఆయన కృషిని గుర్తుంచుకొని స్ఫూర్తి పొందేవిధం గా నెక్లెస్ రోడ్డుకు పీవీ మార్గ్‌గా నామకరణం చేశామని గుర్తుచేశారు. పీవీ 16 అడుగుల కాంస్య విగ్రహాన్ని నెలకొల్పామని, పీవీ జయంతి, వర్ధంతిని అధికా రికంగా నిర్వహించాలని నిర్ణయించామని పేర్కొన్నారు. ఆయన వారసత్వం కొన సాగింపుగా కూతురు సురభి వాణీదేవికి ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చామని గుర్తుచే శారు. పీవీకి భారతరత్న పురస్కారం ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రం పై ఒత్తిడి తెచ్చామని తెలిపారు. పీవీ కృషికి గుర్తింపుగా వంగర, లక్నెపల్లిని పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దడంతోపాటు వరంగల్, కరీంనగర్, వంగర, ఢిల్లీలోని తెలంగాణభవన్‌లో పీవీ కాంస్య విగ్రహాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని వివరించారు. పీవీ గొప్పదనాన్ని స్మరించుకోవడం అంటే తెలంగాణ బిడ్డలు తమ గొప్పదనాన్ని గుర్తుచేసుకోవడమేనని కేసీఆర్ పేర్కొన్నారు.

# అన్నపూర్ణ క్యాంటీన్ పేరు ఎలా మారుస్తారు?

### జీహెచ్‌ఎంసీ ముందు బీఆర్ఎస్ నేతల ధర్నా

### కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ కార్పొరేటర్లు



**హైదరాబాద్,జూన్ 28 :** అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్పుపై బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఆందోళనకు దిగారు. శనివారం ఉదయం జీహెచ్‌ఎంసీ కార్యాలయం వద్ద గులాబీ పార్టీ కార్పొరేటర్లు ధర్నాకు దిగారు. 5 రూపాయలకే పేదల కడుపు నింపే అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్చాలనే స్టాండింగ్ కమిటీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ప్లకార్డులతో నిరసన చేపట్టారు. అన్నపూర్ణ క్యాంటీన్లను ఇందిరా క్యాంటీన్లుగా పేరు మార్చే కుట్రను అడ్డుకోవాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. అయితే బీఆర్ఎస్ కార్యకర్తలను గేటు బయటే పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో బల్దియా ప్రధాన కార్యాలయం ముందు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. జీహెచ్‌ఎంసీ కార్యాలయంలోకి వెళ్లేందుకు బీఆర్ఎస్ నేతలు యత్నించారు. బీఆర్ఎస్ కార్పొరేటర్లతో కలిసి మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.. హైదరాబాద్ జంట నగరాలకు ఎంతో మంది వస్తుంటారని.. అలాంటి వారికి కడుపునిండా అన్నం పెట్టాలని అన్నపూర్ణ క్యాంటీన్ల పథకం కేసీఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామని తెలిపారు. అన్నపూర్ణ పేరు మార్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయానికి వచ్చినట్లు తెలిసిందన్నారు. పేరు మార్చాలని ఉద్దేశం ఉంటే జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి మెజార్టీ సభ్యుల ఆమోదం మేరకు నిర్ణయం తీసుకోవాలని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ప్రజలకు ఇచ్చిందన్నారు. 'ఆరు గ్యారెంటీలకు నచ్చిన పేరు పెట్టుకోండి.. మాకు అభ్యంతరం లేదు. అన్నపూర్ణ పేరు మార్పు మంచి పద్ధతి కాదు' అని మండిపడ్డారు. ఆరోగ్య శ్రీ తెచ్చిన రాజశేఖర్ రెడ్డి పేరే తాము కొనసాగించడం జరిగిందన్నారు. అన్నపూర్ణ అనగానే అమ్మవారు గుర్తుకు వస్తారని.. అన్నపూర్ణ పేరు మార్చాలని ప్రభుత్వానికి ఉద్దేశం ఉంటే కౌన్సిల్ సమావేశంలో చర్చ పెట్టి, ఓటింగ్ పెట్టాలని డిమాండ్ చేశారు. శనివారం పీజేఆర్ ఫ్లై ఓవర్ ఓపెన్ చేస్తున్నారని.. మరి అది కట్టింది ఎవరని ప్రశ్నించారు. తిమ్మిని బొమ్మను చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటే అని విమర్శించారు. పేరు మార్పు వెనక్కి తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తలసాని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు.

# జాబ్ క్యాలెండర్ ఎందుకు అమలు చేయరు

### నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

### 4న నిరుద్యోగుల చలో సచివాలయానికి బిఆర్ఎస్ మద్దతు

### పోస్టర్‌ను ఆవిష్కరించిన బిఆర్ఎస్ నేత హరీష్ రావు



**హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతున్న జాబ్ క్యాలెండర్ ఎందుకు అమలు చేయడం లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ అమలు చేయకపోవడంతో నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని జూలై 4వ తేదీన ఛలో సచివాలయం సమ్మెకు నిరుద్యోగులు పిలుపునిచ్చారని తెలిపారు. నిరుద్యోగుల ఛలో సచివాలయం సమ్మెకు తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని ప్రకటించారు. ఈ సందర్భంగా హలో నిరుద్యోగి, ఛలో సెక్రటేరియట్ సమ్మె పోస్టర్‌ని హరీష్‌రావు శనివారం తెలంగాణ భవన్‌లో విడుదల చేశారు. అనంతరం మీడియాతో హరీష్‌రావు మాట్లాడారు. నిరుద్యోగుల ఛలో సచివాలయం సమ్మెకి సీపీఎం పార్టీ మద్దతు ఇచ్చినట్లు నిరుద్యోగులు చెప్పారని పేర్కొన్నారు హరీష్‌రావు. బీఆర్ఎస్ హయాంలో 95 శాతం ఉద్యోగాలు తెలంగాణ బిడ్డలకే దక్కేలా మాజీ సీఎం కేసీఆర్ చొరవ తీసుకున్నారని హరీష్‌రావు గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తామన్న జాబ్ క్యాలెండర్‌లో ఒక్క నోటిఫికేషన్ కూడా విడుదల చేయడం లేదని.. నిరుద్యోగులు ఆందోళనలో ఉన్నారని చెప్పుకొచ్చారు. ఇది జాబ్ క్యాలెండర్ కాదు.. జాబ్ లెస్ క్యాలెండర్. ఇది దగా క్యాలెండర్ అని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఏడాదికి లక్ష ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ నిరుద్యోగులకు హామీ ఇచ్చిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 12 వేల ఉద్యోగాలకు మించి ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. ఎన్నికల సమయంలో ఇందిరమ్మ మనమరాలుగా మాట ఇస్తున్నానని ప్రియాంకాగాంధీ యూత్ డిక్లరేషన్ ఇచ్చారని హరీష్‌రావు గుర్తుచేశారు. యూత్ డిక్లరేషన్‌లో చెప్పిన ఐదు అంశాలను కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీ ఎందుకు నెరవేర్చలేదని హరీష్‌రావు ప్రశ్నించారు. స్కూటీ అంటే తనకు ఇష్టమని చెప్పిన ప్రియాంకాగాంధీ, మహిళ స్టూడెంట్స్‌కి ఇస్తామన్న స్కూటీ ఎందుకు ఇవ్వడం లేదో సమాధానం చెప్పాలని నిలదీశారు. నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రియాంక గాంధీ చెప్పారని.. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 20 నెలలవుతున్న నిరుద్యోగ భృతి ఇవ్వడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. యూత్ డిక్లరేషన్‌లో ఐదు హామీలు ఇచ్చిన ప్రియాంకాగాంధీ, అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీ ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు యూత్ డిక్లరేషన్ అమలు చేయనందుకు సీఎం రేవంత్‌రెడ్డిపైన ప్రియాంకాగాంధీ ఎందుకు మొట్టికాయలు వేయడం లేదని హరీష్‌రావు నిలదీశారు. ఎన్నికల సమయంలో తెలంగాణకు వచ్చిన గాంధీ కుటుంబం నిరుద్యోగ యువతి, యువకులకు హామీలు ఇచ్చి దారుణంగా మోసం చేశారని ధ్వజమెత్తారు. నిరుద్యోగుల పక్షాన మాట్లాడిన ప్రొఫెసర్ కోదండరాం, ఆకూనూరి మురళీ, రియాజ్, ఆఖరికి ప్రియాంక గాంధీకి కూడా ఉద్యోగాలు వచ్చాయని ఎద్దేవా చేశారు. తెలంగాణ రక్తంలోనే ప్రశ్నించే తత్వం ఉంటుందని స్పష్టం చేశారు. నిరుద్యోగులు వారి సమస్యలపై పోరాడాలని.. వారి న్యాయబద్ధమైన పోరాటానికి తాము సంపూర్ణ మద్దతు ఇస్తామని మాటిచ్చారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని రేవంత్ ప్రభుత్వాన్ని హరీష్‌రావు డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీల సాధనకు భారాస అండగా ఉంటుందని తెలిపారు. అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. భారాస పాలనలో 1.62 లక్షల ఉద్యోగాలు ఇచ్చినట్లు చెప్పారు. కాంగ్రెస్ హయాంలో జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు వస్తాయని యువత ఎన్నో ఆశలు పెట్టుకుందని.. కానీ ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదని దుయ్యబట్టారు. 'దగా క్యాలెండర్‌తో నిరుద్యోగ యువతను మోసం చేశారు. నోటిఫికేషన్లు వద్దని యువత ధర్నాలు చేస్తున్నారని రేవంత్‌రెడ్డి దుష్ప్రచారం చేస్తున్నారు. ప్రియాంక గాంధీ యూత్ డిక్లరేషన్ ప్రకటించారు.. 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చేవరకు కాంగ్రెస్ ప్రభుత్వం వెంట పడతాం. కమీషన్లు రావని రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయడం లేదా?' అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# గిగ్ వర్కర్ల కోసం బోర్డు ఏర్పాటు యోచన

### ఉత్తమ పాలసీ ద్వారా వారికి రక్షణ.. కార్మికశాఖ మంత్రి వివేక్ వెల్లడి



**హైదరాబాద్,జూన్ 28 :** రాష్ట్రంలో గిగ్ వర్కర్లకు ఉత్తమ పాలసీని తీసుకొస్తామని రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. తెలంగాణ గిగ్ వర్కర్ పాలసీ దేశానికే రోల్ మోడల్ అయ్యేలా చూస్తామని ఆయన తెలిపారు. త్వరలోనే గిగ్ వర్కర్లకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఓ బోర్డును ఏర్పాటు చేసేందుకు ఆలోచన చేస్తోందని ఆయన అన్నారు. రాజస్థాన్, కర్ణాటక రాష్ట్రాల్లో ఇప్పటికే గిగ్ వర్కర్లకు ప్రత్యేకంగా ఓ చట్టాన్ని రూపొందించారని ఆయన గుర్తు చేశారు. త్వరలో తెలంగాణలో కూడా అదే చేయబోతున్నాయని మంత్రి వివేక్ స్పష్టం చేశారు. శుక్రవా రం గి గ్ వర్కర్ల సమస్యలపై సంబంధిత అధికారులతో సచివాలయంలో మంత్రి వివేక్ సమీక్ష స మావేశం నిర్వహించారు. గిగ్ వర్కర్ల సమస్యలు, వారి నుంచి వచ్చిన సూచనల గురించి అధికారులతో మంత్రి చర్చించారు. అనంతరం ఆయన మీ డియాతో మాట్లాడుతూ గిగ్ కార్మికులు చాలా స మస్యలు ఎదుర్కొంటున్నారని వాళ్లకు హక్కులు కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో గిగ్ వర్కర్లకు రిజిస్ట్రేషన్ సిస్టమ్‌ను తీసుకొస్తామని ఆయన చెప్పారు. యాజమాన్యాలు, గిగ్ వర్కర్ల నుంచి 66 సూచనలు, సలహాలు వచ్చాయని వాటిపై చర్చించి ఎలాంటి సాయం చేయాలన్న దానిపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని మంత్రి వివేక్ పేర్కొన్నారు. గిగ్ వర్కర్ల సమస్యలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ భారత్ సమ్మిట్‌లో మాట్లాడారని అలాగే గిగ్ వర్కర్లకు న్యాయం చేయాలని సూచించారని ఆయన తెలిపారు. గిగ్ వర్కర్ల సమస్యలపై కేబినెట్‌లో చర్చిస్తామని ఆయన పేర్కొన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే గిగ్ వర్కర్లతో మాట్లాడారని మంత్రి వివేక్ గుర్తు చేశారు. గిగ్ వర్కర్ల పాలసీపై కేబినెట్‌లో చర్చించి అసెంబ్లీలో చట్టం తీసుకొస్తామని ఆయన తెలిపారు. గిగ్ వర్కర్లకు కనీస వేతనం వచ్చేలా కృషి చేస్తామని మంత్రి వివేక్ హామీ ఇచ్చారు. రాష్ట్రంలో నాలుగున్నర లక్షల గిగ్ వర్కర్లు ఉన్నారని, కొత్త యాక్ట్ వాళ్లకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్త యాక్ట్‌లో భాగంగా 2 శాతం సెస్ వినియోగదారులు లేదా కంపెనీ యాజమాన్యం భరించాలన్న ప్రతిపాదనను బిల్లులో పొందుపరుస్తామని మంత్రి వివేక్ పేర్కొన్నారు.

# యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్య

- శుక్రవారం రాత్రి బలవన్మరణం
- శనివారం ఉదయం వెలుగులోకి..
- ఉదయం నుంచి విభిన్న కథనాలు
- ఆత్మహత్యే అని తేల్చిన వైద్యులు
- పూర్ణచందర్‌రావుపై తల్లిదండ్రుల ఫిర్యాదు
- తీరా రాత్రి మీడియాకు పూర్ణచందర్ రావు సుదీర్ఘ లేఖ





**హైదరాబాద్, జూన్28:** ప్రముఖ న్యూస్ ఛానెల్‌లో పనిచేస్తున్న యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్య చేసుకున్నారు. హైదరాబాద్ చిక్కడపల్లి జవహర్ నగర్‌లోని శీలమ్స్ రెసిడెన్సిలోని ఆమె నివాసంలో బలన్మరణానికి పాల్పడ్డారు. పోలీసుల వివరాల ప్రకారం ఐదేళ్ల కిందట భర్తతో విడాకులు తీసుకున్నారు. ఆమె 12 ఏళ్ల కుమార్తె, మరో స్నేహితుడితో కలిసి ఉంటున్నారని మొదట తెలిసింది. అతనితో మనస్పర్థల కారణంగా ఆత్మహత్య చేసుకుంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని శవపరీక్ష కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. స్వేచ్ఛ తల్లిదండ్రులు రాంనగర్‌లో ఉంటున్నారు. తండ్రి శంకర్ ఉమ్మడి ఏపిలో పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేయగా, తల్లి శ్రీదేవి చైతన్య మహిళా సంఘంలో పనిచేస్తున్నారు. తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇటీవల జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ ఎన్నికల్లో స్వేచ్ఛ ఈసీ మెంబర్‌గా ఎన్నికయ్యారు. స్వేచ్ఛ మృతి పట్ల జర్నలిస్ట్ సంఘాల నాయకులు, సహచరులు విచారం వ్యక్తం చేశారు. కాగా, ఉదయం నుంచి ఆమె ఆత్మహత్యపై విభిన్న విషయాలు ప్రచారం జరిగాయి. ఒక్కొక్కరిది ఒక్కో కోణంలో ఉంది. పోలీసులు కేసు నమోదు చేకుకుని దర్యాప్తు చేస్తున్నారు. యాంకర్ స్వేచ్ఛ బలవన్మరణానికి ముందు తాను ధ్యానం చేస్తున్న ఫొటోను సోషల్ మీడియాలో పోస్టు చేశారు. కాగా, తన కూతురు చావుకు పూర్ణచందర్ అనే వ్యక్తి కారణమని ఆరోపించారు. మూడు సంవత్సరాల నుంచి తన కూతురు వెంట పూర్ణచందర్ పడ్డాడని.. అతడి వేధింపుల వల్లనే తన కూతురు ఆత్మహత్య చేసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. తన కూతురిని పెళ్లి చేసుకుంటానని మూడు సంవత్సరాల నుంచి పూర్ణచందర్ వెంటపడినట్లు తెలిపారు.



## సార్.. మా అంగన్వాడీ సమస్యలు పరిష్కారించండి

### మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు వినతిపత్రం

**నేటి సాక్షి,కోరుట్ల :** రాష్ట్రంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు సాయీశ్వరీ వినతిపత్రం సమర్పించారు. కోరుట్లలో శనివారం పర్యటించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను భాగ్యలక్ష్మితో కలిసి రాష్ట్ర అధ్యక్షురాలు సాయీశ్వరి తమ సమస్యలను ఏకరువు పెట్టారు.భారత దేశంలో ఐసిడిఎస్ సంస్థ ఏర్పడిన 50 సంవత్సరాలు పూర్తి చేసుకుని స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్న ఈ తరుణంలో అంగన్వాడీ టీచర్లు ఆయాల సమస్యల పరిష్కారం కాకపోగా ఇంకా సమస్యల వలయంలో కొట్టమిట్టాడుతున్నదని సాయీశ్వరీ ఆవేదన చెందారు.సమస్యల పరిష్కారం కాకుండా కేంద్రాలను సక్రమంగా నడిపే పరిస్థితి లేదన్నారు.అంగన్వాడీ కేంద్రాల సక్రమంగా నడవాలంటే ముందుగా టీచర్ల ఆయాలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఈ క్రింది సమస్యలను తమరి దృష్టికి తీసుకువస్తున్నామన్నారు.ఆయన దానికి స్పందిస్తూ తగు నివేదిక తెప్పించుకుని..సంబంధిత మంత్రితో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మాటిచ్చారు.

### ఇవీ సార్.! మా సమస్యలు.!!

- అంగన్వాడీ టీచర్లను, ఆయాలను ప్రభుత్వ టీచర్లుగా గుర్తించాలి.
- ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రూ.18వేల వేతనం అమలు చేయాలి.
- 2024 జూలై నెలలో అంగన్ వాడీ టీచర్లను, ఆయాలను రిటైర్డ్ చేశారు. ఇంతవరకు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వలేదు.
- 5జీ సపోర్ట్ చేసే కొత్త మొబైల్ 5జీ డేటాతో అందించాలి.
- ఒకవైపు ఆన్లైన్లో వర్క్ చేస్తూ సర్కిల్ మీటింగుల్లో రిటర్న్ రిపోర్టులు కూడా ఇవ్వాల్సి వస్తుంది. ఎఫ్సీఆర్ సప్లై లేక జిరాక్సులు తీసి ఇవ్వాల్సి వస్తుంది. నెలలో జిరాక్సులు ఖర్చు టీచర్ల చేతినుంచి పెట్టుకోవాల్సి వస్తున్నది.
- పెరిగిన ధరలకు అనుకూలంగా ఆరోగ్య లక్ష్మీ మెనూ చార్జీలు పెంచాలి.
- మొబైల్ యాప్లు రెండు యాప్లు సమానంగా రిజిస్ట్రేషన్లు అయ్యేలాగా చర్యలు తీసుకోవాలి.
- ఏ పరీక్ష లేకుండా అంగన్వాడీ టీచర్స్కు సర్వీసును బట్టి సూపర్వైజర్ పదోన్నతి కల్పించాలి.
- హెల్త్ కార్డులు, పిఎఫ్, గ్రాట్యుటీ వర్తింపచేయాలి.
- సెంటర్ అద్దెలు, గ్యాస్ బిల్లులు, ఆరోగ్య లక్ష్మీ బిల్లులు, వేతనాలు ప్రతినెలా చెల్లించాలి.
- బదిలీలు ప్రమోషన్ల తర్వాతనే ఖాళీగా ఉన్న టీచర్, ఆయా పోస్టులను భర్తీ చేయాలి.
- పోషణ అభియాన్ డబ్బులు రిటైర్మెంట్ అయిన వారికి కూడా ఇవ్వాలి.
- కుటుంబ సమగ్ర సర్వే చేసిన అంగన్వాడీ టీచర్లకు బకాయిలు చెల్లించాలి.
- 2023 సెప్టెంబర్ 11 నుండి అక్టోబర్ 4 వరకు చేసిన 24 రోజుల సమ్మె కాలం వేతనాలు చెల్లించాలి.
- అంగన్వాడీ టీచర్లకు ఇచ్చిన విధంగా మట్టి ఖర్చులు ఆయాలకు కూడా రూ. 20వేలు ఇవ్వాలి. తక్షణమే పై సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాము.

**ముఖ్య విషయం :** అంగన్ వాడి కేంద్రానికి వచ్చే పిల్లలను 2..3..4..వయసుగల పిల్లలను ప్రైవేటు స్కూల్లలోకి పొందుతున్నారని..వారిని తమ అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించేలా ప్రభుత్వమే చర్యలు తీసుకోవాలని సాయీశ్వరీ వినతిపత్రంలో కోరారు.

## లాసెట్‌లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్

### రుతికను సన్మానించిన ఆడే గజేందర్

**నేటి సాక్షి, నేరడిగొండ :** ఇటీవల విడుదలైన లాసెట్ ఫలితాల్లో స్టేట్‌ఫస్ట్‌ర్యాంక్ సాధించిన రుతిక నియోజకవర్గానికే గర్వకారణమని కాంగ్రెస్ బోథ్ బోథ్‌నియోజకవర్గం ఇన్‌చార్జి ఆడే గజేందర్ అన్నారు. ఈ మేరకు శనివారం కాంగ్రెస్ నాయకులతో కలిసి బోథ్‌లో ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి కోచింగ్ లేకుండా మొదటిసారే ప్రథమ స్థానం సాధించటం అభినందనీయమన్నారు. చిన్నారి రుతికకు సాటి మరెవ్వరు లేరన్నారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ముందుకు సాగాలని కోరారు. విద్యార్థిని తల్లిదండ్రులు, విద్యావేత్త రాజశేఖర్ దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







## స్వేచ్ఛ డిప్రెషన్‌కు తల్లిదండ్రులే కారణం

### పూర్ణచందర్ రావు సంచలన లేఖ

### యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్య కేసులో పూర్ణచందర్ స్పందన

### మీడియాకు సంచలన విషయాలతో బహిరంగ లేఖ విడుదల

**హైదరాబాద్, జూన్28:** ప్రముఖ యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న పూర్ణచందర్ మౌనం వీడారు. స్వేచ్ఛ మరణానికి తానే కారణమంటూ ఆమె తల్లిదండ్రులు చేస్తున్న ఆరోపణల నేపథ్యంలో, ఆయన మీడియాకు ఒక బహిరంగ లేఖను విడుదల చేశారు. ఈ లేఖలో ఆయన పలు సంచలన విషయాలను వెల్లడిస్తూ, స్వేచ్ఛ జీవితంలోని విషాద కోణాలు, ఆమెకు తనతో ఉన్న సంబంధాన్ని వివరించారు. తనపై వస్తున్న అబద్ధపు ప్రచారాన్ని ఆపడానికే ఈ నిజాలు చెప్పాల్సి వస్తోందని ఆయన పేర్కొన్నారు.

#### 2009 నుంచి స్నేహం, కానీ దగ్గరైంది 2020లోనే

స్వేచ్ఛ తనకు 2009 నుంచి తెలుసని, ఇద్దరూ కలిసి టీ-న్యూస్‌లో పనిచేసేటప్పుడు మంచి స్నేహితులమని పూర్ణచందర్ తెలిపారు. ఆ సమయంలో స్వేచ్ఛ తన వ్యక్తిగత విషయాలను పంచుకునేదని గుర్తుచేసుకున్నారు. అయితే, 2020 నుంచే తమ మధ్య సాన్నిహిత్యం పెరిగిన మాట వాస్తవమని అంగీకరించారు. రెండు విడాకుల తర్వాత తీవ్రమైన డిప్రెషన్‌తో బాధపడుతున్న స్వేచ్ఛకు తాను అండగా నిలిచానని వివరించారు.

#### తల్లిదండ్రుల వల్లే స్వేచ్ఛ డిప్రెషన్‌లోకి వెళ్లింది

స్వేచ్ఛ తీవ్ర మనోవేదనకు ఆమె తల్లిదండ్రులే ప్రధాన కారణమని పూర్ణచందర్ తన లేఖలో ఆరోపించారు. చిన్నతనంలోనే ఆమెకు తల్లిదండ్రుల ప్రేమ కరవైందని తెలిపారు. "గతంలో జనశక్తిలో పనిచేసే ఆమె తల్లిదండ్రులు, 6 నెలల వయసులోనే స్వేచ్ఛను బంధువుల వద్ద వదిలేసి వెళ్లారు. సంవత్సరానికి ఒకసారి చుట్టపుచూపుగా వచ్చి వెళ్లేవారని స్వేచ్ఛ ఎన్నోసార్లు నాతో చెప్పి బాధపడింది" అని పూర్ణచందర్ పేర్కొన్నారు. హైదరాబాద్ రాంనగర్‌లోని ఇంట్లో తల్లిదండ్రుల మధ్య నిత్యం జరిగే గొడవల కారణంగా ఆమె ఇంట్లో ఉండలేకపోయేదని ఆయన తెలిపారు.

#### కూతురి బాధ్యతలు నేనే చూసుకున్నాను

తల్లిదండ్రులతో ఉండలేక 2020లో స్వేచ్ఛ కవాడిగూడలో సొంతంగా అద్దె ఇల్లు తీసుకుని జీవించడం ప్రారంభించిందని పూర్ణచందర్ వివరించారు. 2022లో తన కుమార్తె అరణ్యను కూడా తన వద్దకే తెచ్చుకుందని తెలిపారు. "నా లాంటి జీవితం నా పాపకు రాకూడదు, నేనే దగ్గరుండి చూసుకోవాలని స్వేచ్ఛ ఎప్పుడూ చెప్పేది. 2022 నుంచి పాప బాధ్యతలను దాదాపు నేనే తీసుకున్నాను. ఆమె చదువు, ఇతర అవసరాలను ఒక తండ్రి స్థానంలో ఉండి చూసుకున్నాను" అని పూర్ణచందర్ లేఖలో వెల్లడించారు. స్వేచ్ఛ తన సంతోషాన్ని వార్తల్లో, తన కూతురిలో వెతుక్కునేదని, కానీ జీవితంలో ఎప్పుడూ సంతృప్తిగా లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ లేఖతో స్వేచ్ఛ ఆత్మహత్య కేసు కొత్త మలుపు తిరిగింది. పూర్ణచందర్ వాదనలు, స్వేచ్ఛ తల్లిదండ్రుల ఆరోపణలతో ఈ కేసు మరింత సంక్లిష్టంగా మారింది.

## ఇది ముమ్మాటికీ టీఎంసి ప్రభుత్వ వైఫల్యం

### తన కూతరు ఘటన తరవాత పరిస్థితులు మారలేదు

### తాజా ఘటనపై ఆర్జీకర్' మృతురాలి తండ్రి తీవ్ర ఆవేదన

**కోల్‌కతా :** గతంలో కోలకతాలోని ఆర్జీకర్ వైద్య కళాశాలలో ఓ విద్యార్థినిపై హత్యాచార ఘటన మరవకముందే పశ్చిమబెంగాల్‌లో న్యాయ కళాశాల ప్రాంగణంలోనే ఓ విద్యార్థిని (24)పై సామూహిక అత్యాచార ఘటన నెలకొనడంతో మహిళల భద్రతపై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నెలకొంది. ఈ దారుణాన్ని 'ఆర్జీకర్' మృతురాలి తండ్రి తీవ్రంగా ఖండించారు. ఈ కేసులో అరెస్టయిన వారంతా అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి చెందినవారే అని ఆరోపించారు. టీఎంసీ ప్రభుత్వ ఉదాసీనత వల్లే రాష్ట్రంలో అత్యాచారాలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. గతంలో తన కుమార్తె హత్యాచారానికి గురైనప్పుడు వేలాది మంది ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసన తెలియజేసినా.. ఎంత పోరాడినా మహిళలపై జరుగుతున్న దారుణాలలో ఎలాంటి మార్పు రావడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు.

'నా కుమార్తె లాంటి అభాగ్యులు ఇంకా ఎంతమంది ప్రభుత్వ నిర్లక్ష్యానికి బలి కావాలి. రాష్ట్రంలో ఇటువంటి దారుణాలు మళ్లీ మళ్లీ జరుగుతున్నాయి. నా కుమార్తె విషయంలో జరిగిన అన్యాయాన్ని వ్యతిరేకిస్తూ.. వేల మంది వీధుల్లోకి వచ్చారు. అయినా ఇటువంటి ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. కాలేజీలోని వారే దారుణాలకు పాల్పడుతున్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కావద్దంటే న్యాయ విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడిన ముగ్గురు నిందితులకు కఠిన శిక్ష విధించాలి' అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

న్యాయ విద్యార్థినిపై అత్యాచార ఘటనపై టీఎంసీ ఎంపీ కళ్యాణ్ బెనర్జీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. విద్యార్థినిపై ఆమె స్నేహితులు అత్యాచారం చేస్తే ఎవరేం చేస్తారని ప్రశ్నించారు. పోలీసులు కళాశాలల్లో ఉంటారా అంటూ మీడియాపై విరుచుకుపడ్డారు. ఇటువంటి ఘటనల్లో మహిళలు ప్రభుత్వాలతో కాకుండా ఈ దారుణాలకు పాల్పడుతున్న మగాళ్లకు వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. ఆయన వ్యాఖ్యలను ప్రతిపక్ష భాజపా నేతలు తీవ్రంగా ఖండిస్తున్నారు. కోల్‌కతాలోని ఓ న్యాయ కళాశాల విద్యార్థిని(24)పై పూర్వ విద్యార్థి, ఇద్దరు సీనియర్లు విద్యాసంస్థ ప్రాంగణంలోనే అత్యాచారానికి ఒడిగట్టారు. విద్యార్థినిపై సామూహిక అత్యాచారం జరిగినట్టు వైద్య పరీక్షల్లో రూఢీ అయిందని



సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు. గురువారం ఇద్దరు నిందితులను అరెస్టు చేయగా.. శుక్రవారం ప్రధాన నిందితుడు మోనోజిత్ మిశ్రా(31)కు అదుపులోకి తీసుకున్నారు. మోనోజిత్ మిశ్రాకు టీఎంసీ నేతలతో సన్నిహిత సంబంధాలున్నట్లు తెలుస్తోంది. తనను వదిలేయాలంటూ ఆమె ఎంతగా ప్రాధేయపడినా నిందితులు కనికరించలేదని.. తనపై చేసిన దారుణాన్ని రికార్డ్ చేసి ఆ వీడియోలను అందరికీ చూపిస్తామని బెదిరించారని బాధితురాలు వాపోయింది. తప్పించుకొనేందుకు ప్రయత్నిస్తే హాకీ స్టిక్‌తో దాడి చేశారని పోలీసులకు వెల్లడించింది.

నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...

ఆదివారం 29 జూన్ 2025 హైదరాబాద్




# ఇక వర్షంపై కచ్చిత సమాచారం

## వివిధ విభాగాలతో హైడ్రా సమన్వయం




**ప్రజానావ, హైదరాబాద్:** వర్షానికి సంబంధించి సరైన సమాచారం ఇచ్చేందుకు హైడ్రా ప్రయత్నిస్తోంది. ఇందుకుగాను వివిధ శాఖలకు చెందిన విభాగాలతో సమన్వయం కుదుర్చుకునే పనిలో నిమగ్నమైంది. ఈ క్రమంలో పట్టణ ప్రాంతాల్లో వాతావరణ అంచనా, పర్యవేక్షణ అనే అంశంపై శనివారం ఓ సదస్సును నిర్వహించింది. వర్షానికి సంబంధించి సరైన సమాచారం ముందుగానే నగర ప్రజలకు అందించడానికి అనుసరించాల్సిన పద్ధతులపై చర్చించింది. ఎంత మొత్తంలో, ఏయే ప్రాంతాల్లో, ఎప్పుడు వర్షం పడుతోంది అనే కచ్చితమైన సమాచారం నగర ప్రజలకు చేరవేయాల్సిన అవసరాన్ని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ నొక్కి చెప్పారు. ఇందుకు అనుసరిం చాల్సిన పద్ధతులపై వివిధ శాఖలు, విభాగాలకు చెందిన నిపుణులు కలసి పని చేయాల్సినవసరం ఉందన్నారు. వర్షానికి సంబంధించిన కచ్చితమైన సమాచారం ఇవ్వగలిగితే.. నగరంలో ట్రాఫిక్ సమస్యను కొంతమేర తగ్గించవచ్చునని అన్నారు.

### వివిధ విభాగాలతో వర్కింగ్ గ్రూప్..

హైడ్రా, వాతావరణ శాఖ (ఐఎండీ), తెలంగాణ రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్స్ సెంటర్, తెలంగాణ స్టేట్ డెవలప్మెంట్ ప్లానింగ్ సొసైటీ, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్, ఐఐటీ హైదరాబాద్‌తో కలిసి ఒక వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటు చేయాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ నిర్ణయించారు. ఈ విభాగాలన్నీ సమన్వయంతో పనిచేసి వర్షాన్ని అంచనా వేయడంతో పాటు.. తర్వాత జరిగే పరిణామాలను ఎదుర్కొనేందుకు యంత్రాంగాన్ని సన్నద్ధం చేస్తాయి. నగరంలో దాదాపు 157 ఆటోమేటిక్ వెదర్ స్టేషన్లున్నాయని.. వీటి సంఖ్యను పెంచుకోవాల్సి ఉందన్నారు. ప్రభుత్వ కార్యాలయాలను ఇందుకు వేదికలు చేసుకోవాలని సూచించారు. గాలుల తీవ్రతను కూడా అంచనా వేయాల్సిన అవసరం ఉందన్నారు. ఒక చదరపు కిలోమీటరు పరిధిలో ఒక సెంటీమీటర్ వర్షం పడితే 9.96 మిలియన్ లీటర్ల నీరు అందుబాటులోకి వస్తుందని, ఆ నీరు ఎంత మేర భూమిలోకి ఇంకుతుందో చూసుకొని వరదను అంచనా వేయవచ్చునని ఐఎండీ రిటైర్డ్ డీజీ డా. కేజే రమేశ్ అన్నారు. హైడ్రా అదనపు సంచాలకులు వర్ల పాపయ్య, రీజనల్ ఫైర్ ఆఫీసర్ జయప్రకాశ్, ఐఎండీ తెలంగాణ డైరెక్టర్ నాగరత్న, టీజీడీపీఎస్ కన్సల్టెంట్ రామారావు, ఐఎండీ నుంచి శ్రీధర్, ఎన్ ఆర్ ఎస్ సీ కి చెందిన నరేంద్ర, సురేంద్రబాబు, ఇన్‌కాయిస్ డా. ప్రసాద్, ఐఐటీ ప్రొ.సతీష్, వెదర్ మ్యాన్ బాలాజీ తదితరులు ఈ సదస్సులో పాల్గొని పలు సూచనలు చేశారు.

# జలయజ్ఞంతో మొదలైన ధనయజ్ఞం

**ప్రాజెక్టులు చేపట్టి.. దోచకునే యత్నం**

**పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడంలో నిర్లక్ష్యం**



**అమరావతి :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వై.ఎస్.రాజశేఖరరెడ్డి జలయజ్ఞం పేరుతో అనేక ప్రాజెక్టులను ఏకకాలంలో చేపట్టి అవి కాంట్రాక్టర్లకు, రాజకీయ నాయకులకు ధనయజ్ఞం లాగా మారిన వైనం చూసాం. అలాగే 2014-15 నుండి 2018-19 మధ్య కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం పోలవరంతో కలిపి 56 సాగునీటి ప్రాజెక్టులను రూ.80,792 కోట్లతో పూర్తి చేస్తామని చెప్పి వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తిచేయలేదు. గత వైసిపి ప్రభుత్వం కొత్తగా మరో 37 ప్రాజెక్టులను ఒకేసారి ప్రారంభించి 4 సంవత్సరాల్లో పూర్తిచేస్తామని ప్రకటించి రూ.61,573.15 కేటాయించి, అందులో రూ.32,059,61 కోట్లు కూడా ఖర్చు చేయలేదు. రాష్ట్రంలో పెండింగ్‌లో వున్న లేదా నిర్మాణంలో వున్న ప్రాజెక్టులు పూర్తయితే భారీ ప్రాజెక్టుల ద్వారా 580.692 టిఎంసీల నీటితో 50,95,394 ఎకరాలు, మధ్యతరహా ప్రాజెక్టుల ద్వారా 25.111 టిఎంసీల నీటితో 2,82,238 ఎకరాలు, చిన్నతరహా ప్రాజెక్టుల ద్వారా 3.742 టిఎంసీల నీటితో 58,052 ఎకరాలు మొత్తం 54,35,684 ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టులు పూర్తి చేయకుండా బనకచర్ల ప్రాజెక్టు గురించి అధికార పార్టీ మాట్లాడినా, ప్రతిపక్షం ప్రశ్నించకపోయినా ప్రజలు ప్రశ్నించాలి. కేంద్రం ఆరా తీయాలి. ఎందుకంటే ఇది సాధ్యమా కాదా అన్నది ముందు తేల్చాలి. కెసిఆర్ లాగా చంద్రబాబు చేస్తానంటూ చూస్తూ ఊరుకోరాదు. బనకచర్ల ప్రాజెక్టును మూడు దశల్లో నిర్మించాలని నిర్ణయించినట్లు సిఎం చంద్రబాబు చెబుతున్నారు. మొదటి దశలో ప్రస్తుతం వున్న పోలవరం కుడి కాలువ సామర్థ్యాన్ని 17,500 నుండి 38,000 క్యూసెక్కులకు పెంచుతారు. పోలవరం ఎత్తును 45.72 మీటర్ల నుండి 41.15 మీటర్ల ఎత్తుకు కుదిస్తూ కేంద్ర కేబినెట్ గత ఆగస్టులో తీర్మానించింది. ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించలేదు. 41 మీటర్ల వరకే నీరు వుంటే 42 మీటర్ల నుంచి బనకచర్ల ప్రాజెక్టుకు నీరు తరలిస్తామనడం ఎలా సాధ్యం? అలాగే రెండో దశలో కొత్తగా పల్నాడు జిల్లాలోని బొల్లాపల్లి దగ్గర 150 టిఎంసీల నీటిని నిల్వ చేసే రిజర్వాయర్ నిర్మించాలి. దీనివల్ల బొల్లాపల్లి మండలంలో 15 గ్రామాలు నీటి మునుగుతాయి. వీరికి పునరావాసం కల్పించాలి. రెండు దశాబ్దాల క్రితం ప్రారంభించిన పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకే ఇప్పటికీ పరిహారం, మౌలిక సౌకర్యాలు కల్పించక పోవడంతో వారు పోరాడుతున్నారు. కొత్తగా ఈ 15 గ్రామాల పునరావాసం ఎప్పటికి తీరుతుందన్నది ప్రశ్నార్థకంగా ఉంది. మూడో దశలో బొల్లాపల్లి రిజర్వాయర్‌లో 172 మీటర్ల నుండి 300 మీటర్లకు ఎత్తిపోసి, నల్లమలలో తవ్వే టన్నెళ్ల ద్వారా బనకచర్ల రెగ్యులేటర్‌కు తరలించాలి. బనకచర్ల మొత్తం ప్రాజెక్టు ఖర్చులో ఈ మూడో దశ పనులకే దాదాపు సగం ఖర్చు అవుతుంది. మొదటి, రెండు దశలతో పోలిస్తే మూడో దశ పని క్లిష్టమైంది. బనకచర్ల ప్రాజెక్టును సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు అంటున్నారు. అంటే నీటిపారుదల శాఖ సిబ్బంది వేతనాలు, ప్రాజెక్టు నిర్వహణకు అయ్యే ఖర్చును రైతులే భరించాలేమో! ప్రస్తుత ఖర్చుల ప్రకారం ఎకరాకు యాభై వేల రూపాయలను రైతులు చెల్లించాలి. ఇది ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం పెరగడమే తప్ప తగ్గే సమస్యే లేదు. దాదాపు ఉచితంగా సాగునీరు ఇస్తేనే పండిన పంట గిట్టుబాటు కాక ప్రాజెక్టులో నీరు వున్నప్పటికీ ధాన్యం పడించడానికి రైతులు సిద్ధపడని స్థితిలో ఇంత ఖర్చును భరించడం వ్యవసాయదారులకు సాధ్యమా? ఈ మాత్రం ఆలోచన పాలకులకు తెలియక కాదు. డిజిటల్ అగ్రి మిషన్ పేరుతో కార్పొరేట్ కంపెనీలకు వ్యవసాయాన్ని అప్పగించేందుకు ప్రయత్నిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఇప్పటికే విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించి వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించే విధానాన్ని గతంలో జగన్ మోహన్ రెడ్డి, ప్రస్తుతం చంద్రబాబు నాయుడు ద్వారా అమలు చేయించడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. అటు విద్యుత్ చార్జీలు, ఇటు సాగునీటి ఖర్చులను పేద రైతులే కాదు, మధ్యతరగతి రైతులు కూడా భరించడం సాధ్యం కాదు. ఇప్పటికే రాష్ట్రంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తి పేరుతో 11 లక్షల ఎకరాల భూమి కార్పొరేట్ కంపెనీల చేతుల్లోకి పోతుంది. రానున్న రోజుల్లో బనకచర్ల లాంటి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టుల ద్వారా మరికొన్ని లక్షల ఎకరాల భూమి ఈ కంపెనీల చేతుల్లోకి వెళ్తుంది. అందువల్ల ముందుగా పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి చిత్తశుద్ధిని చాటుకోవాలి. జలయజ్ఞం పేరుతో చేపట్టిన ధనయజ్ఞానికి చెల్లుచీటి పలకాలి.

# సర్వీస్ ట్యాక్స్‌పై వెనక్కి తగ్గని కెనడా

## కెనడాతో వాణిజ్య చర్చలు ముగిస్తున్నట్లు ట్రంప్ ప్రకటన



**వాషింగ్టన్ :** కెనడా విధిస్తున్న డిజిటల్ సర్వీస్ ట్యాక్స్ పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గుర్రుగా ఉన్నారు. ఈ నేపథ్యంలో తాజాగా కీలక ప్రకటన చేశారు. ఈ డిజిటల్ సర్వీస్ ట్యాక్స్‌పై కెనడా వెనక్కి తగ్గకపోవడంతో ఆ దేశంతో అన్ని రకాల వాణిజ్య చర్చలు ముగిస్తున్నట్టు తాజాగా ప్రకటించారు. ఈ మేరకు తన సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్‌లో సంచలన ప్రకటన చేశారు. 'కెనడాతో అన్ని రకాల వాణిజ్య చర్చలను తక్షణమే నిలిపివేస్తున్నాం' అని ప్రకటించారు. కెనడలో డిజిటల్ సేవల పన్ను గతేడాది అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే. అయితే, కంపెనీలు మాత్రం ఈ ఏడాది జూన్ 30 నుంచి పన్ను చెల్లింపులు ప్రారంభించాలని నిర్ణయించుకున్నాయి. ఈ చట్టం ప్రకారం.. కెనడాలో ఆన్‌లైన్ ద్వారా గణనీయమైన ఆదాయం అర్జించే పెద్ద డిజిటల్ కంపెనీలు తమ ఆదాయంపై 3 శాతం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ మార్కెట్‌ప్లేస్ సేవలు, ఆన్‌లైన్ ప్రకటనలు, సోషల్ మీడియా సేవలు, వినియోగదారుల డేటా అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయం ఈ పన్ను పరిధిలోకి వస్తుంది. ఈ విధానం యూఎస్‌లో ప్రధాన కార్యాలయం కలిగిన పెద్ద పెద్ద టెక్ కంపెనీలు, ఇ-కామర్స్ లాట్‌ఫామ్‌లపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. దీంతో అధ్యక్షుడు దీనిపై ప్రధానంగా దృష్టి సాధించారు. జూన్ 30 నుంచి ఈ కొత్త పన్నుల విధానం అమల్లోకి రానున్న నేపథ్యంలో ట్రంప్ ఈ కఠిన నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది.




# మహా న్యూస్ ఛానెల్ కార్యాలయంపై దాడి దుర్మార్గమైన చర్య

**ప్రజానావ, ఖైరతాబాద్ :** జూబ్లీహిల్స్ లోని మహా న్యూస్ ఛానెల్ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఖైరతాబాద్ నియోజకవర్గం బీజేవైయం జాయింట్ కన్వీనర్ దండుగుల శేఖర్ తెలిపారు. "ప్రజాస్వామ్యంలో ఇలాంటి హింసాత్మక చర్యలకు ఎక్కడా స్థానం ఉండదని" అన్నారు. "మీడియా చూపించే వార్తలపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే, వాటిని పరిష్కరించడానికి కోర్టులు చట్టాలు ఉన్నాయి," అని ఆయన చెప్పారు. "ఆ నియమాలను పక్కన పెట్టి హింసను ఆశ్రయించడం అసహ్యకరం, న్యాయవిరుద్ధం." మహా న్యూస్ ఛానెల్‌పై జరిగిన దాడిని అన్ని ప్రజాస్వామిక శక్తులు ఖండించాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఇది మీడియా స్వేచ్ఛపై, ప్రజాస్వామ్య విలువలపై జరిగిన దాడిగా ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకుని, దోషులను చట్టపరంగా శిక్షించాలన్నారు.



# బనకచర్ల... మరో కాళేశ్వరం..!

బనకచర్లపై ఇరు రాష్ట్రాలతో సమావేశం ఏర్పాటు చేస్తానని కేంద్రమంత్రి పాటిల్ ప్రకటించిన నేపథ్యంలో ముందుగా ఇరు రాష్ట్రాలు కూర్చుని ఈ సమస్యపై చర్చించాలి. అలాగే కేంద్రం కూడా వివరాలు తెప్పించుకుని సాధ్యాసాధ్యాలను పరిశీలించాలి. కెసిఆర్ కాళేశ్వరం చేపడతామని అన్నప్పుడు కేంద్రం ప్రేక్షక పాత్ర వహించింది. ఇవాళ లక్షకోట్లకు పైగా దుబారా అయ్యాయి. కాళేశ్వరం ఎటిఎంగా మారిందన్న మోడీ, అమిత్ షాలు ఏనాడూ నిలదీసి అడగలేదు. నిజాయితీగా ప్రశ్నించలేదు. విచారణకు ఆదేశించలేదు. ఇప్పుడు బనకచర్ల విషయంలో అలాంటి పొరపాట్లుజరక్కూడదు. ఎందుకంటే సాధ్యాసాధ్యాలపై కేంద్రం అధ్యయనం చేయించాలి. ఆర్థిక వనరులపై చర్చించాలి. బనకచర్ల ఎత్తిపోతల ప్రాజెక్టు. కింది నుండి పైకి నీటిని ఎత్తిపోయడానికి 4,125 మెగావాట్ల విద్యుత్ అవసరం అవుతుంది. నిపుణుల అంచనా ప్రకారం కొత్తగా సాగులోకి వచ్చే మూడు లక్షల ఎకరాల ఆయకట్టుకు ప్రతి సంవత్సరం ఒక ఎకరానికి రూ.50 వేలు ఖర్చు అవుతుంది. ఇంత ఖర్చును ఎవరు భరించాలన్నది చెప్పాలి. ఎందుకంటే కాళేశ్వరంలో ఇదే జరిగింది. కాళేశ్వరం కొనసాగించాలంటే విద్యుత్ వినియోగం తడిసి మోపెడు అవుతుంది. ఇది కళ్లముందు కనిపిస్తున్న సత్యం. దీనిని కాదని బనకచర్ల అంటూ చంద్రబాబు పలవరించడం, కేంద్రం తలూపడం సరికాదు. ఇకపోతే బిఆర్ఎస్ గత తప్పిదాలను పక్కన పెట్టి బనకచర్లపై ఏదో కొంపలు అంటుకున్నట్లుగా గగ్గోలు పెడుతోంది. ప్రాజెక్టులన్నీ దెబ్బతిన్నా యని, వాటికి ప్రమాదం పొంచివుందని అంటోంది. పదేళ్లపాటు లేని ప్రమాదం ఏడాదిన్నరలో ఎలా వచ్చిందో హరీష్ రావు, కెటిఆర్‌లు చెప్పాలి. గగ్గోలు పెడితే అబద్దాలు నిజాలై పోవు. కాళేశ్వంరపై ప్రజల దృష్టిని మళ్లించే ఎత్తుగడలో భాగంగా బిఆర్ఎస్ హంగామా చేస్తోంది. ఎందుకంటే ఓ పద్ధతి ప్రకారం ప్రాజెక్టులు, బనకచర్ల, స్కూళ్లు, హాస్టళ్లు తదితర సమస్యలపై ప్రస్తావిస్తూ తెలంగాణ ఆగమై పోయిందన్న రీతిలో మాట్లాడుతు న్నారు. బిఆర్ఎస్ నేతలు చేసే ఆరోపణలు నిజమైతే అందుకు వారే బాధ్యత వహించాలి.ఎందుకంటే పదేళ్ల పాటు తెలంగాణను ఏలింది వారే కనుక వారే సమాధానం చెప్పాలి.ఇకపోతే బనకచర్లపై ఎపిలో మాట్లాడి సాధ్యాసాధ్యాలు చర్చించాలి. ఎపి సిఎం చంద్రబాబు కూడా పోలవరం పూర్తి కాకుండానే ఇప్పుడు బనకచర్ల గురించి మాట్లాడుతున్నారు. అసలు లోటు బడ్జెట్‌లో ఉన్న సమయంలో దీనికి డబ్బులు ఎక్కడి నుంచి తెస్తారో చెప్పడం లేదు. ఇది సాధ్యమా అన్నది చర్చించడం లేదు. విభజిత ఆంధప్రదేశ్ తర్వాత పోలవరం ఆంధ్రకు వరం అంటూ హంగామా చేసిన నేతలే నేడు బనకచర్ల గురించి హడావుడి చేయడం వెనుక అనుమానాలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టు కూడా కారట్రాక్టర్ల, రాజకీయ నాయకుల ఆదాయం సమకూర్చేదిగా మారకూడదన్నదే సకలజనుల అభిప్రాయం. గోదావరి వరద నీటిని రాయలసీమలోని పెన్నా బేసిన్‌కు మళ్లించి తద్వారా రాయలసీమ, ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు సాగునీరు ఇవ్వడం లక్ష్యంగా టిడిపి కూటమి ప్రభుత్వం చెబుతుంది. గోదావరి నుండి ప్రతి సంవత్సరం సుమారుగా రెండువేల టిఎంసీల నీరు వృధాగా సముద్రంలో కలిసిపోతుంది. ఈ నీటిలో పదో వంతు కనీసం 200 టిఎంసిల నీటిని వెనుకబడిన జిల్లాలకు మళ్లిస్తే రాష్ట్ర అభివృద్ధి పరుగులు పెరుగుతుందంటూ నేతలు చెబుతున్నారు. ఇందుకోసం రూ.80,112 కోట్లు ఖర్చు అవుతుందని ప్రాథమికంగా అంచనా వేసి, జలహారతి కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్ర కేబినెట్ అంగీకరించింది. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం సహాయం చేయాలని ప్రధానమంత్రిని, కేంద్ర ఆర్థికమంత్రిని రాష్ట్ర ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్ర ఉన్నతస్థాయి అధికారులు ఢిల్లీ వెళ్లి కేంద్ర ఆర్థిక శాఖ, జలశక్తి శాఖ అధికారులకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. 3లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వడానికి 48 వేల ఎకరాల భూమిని సేకరించడం, సుమారు 27 కిలో మీటర్ల సొరంగం తవ్వడం, రూ.80 వేల కోట్లు పైగా ఖర్చు పెట్టడం సాధ్యమయ్యే పనేనా అన్న అనుమానాలు వస్తున్నాయి. కాళేశ్వరం తరహా కాంట్రాక్టర్లకు దోచిపెట్టేందుకే అన్న అనుమానాలు వస్తున్నాయి. అందుకే కేంద్ర అధికారులు ఆదిలోనే అడ్డువేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ తోపాటు ఇతర హామీలు అమలు చేయడానికి ఖజానా ఖాళీ అని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం రూ.80 వేల కోట్ల భారీ ఖర్చుతో బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తాననడం అనుమానాలకు తావిస్తోంది. అఖిలపక్ష సమావేశం వేసి, నీటిపారుదలరంగ నిపుణుల అభిప్రాయాలను, సూచనలను తీసుకోవడం ప్రభుత్వ కనీస బాధ్యత. ఆ తరవాతే దీనిపై ముందుకు సాగాలి. దీనికన్నా ముందు పోలవరం సజావుగా పూర్తి కావాలి. పోలవరం బాధితులు ఇప్పటికే రోడ్డున పడ్డారు. వారిని ఆదుకునే ప్రయత్నాలు ముందుకు సాగడం లేదు. భూములు, ఇళ్లు కోల్పోయిన గిగిరిజనులు గౌరవంగా బతికేలా చేయాలి. అమరావతికి భూమలు ఇచ్చిన రైతులు కూడా దర్జాగా బతకగలగాలి. ఇవన్నీ చేయకుండా, నిపుణలుతో చర్చించకుండా ముందుకు సాగాలనుకోవడం చంద్రబాబుకు తగనిపని. ఈ ప్రాజెక్టు గేమ్ చేంజర్, సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు, హైబ్రిడ్ యాన్యూటీ (హమ్) స్కీమ్ అని చెబుతున్నారు. ప్రాజెక్టులు కట్టి, నీటిపారుదల అభివృద్ధి చేస్తే ఎవరికి అభ్యంతరం వుండదు. కానీ గత ఐదేళ్ల చంద్రబాబు ప్రభుత్వ హయాలో అలా జరగలేదు. ఉమ్మడి ఎపిలో కూడా చంద్రబాబు అనేక ప్రాజెక్టులు చేపట్టినా పూర్తిచేయలేక పోయారు. గత కొన్ని దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్‌లో ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన అనేక సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కాలేదు. అవేవీ వ్యవసాయాభివృద్ధికి తోడ్పడలేదు. కానీ కాంట్రాక్టర్లకు, అధికార పార్టీల నాయకులకు ప్రధాన ఆదాయ వనరులుగా మారాయి. అందుకు పోలవరమే సాక్ష్యం. విభజన తరవాత ఐదేళ్లు పాలించిన చంద్రబాబు అమరావతిని, పోలవరాన్ని పూర్తి చేయలేక పోయారు. తరవాత అధికారంలోకి వచ్చిన జగన్ కూడా ఈ రెంటినీ పక్కన పెట్టి ఎపిని అప్పులకుప్పగా తయారు చేశారు. ఈ క్రమంలో కేంద్రం నుండి నిధులను రాబట్టకుండా ఈ ప్రాజెక్టును ఎలా పూర్తి చేస్తారన్న దానికి సమాధానం లేదు. కానీ ఇరు తెలుగు రాష్ట్రాల మధ్య మాత్రం నిత్యం రచ్చ చేసుకునేలా చేస్తున్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తే ఇప్పటికే పెట్టిన ఖర్చుకు ఫలితం దక్కుతుంది. వాటిని వదిలేసి భారీ ఖర్చులతో కొత్త ప్రాజెక్టులు ప్రకటిస్తున్నారు. ఇదంతా డబ్బులు దండుకోవడానికే అని వేరుగా చెప్పనక్కర లేదు. కేంద్రం కూడా సాధ్యాసాధ్యాలను పరిశీలించాలి. ఇప్పటికే విద్యుత్ ప్రైవేటీకరణ వల్ల నడ్డివిరిగి పోతున్న రాష్ట్ర ప్రజలు, సాగునీటికి భారీగా చార్జీలు చెల్లించి వ్యవసాయం చేయడం అసాధ్యం. కార్పొరేట్ అనుకూల విధానాలు మోడీ మన్ననలు పొందుతాయేమోకానీ ప్రజల వ్యతిరేకతను మాత్రం పెంచడం ఖాయం. అందువల్ల మాటలతో కాకుండా చేతలతో పనులు చూపాలి. సత్వరం పోలవరం పూర్తి చేసి నిర్వాసితులను ఆదుకోవాలి. అలా చేయకుండా బనకచర్ల జపం చేయడం సరికాదు. కేంద్రం తనకు అనుకూలంగా ఉందని చంద్రబాబు అతి విశ్వాసానికి పోరాదు.





# డూప్లికేటుగాళ్లు!



## చెట్టు పేరుచెప్పి.. కాయలమ్ముతున్న వైనాలు

**నిఖార్సైన 'నేటి సాక్షి' జర్నలిజంపై 'బురదజల్లే' కుట్రలు**

**సమాజ చీడ పురుగుల నుంచి 'వసూళ్ల పర్వం'?**

**పత్రికా క్రేజ్ ను సొమ్ము చేసుకుంటున్న కొందరు 'గులాబ్ జామున్' రాయుళ్లు**

**పత్రికకు సంబంధం లేకున్నా.. మనోడే.! మనం ఎంత చెబితే అంతని బిల్డప్పులు**

**కుదిరితే మనోడు.. బెడిసికొడితే 'జఫ్ఫాగాడు'**

**ప్రధాన పార్టీల వద్ద.. ప్రభుత్వ అధికారుల వద్ద సమాచారం రాకుండా అడ్డుకట్టలు**

**'నిజాలను-వాస్తవ రూపం'గా అందిస్తోన్న 'నేటి సాక్షి'పై నెగెటివ్ ప్రచారం**

**పోలీసు అధికారుల్లో ఇప్పటికే 'విషం' నింపిన 'అదృశ్య శక్తులు'**

**వీలైనంత వరకు 'సహాయ నిరాకరణ'.. 'సూదిని ముల్లె కట్టాలని' కుటిల యత్నాలు**

**'నేటి సాక్షి'.. ఇప్పుడు ఇదొక 'డిజిటల్ ట్రెండీ-దినపత్రిక'! ముష్కరులకు నిఖార్సైన వార్తా కథనాలతో కలవరం పుట్టిస్తుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.. దీంతో 'ఫలానా' వాళ్లు జీర్ణించుకోలేకపోతున్నరన్నది కాదనలేని వాస్తవం.! పేపర్ అంటే.. కొనుక్కుని చదవాలి.. కానీ, ఈ డిజిటల్ యుగంలో 'అరచేతిలోనే పేపర్' చదివేలా మార్పులు రావడంతో సమగ్ర సమాచారం 'కళ్లముందు'కే వచ్చి చేరుతోంది. నిఖార్సైన జర్నలిజం అంటే ఎలా ఉంటుందో.. సాక్ష్యాధారాలతో ప్రచురిస్తుండడంతో 'మార్కెట్'లోకి ఈజీగా చొచ్చుకెళ్లింది 'నేటి సాక్షి'! మార్కెట్ లోకి ఏ వస్తువుకు మంచి ఆదరణ లభిస్తుందో అక్కడ 'డూప్లికేట్' తయారీకి కంపల్సరీ 'ఆస్కారం' ఏర్పడుతుందని అందరికీ తెలిసిందే.! సరిగ్గా అలాంటి..**

- నేటి సాక్షి, హైదరాబాద్

**'నేటి సాక్షి'..** ఇప్పుడు ఇదొక 'డిజిటల్ ట్రెండీ-దినపత్రిక'! ముష్కరులకు నిఖార్సైన వార్తా కథనాలతో కలవరం పుట్టిస్తుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.. దీంతో 'ఫలానా' వాళ్లు జీర్ణించుకోలేకపోతున్నరన్నది కాదనలేని వాస్తవం.! పేపర్ అంటే.. కొనుక్కుని చదవాలి.. కానీ, ఈ డిజిటల్ యుగంలో 'అరచేతిలోనే పేపర్' చదివేలా మార్పులు రావడంతో సమగ్ర సమాచారం 'కళ్లముందు'కే వచ్చి చేరుతోంది. నిఖార్సైన జర్నలిజం అంటే ఎలా ఉంటుందో.. సాక్ష్యాధారాలతో ప్రచురిస్తుండడంతో 'మార్కెట్'లోకి ఈజీగా చొచ్చుకెళ్లింది 'నేటి సాక్షి'! మార్కెట్ లోకి ఏ వస్తువుకు మంచి ఆదరణ లభిస్తుందో అక్కడ 'డూప్లికేట్' తయారీకి కంపల్సరీ 'ఆస్కారం' ఏర్పడుతుందని అందరికీ తెలిసిందే.! సరిగ్గా అలాంటి..పరిస్థితే ఇప్పుడు 'నేటి సాక్షి'కి ఎదురైంది. "చెట్టు పేరు చెప్పి కాయలమ్మిన.." చందంగా కొందరు 'డూప్లి-కేటుగాళ్లు' 'నేటి సాక్షి' రిపోర్టర్లుగా అవతారాలెత్తి.. పత్రిక ఇమేజ్ ను డ్యామేజ్ కు తెగబడుతున్నారు. **ఇటీవలే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని సిర్పూర్-కాగజ్ నగర్' లో ఓ కబ్జా రాయుడి అక్రమాలను 'నేటి సాక్షి' దినపత్రికలో పని చేయని విలేకరి పేరుమీద 'లీగల్ నోటీసు'లు పంపించి ఓ కొత్త ఆచారానికి తెరతీశారు. 'నేటి సాక్షి' లోగోను క్రియేట్ చేసి పేపర్ పై రూ.10 లక్షల దావా వేశారు. 'నేటి సాక్షి'ని ఇరికించబోయి.. తానే ఇరుక్కుంది 'ఫేక్ న్యూస్' ముఠా ఒకటి. అలానే వీణవంకలో ఓ క్రైం రిపోర్టర్ పై కేసు నమోదు కాగా, ఆ రిపోర్టర్ కు 'నేటి సాక్షి'కి అసలు సంబంధమే లేదు. ఇలా.. చాలా చోట్లా తాము 'నేటి సాక్షి' విలేకరులమని 'పబ్బం' గడుపుకుంటున్నట్టు 'ఎడిటర్' దృష్టికి వచ్చింది.**

## నిజాల నిగ్గు తేల్చాలనే..

ఎలాంటి 'స్వలాభాపేక్ష' ఎజెండా లేకుండా 'పత్రికా ప్రపంచంలోకి సగర్వంగా అడుగు పెట్టింది 'నేటి సాక్షి'! అనతి కాలంలోనే.. అనూహ్యంగా మంచి ప్రజాదరణ పొందింది. సంచలన కథనాలతో దూసుకుపోతోంది. ఎందరో అక్రమార్కులకు మింగుడుపడని కథనాలను పాఠకులకు అందించింది. ఇకపై కూడా అందిస్తుంది.. రాజకీయ పార్టీల నేతల బండారం.. కొందరు బాధ్యతారాహిత్య అధికారుల.. కొందరు దారితప్పిన పోలీసుల ఆగడాలపై ఆధారాలతో సహా కథనాలు అందించి.. 'వైరల్ కింగ్'గా కీర్తి గడించింది. సమాజ కంఠకుల గురించి సమగ్రంగా వార్తాకథనాలు అందించి.. వారు చేసిందీ.. చేస్తుంది ఇదీ.! అని వారి ఉన్నతాధికారులకు వీరి 'నిజ స్వరూపాన్ని' చూపించే ప్రయత్నం చేసింది.! మరి కొందరిలో మార్పు వచ్చేలా కథనాలను అందించింది. ఒక రకంగా చెప్పాలంటే అహర్నిశలు కష్టపడి అనూహ్య కథనాలు అందించి.. శభాష్ అనిపించుకున్న సందర్భాలూ ఉన్నాయి.

## రాసే దమ్మున్నోళ్లకే స్థానం..

ప్రజా సమస్యలు.. ప్రభుత్వాల నిర్లక్ష్యం.. రాజకీయ నాయకుల లీలలు.. అక్రమార్కుల ఆగడాలు.. అధికారుల దోపిడీ.. సంచలనాలకు కేరాఫ్ అడ్రస్ 'నేటి సాక్షి'.! అలాంటి సమగ్ర సమాచారాన్ని రంగుల్లో పాఠకులకు కళ్లముందుకు తెచ్చి.. నిజాల నిగ్గు తేల్చాలనే నిఖార్సైన పాత్రికేయులను తన సైన్యంగా ఎంచుకుంటోంది. కాపీ పేస్ట్ గాళ్లను.. ఎత్తిపోతల పథకాల గాళ్లను.. పైరవీకారులను.. భజనకారులను.. స్వలాభాపేక్ష గల స్వార్థపరులను.. 'నేటి సాక్షి' దూరం పెడుతుంది. ఎన్ని కష్టనష్టాలనైనా ఎదుర్కొంటుందే తప్పా.. 'వసూల్ రాజా'లను అస్సలు ప్రోత్సహించదు. అన్ని అనుమతులతో మార్కెట్ లో అడుగుపెట్టి 'సామాజిక రుగ్మత'లపై తమ పోరాటం చేస్తుందే తప్పా.. ఏ పార్టీకి దూరం కాదు.. అలాగని 'బానిసా' కాదు. అందరిదీ.. ముఖ్యంగా 'ప్రజల తరపున' వెన్నుముకగా ఉండేందుకు రంగంలోకి దిగింది. ఎవరికీ కొమ్ముకాయని పత్రిక 'నేటి సాక్షి'.!

## ఇక్కడే 'డూప్లి-కేటుగాళ్లు' అవతరించింది

సరిగ్గా ఇక్కడే 'డూప్లి-కేటుగాళ్లు' అవతరించారు. కొందరు 'పబ్బం' గడుపుకునే 'పాత్రికేయులు'.. నోట్లో 'గులాబ్ జామున్'లు.. జేబులో 'తక్కెడ'లు పెట్టుకుని 'అధికారుల వద్దా.. ప్రభుత్వ కార్యాలయాల' వద్ద.. తాము 'నేటి సాక్షి' విలేకరులమని కొందరు.. తాము 'ఆ-అన్న'కు చాలా దగ్గర.. జాన్-జిగిరి-జబ్బా..' అని చెప్పుకుంటూ 'వసూళ్ల'కూ పాల్పడుతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. చర్చలు విఫలమైతే జేబులు నింపుకుంటున్నారట.. కుదరకపోతే 'వార్తలు' రాయిస్తామని.. బెదిరిస్తున్నారట.! ఇక అప్పటికే ఏదైనా అధికారి లీలల గురించి కానీ.. రాజకీయుడి 'నీచాల' గురించి కానీ.. 'నేటి సాక్షి'లో స్టోరీగా వస్తే 'చూశారా.. నేనే రాయించిన.. రెండో భాగం.. మూడో భాగం..'రెడీ'గా ఉంది అని బెదిరించి 'నయానో.. భయానో..' పట్టుకు పోతున్నట్టు వినవచ్చింది. అందితే కాళ్లు.. లేకుంటే రాళ్లు..పద్ధతిలో ఈ 'డూప్లి-కేటుగాళ్లు' 'నేటి సాక్షి'ని వాడేస్తున్నట్టు తెలియవచ్చింది.!

## 'నేటి సాక్షి'కి దూరమా? దూరంగా ఉంచే యత్నమా?

'నేటి సాక్షి' ఎదుగుతున్న సమయంలో ఎదురుదెబ్బలు కొట్టే కుట్రలు చేస్తున్నట్టు స్పష్టంగా కనిపిస్తోంది. పోలీస్ డిపార్ట్‌మెంట్‌పై పత్రికకు ఎలాంటి 'దురుద్దేశ్యం' లేదు. సమాజంలో హీరోలుగా ఉండాల్సిన వారు.. ఇలా ఉన్నారేంటని.? అలా కాదు.. మీరు ఇలా ఉండాలని కాంక్షిస్తూ రాస్తూ.. అలెర్ట్ చేయడమే 'నేటి సాక్షి' బాధ్యత.. అంతే తప్పా ఇది 'సంజాయిషీ' కాదు.! కానీ, ఇక్కడే 'అదృశ్య శక్తులు' ఎంటరై.. వారు ఇది "ఎల్లో జర్నలిజం' సార్.. వారిని దగ్గరకు రానివ్వకండి.. దూరం పెట్టండి.. సమాచారం కూడా ఇవ్వకండి.. అందులో వార్తలు వేస్తే బెంబేలు పడకండి.. స్పందించకండి. లైట్ తీసుకోండి.." అంటూ తోటి 'అదృశ్య శక్తులు' నూరిపోస్తూ వారిలో 'నేటి సాక్షి' అంటే నెగెటివ్ పేపర్ అనేలా 'క్రియేట్' చేసి పెట్టేశారు. మరి.. వారి ప్రోగ్రాంలు ఎందుకు వస్తున్నాయి? వారి క్రైం అడ్వెంచర్ స్టోరీలు ఎందుకు వస్తున్నాయి? పోలీసులకు ఎందుకంత చిన్నచూపు? ఇదే విధంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో.. అధికారులు వద్దా.. రాజకీయ పార్టీల వద్ద.. నేతల వద్దా.. ఇతరత్రా ప్రైవేటు ఆర్గనైజర్లు. అడ్వకేట్లు.. వ్యాపారస్తులు.. ఇలా చాలా చోట్ల.. వేళ్లూనుకుపోయిన 'అదృశ్య శక్తులు'.ప్రెస్ ఫీల్డులో లేని వారు.. జెలసీగా ఫీలయ్యే వారు.. రాసుడు మానేసి దోపిడీకి మరిగిన వారు.. తమ దోపిడీ బండారం ఎక్కడ బయటపడుతుందోనన్న భయంతో తమ సామ్రాజ్యానికి ఎసరు రాకుండా 'తాము మంచోల్లం' అని చెప్పుకునే యత్నంలో ఎదుటోళ్లను చెడ్డోల్లుగా చిత్రీకరించే పనిలో పడ్డారు. **ఈ 'డూప్లి-కేటుగాళ్లు'.! అయినా.. నిండా మునిగినోడికి చలేంటీ.? అయితే! ఆత్మూర్.. లేకపోతే భూత్మూర్.. తెగిన బొక్కెన నూతిలదాకా.. సూదిని ముల్లెగడితే? ఆగుతుందా..! ప్రజల తరపున నిలబడి పోరాడేందుకు రంగంలోకి దిగింది.. 'చెట్టు పేరు చెప్పి కాయలమ్మె డూప్లికేట్ గాళ్ల కోసం కాదు.. ఇప్పటికైనా 'పద్ధతులు మార్చుకుంటే అందరికీ మంచిది..లేకపోతే.. ఇక 'ఆ-కొందరికి' ఇత్తడే!**

# రెండవ మ్యాచ్‌కు భారత జట్టు రెడీ

## బర్మింగ్‌హామ్‌లో భారత్, ఇంగ్లాండ్ మధ్య టెస్ట్ ... శుభ్‌మాన్ గిల్ ను ఊరిస్తున్న రికార్డ్..!!

శుభ్‌మాన్ గిల్ కెప్టెన్సీలో టీం ఇండియా ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో మొదటి మ్యాచ్‌లో ఓడిపోయిన సంగతి తెలిసిందే. అయితే ఈ సిరీస్ ఐదు మ్యాచ్‌ల సిరీస్, కాబట్టి తిరిగి పునరాగమనం చేసే అవకాశాన్ని తోసిపుచ్చలేము. జూలై 2 నుండి బర్మింగ్‌హామ్‌లో జరగనున్న రెండవ మ్యాచ్‌కు భారత జట్టు ఇప్పుడు సిద్ధమవుతోంది. అయితే ఈ రెండవ టెస్టులో శుభ్‌మాన్ గిల్‌కు చక్కటి అవకాశం ఉంది. ఒకవేళ అదే గనుక జరిగినట్లయితే...అతని పేరు చరిత్ర పుటల్లో నమోదు అవుతుంది. ఎందుకంటే భారత జట్టు ఇప్పటివరకు బర్మింగ్‌హామ్‌లో 8 టెస్ట్ మ్యాచ్‌లు ఆడింది. కానీ ఒక్క మ్యాచ్ కూడా గెలవలేదు. టీమ్ ఇండియా ఎనిమిది మ్యాచ్‌లలో ఏడు ఓడిపోయింది. ఒక మ్యాచ్ డ్రా అయింది. భారత జట్టు 1967లో తొలిసారి బర్మింగ్‌హామ్‌లో టెస్ట్ ఆడింది. అప్పటి నుండి చాలా మంది కెప్టెన్లు వచ్చారు..వెళ్లారు. కానీ బర్మింగ్‌హామ్‌లో టెస్ట్ గెలవాలనే కల నెరవేరలేదు. కానీ శుభ్‌మాన్ గిల్‌కు బర్మింగ్‌హామ్‌లో టెస్ట్ గెలిచే అవకాశం ఉంది. బర్మింగ్‌హామ్‌లో టెస్ట్ గెలిచిన మొదటి భారత కెప్టెన్‌గా రికార్డు క్రియేట్ చేయగలడా అనేది చూడాల్సిందే. బర్మింగ్‌హామ్‌లో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో భారత జట్టుకు నాయకత్వం వహించిన ఆటగాళ్ల పేర్ల గురించి తెలుసుకుంటే.. అజిత్ వాడేకర్, ఎస్ వెంకటరాఘవన్, మన్సూర్ అలీ ఖాన్ పటౌడి, కపిల్ దేవ్, మహ్మద్ అజారుద్దీన్, ఎంఎస్ ధోని, విరాట్ కోహ్లీ, జస్ప్రీత్ బుమ్రా ఉన్నారు. వీరందరూ ఒకే ఒక్క మ్యాచ్‌లో భారత జట్టుకు నాయకత్వం వహించారు. కానీ ఒక విజయాన్ని కూడా నమోదు చేయలేకపోయారు. ఆగస్టు వరకు భారత్, ఇంగ్లాండ్ మధ్య ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ జరగనుంది. కానీ తొలి మ్యాచ్‌లో ఓడిపోయిన తర్వాత టీమ్ ఇండియా కాస్త వెనుకబడి ఉంది. రెండో మ్యాచ్‌లో టీమ్ ఇండియా ప్లేయింగ్ ఎలెవన్‌లో కొన్ని మార్పులు ఉంటాయి. జోఫ్రా ఆర్చర్ తిరిగి వస్తున్నట్లు ఇంగ్లాండ్ ప్రకటించింది. దాదాపు నాలుగు సంవత్సరాల తర్వాత అతను టెస్ట్ కోసం మైదానంలోకి దిగబోతున్నాడు. తొలి మ్యాచ్‌లో టీమ్ ఇండియా ఓడిపోయినప్పటికీ, రెండో మ్యాచ్‌లో కఠినమైన పోరాటం జరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు.



### రెండో టెస్టులో టీమిండియాలో 3 భారీ మార్పులు!

### బుమ్రా, ఠాకూర్, జడేజాలను పక్కనపెట్టే అవకాశం

ఇంగ్లండ్‌తో జరిగిన మొదటి టెస్ట్ మ్యాచ్‌లో భారత ఓడిపోయింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా నుంచి కొందరు ఆటగాళ్లు అద్భుత ప్రదర్శన చేశారు. అదే సమయంలో, పేలవమైన ఫీల్డింగ్, కొందరు బ్యాటుతో విఫలమై తమ ప్రదర్శనతో చాలా నిరాశపరిచారు. రెండు టెస్టు కోసం టీమ్ ఇండియాలో 3 పెద్ద మార్పులు చూడవచ్చు. జస్ప్రీత్ బుమ్రాకు రెండవ మ్యాచ్‌లో విశ్రాంతి ఇవ్వవచ్చు. అతడిపై వరుస మ్యాచ్ ల ఓవర్ లోడ్ తో కీలకమైన మ్యాచ్ లతో అందుబాటులో ఉంటాడా లేదా అని మేనేజ్ మెంట్ భావిస్తోంది. బుమ్రాతో పాటు, జట్టులో మరో ఇద్దరు ఆటగాళ్లని ప్లేయింగ్-11 నుండి తప్పించవచ్చు. కానీ బుమ్రా లేకపోతే బౌలింగ్ అటాక్ కష్టమేనని వినిపిస్తోంది. భారత్, ఇంగ్లండ్ మధ్య జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో రెండో మ్యాచ్ జూలై 2 నుంచి ప్రారంభం కానుంది. బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్‌లో ఈ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్‌లో శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని భారత 3 భారీ మార్పులతో దిగవచ్చు.బుమ్రా మొదటి మ్యాచ్‌లో అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఈ మ్యాచ్‌లో బుమ్రా 44 ఓవర్లు వేశాడు. బుమ్రా మొదటి ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లు తీశాడు. అతను భారతదేశం తరపున సక్సెస్‌ఫుల్ బౌలర్. కానీ బుమ్రాకు ఓవర్ బర్డెన్ దృష్టిలో ఉంచుకుని, టీమ్ ఇండియా అతనికి రెండవ టెస్ట్‌లో విశ్రాంతి ఇస్తుందని వినిపిస్తోంది. కానీ అతడు లేకపోతే భారత బౌలింగ్ అటాక్ బలహీనంగా మారి సిరీస్ లో ఇంగ్లాండ్ 2-0 ఆధిక్యంలోకి వెళ్తే కోలుకోవడం కష్టమే.టీమిండియా ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్‌ను జట్టు నుంచి తొలగించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.. శార్దూల్ మొదటి మ్యాచ్‌లో తన ప్రదర్శనతో చాలా నిరాశపరిచాడు. శార్దూల్ బ్యాట్‌తో 2 ఇన్నింగ్స్‌లలో కేవలం 5 పరుగులు మాత్రమే చేశాడు. బౌలింగ్‌లో కూడా అంతగా రాణించలేదు. శార్దూల్ మ్యాచ్‌లో కేవలం 2 వికెట్లు మాత్రమే తీశాడు.సీనియర్ స్పిన్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజాను రెండో టెస్టుకు పక్కన పెట్టవచ్చు. బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ జడేజా పెద్దగా రాణించలేదు. జడేజా ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 11 రన్స్, రెండో ఇన్నింగ్స్‌లో 25 పరుగులు చేశాడు. బౌలింగ్ లోనూ జడ్డూ నిరాశపరిచాడు. కేవలం ఒక వికెట్ మాత్రమే తీయగలిగాడు.

# కీలకమైన సమయంలో ఇంపాక్ట్ చూపడంలో ఫెయిల్

## భారత్ బౌలింగ్ లైనప్‌పై మహ్మద్ షమీ ఆగ్రహం

ఇండియా- ఇంగ్లాడ్ ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌ను భారత్ ఓటమితో స్టార్ట్ చేసింది. హెడింగ్లీలో జరిగిన మొదటి టెస్టులో టీమ్ ఇండియా చిత్తుగా ఓడింది. సెకండ్ ఇన్నింగ్స్‌లో 371 భారీ టార్గెట్‌ను కూడా భారత్ బౌలర్లు కాపాడుకోలేకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ టార్గెట్ రీచ్ అయ్యేందుకు ఇంగ్లాండ్ బ్యాటర్లు 4.5 రన్ రేటుతో పరుగులు చేయడం గమనార్హం. భారత బౌలర్లు అవకాశాలు సృష్టించుకోవడంలో ఫెయిల్ అయ్యారు, చాలా విలువైన క్యాచ్‌లు డ్రాప్ చేసి నిరాశపరిచారు. తాజాగా మహ్మద్ షమీటీమ్ బౌలింగ్ సమస్యలపై తన అభిప్రాయాలను షేర్ చేసుకున్నాడు. జస్ప్రీత్ బుమ్రాఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లు పడగొట్టి అద్భుత ప్రదర్శన చేశాడు. అయితే మిగిలిన బౌలింగ్ యూనిట్ అతనికి సపోర్ట్ ఇవ్వలేకపోయింది. ఇంగ్లాండ్ బ్యాటర్లు చాలా ఈజీగా రన్స్ స్కోర్ చేశారు. బౌలర్లకు ప్లానింగ్ లేదని, కీలకమైన సమయంలో ఇంపాక్ట్ చూపడంలో ఫెయిల్ అయ్యారని షమీ ఎత్తి చూపాడు.ఇతర బౌలర్లు బుమ్రాతో మాట్లాడి అతని నుంచి నేర్చుకోవాలి. వారు కలిసి ప్లాన్ చేయాలి, బుమ్రాకు సపోర్ట్ ఇవ్వాలి. అతడికి సరిగ్గా సపోర్ట్ చేస్తే, మనం మ్యాచ్‌లు ఈజీగా గెలవగలం. ఈ మొదటి టెస్ట్ తర్వాత బౌలింగ్‌పై కొంత వర్క్ చేయాల్సిన అవసరం ఉంది.' అని మహ్మద్ షమీ పేర్కొన్నాడు. ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్‌లో చెరో రెండు వికెట్లు తీసిన శార్దుల్ ఠాకూర్, ప్రసిద్ధ్ కృష్ణను షమీ ప్రత్యేకంగా విమర్శించాడు. అయితే మ్యాచ్‌ను ప్రభావితం చేయడానికి వారి సహకారం చాలా ఆలస్యంగా అందిందని భావించాడు. 'శార్దుల్ ఆ వికెట్లు తీసుకునే సమయానికి, మ్యాచ్ మన చేతుల్లో లేదు. కొత్త బంతితో వికెట్లు తీయడం చాలా కీలకం. కానీ మనం చాలా ఈజీగా పరుగులు ఇచ్చేశాం. అందుకే ఇంగ్లాండ్ గెలిచింది.' అని చెప్పాడు. ప్రత్యర్థిపై ఒత్తిడి తీసుకురావడానికి, ఇండియాను మ్యాచ్‌లో టాప్‌లో ఉంచడానికి బుమ్రాకు ముఖ్యంగా ఇన్నింగ్స్ ప్రారంభంలోనే మంచి సపోర్ట్ అందించాలని షమీ తెలిపాడు.ఈ సిరీస్‌లో భారత జట్టు మరిన్ని సవాళ్లను ఎదుర్కోనుంది. టీమ్ స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా ఐదు టెస్ట్‌లలో మూడు మాత్రమే ఆడతాడు. ఇది ఇతర బౌలర్లపై అదనపు ఒత్తిడిని కలిగిస్తుంది. స్క్వాడ్‌లో అర్షదీప్ సింగ్, ఆకాష్ దీప్ వంటి రిజర్వ్‌డ్ ప్లేయర్స్ ఉన్నారు. కానీ వారు బుమ్రాను రీప్లేస్ చేయాలి, ఆ స్థాయిలో పర్ఫార్మ్ చేయాలి. ఇప్పుడు బుమ్రాకి రెండో టెస్ట్‌కి రెస్ట్ ఇచ్చారు. అతను లేకుండానే బర్మింగ్‌హామ్‌లో జులై 2న మొదలు కాబోతున్న రెండో టెస్ట్‌కి టీమ్ ఇండియా సిద్ధమవుతుంది. బుమ్రా లేకుండా భారత్ బౌలర్లు ఇంగ్లాండ్ బ్యాటర్లను ఎలా అడ్డుకుంటారనే చర్చలు మొదలయ్యాయి. ఈ మ్యాచ్‌లో భారత్ ఆధిపత్యం చెలాయించడం కష్టమని కొందరు ఎక్స్‌పర్ట్స్ విశ్లేషణలు వినిపిస్తున్నారు. షమీ సూచించినట్లు పక్కా ప్లానింగ్, ఎగ్జిక్యూషన్ లేకపోతే ఇంగ్లాండ్‌పై గెలవడం అంత ఈజీ కాదు.



# అభిమాని కోసం టికెట్ కొనుగోలు చేసిన నీరజ్‌చోప్రా

భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా ప్రస్తుతం ఎన్‌సీ క్లాసిక్ ఈవెంట్‌కు సిద్ధమవుతున్నాడు. జులై 5న బెంగళూరు వేదికగా ఈ ఈవెంట్ జరగనుంది. ఈ నేపథ్యంలో నీరజ్ తన మంచి మనసు చాటుకున్నాడు. ఓ అభిమాని కోరికను నెరవేర్చాడు. అతడికి ఈ ఈవెంట్ లైవ్ చూసే అవకాశాన్ని కల్పించాడు.తమిళనాడు కొయంబత్తూర్‌కు చెందిన రంజిత్ కుమార్ అనే వ్యక్తికి నీరజ్ అంటే చాలా అభిమానం. అయితే భారత్ వేదికగా తొలిసారి జరగనున్న ఎన్‌సీ క్లాసిక్ టోర్నీని అతడు ఎలాగైనా లైవ్‌లో చూడాలని ఆశపడ్డాడు. దీంతో 'ఎవరైనా రూ.2000 స్పాన్సర్ చేసినట్లైతే, బెంగళూరు వెళ్లి ఎన్‌సీ క్లాసిక్ ఈవెంట్ చూస్తాను' అని రంజిత్ సోషల్ మీడియాలో పోస్ట్ షేర్ చేశాడు. అయితే దీనికి ఏకంగా ఒలింపిక్ గోల్డ్ మెడలిస్ట్ నీరజ్ చోప్రానే స్పందించాడు. 'అతడి కోసం సొంత ఖర్చులతో ఈ ఈవెంట్ చూసేందుకు ఏర్పాట్లు చేశాడు. 'హాయ్ రంజిత్, మీకు వీవీఐపీ అనుభవంతో ఎన్‌సీ క్లాసిక్ టోర్నీ చూసే అవకాశం కలగనుంది. ఈ బెంగళూరు ట్రిప్ ఖర్చు నాదే. అంతేకాదు నాకు 90 మీటర్ల దూరంలోనే మీ బస ఉంటుంది. త్వరలోనే కలుద్దాం' అని నీరజ్ అన్నాడు. దీంతో నీరజ్ మనసు బంగారం అంటూ నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. కాగా, ఈ ఎన్‌సీ క్లాసిక్ ఈవెంట్? గత మే నెలలో 24 తేదీనే జరగాల్సి ఉంది. అయితే భారత్- పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల కారణంగా ఈ టోర్నీ వాయిదా పడింది. ఇక జూలై 4న ఈ టోర్నీని నిర్వహించనున్నారు. ఈ టోర్నీలో నీరజ్?తో పాటు థామస్ రోలర్ (జర్మనీ), అండర్సన్ పీటర్స్ (గ్రెనెడా) లాంటి స్టార్లు పోటీ పడుతున్నారు.రీసెంట్?గా నీరజ్ చోప్రా పారిస్ డైమండ్ లీగ్ విజేతగా నిలిచాడు. ఈ ఈవెంట్?లో నీరజ్ 88.16 మీటర్లు దూరం జావెలిన్ విసిరి అద్భుత విజయం సాధించాడు. జర్మనీకి చెందిన వెబర్ జులియన్ (87.88 మీటర్లు), బ్రెజిల్?కు చెందిన ద సిల్వ లూయిజ్ మౌరికో (86.62) తర్వాత స్థానాల్లో నిలిచారు.




# సరదాగా కుస్తీ పోటీలో పాల్గొన్న ఆటగాళ్లు

భారత క్రికెట్ జట్టులో పేసర్లుగా స్థిరపడుతున్న అర్ష్‌దీప్ సింగ్, ఆకాష్ దీప్ ప్రస్తుతం ఇంగ్లాండ్‌లో టెస్ట్ సిరీస్ కోసం టీమిండియాతో కలిసి ఉన్నారు. తొలి టెస్టులో ఓటమి తర్వాత, రెండో టెస్టుకు జస్ప్రీత్ బుమ్రా విశ్రాంతి తీసుకోవడంతో, అతని స్థానంలో అర్ష్‌దీప్ లేదా ఆకాష్ దీప్‌లలో ఒకరు తుది జట్టులోకి వస్తారని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే, మ్యాచ్ ప్రాక్టీస్, తీవ్రమైన శిక్షణతో పాటు, ఆటగాళ్లు తమ ఒత్తిడిని తగ్గించుకోవడానికి సరదా పలకరింపులు, చిలిపి పనులు చేస్తుంటారు. అలాంటిదే ఒక వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇందులో అర్ష్‌దీప్ సింగ్, ఆకాష్ దీప్ ఇద్దరూ భారత బౌలింగ్ కోచ్, దక్షిణాఫ్రికా దిగ్గజ పేసర్ మోర్నే మోర్కెల్‌తో కలిసి సరదాగా "రెజ్లింగ్" (కుస్తీ) చేస్తూ కనిపించారు.ఈ వీడియోలో, అర్ష్‌దీప్ సింగ్, ఆకాష్ దీప్ ఇద్దరూ మోర్నే మోర్కెల్‌ను సరదాగా పట్టుకుని, కింద పడేయడానికి ప్రయత్నిస్తున్నారు. మోర్కెల్ కూడా వారిని అంతే సరదాగా ప్రతిఘటిస్తూ, వారితో సరదాగా కుస్తీ పడుతున్నాడు. ఈ వీడియో టీమిండియా శిబిరంలో ఎంత సరదా వాతావరణం ఉందో స్పష్టం చేస్తోంది. ఆటగాళ్లు తమ ఒత్తిడిని తగ్గించుకోవడానికి ఇలాంటి చిలిపి చేష్టలు చేస్తుంటారని, ఇది వారి మధ్య మంచి స్నేహబంధాన్ని కూడా పెంపొందిస్తుందని ఈ వీడియో చూస్తే అర్థమవుతుంది.సాధారణంగా, అంతర్జాతీయ క్రికెట్‌లో ఆటగాళ్లు తీవ్రమైన ఒత్తిడికి గురవుతుంటారు. ముఖ్యంగా టెస్ట్ మ్యాచ్‌లు, సుదీర్ఘ సిరీస్‌ల సమయంలో ఈ ఒత్తిడి మరింత ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి సమయంలో, కోచింగ్ స్టాఫ్, సీనియర్ ఆటగాళ్లు జూనియర్లతో కలిసి సరదాగా గడపడం, వారిని ప్రోత్సహించడం చాలా ముఖ్యం. మోర్నే మోర్కెల్, అర్ష్‌దీప్, ఆకాష్ దీప్‌లతో కలిసి ఇలా సరదాగా పాల్గొనడం, జట్టులో మంచి వాతావరణం నెలకొని ఉందని సూచిస్తుంది. ఇది ఆటగాళ్ల ప్రదర్శనపై కూడా సానుకూల ప్రభావం చూపుతుంది.మోర్నే మోర్కెల్ భారత బౌలింగ్ కోచ్‌గా నియమితులైనప్పటి నుంచి, బౌలింగ్ విభాగానికి తన అనుభవాన్ని పంచుకుంటూ, ఆటగాళ్లకు మెరుగైన శిక్షణను అందిస్తున్నాడు. ఆటగాళ్లతో అతను ఎంత సరదాగా ఉంటాడో, వారితో ఎంత సన్నిహితంగా మసులుకుంటాడో ఈ వీడియోకు ఒక నిదర్శనం.ప్రస్తుతం ఇంగ్లాండ్‌తో జరుగుతున్న సిరీస్‌లో టీమిండియా బాగా రాణించాలని కోరుకుంటున్న సమయంలో, ఈ సరదా వీడియో అభిమానులకు కూడా కాస్త ఊరటనిచ్చింది. అర్ష్‌దీప్, ఆకాష్ దీప్‌లలో ఎవరు రెండో టెస్టులో ఆడుతారనే ఉత్కంఠ ఒకవైపు ఉండగా, వారి సరదా వీడియో మాత్రం అందరినీ అలరిస్తోంది.

# తెలంగాణ క్రీడా విధానం దేశానికే ఆదర్శం



- జాతీయ, అంతర్జాతీయ టోర్నీలతో క్రీడాకారుల్లో ఉత్సాహం
- స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి
- సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఎలైట్ బాక్సింగ్ నేషనల్ టోర్నమెంట్ ప్రారంభం

**హైదరాబాద్, జూన్ 28:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు ప్రవేశపెట్టిన నూతన క్రీడా విధానం దేశానికే ఆదర్శమని, ఇది క్రీడా భవిష్యత్ ముఖచిత్రాన్ని మార్చుతుందని స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి అన్నారు. శనివారం ఆయన సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఎలైట్ బాక్సింగ్ నేషనల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జాతీయ, అంతర్జాతీయ పోటీలు నిర్వహించడం ద్వారా తెలంగాణ భావి క్రీడాకారులకు స్ఫూర్తితో పాటు ఉత్సాహం కలుగుతుందని పేర్కొన్నారు. క్రీడా విధానం దేశంలోనే ఆదర్శవంతమైన విధానంగా నిలబడి తెలంగాణ క్రీడా భవిష్యత్తు ముఖచిత్రాన్ని మార్చుతుందన్నారు. క్రీడా సంఘాలు ఫెడరేషన్లు నిర్వహించే కార్యక్రమాలకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తుందని స్పష్టం చేశారు. గతేడాది కాలంగా జాతీయ, అంతర్జాతీయ టోర్నమెంట్లకు హైదరాబాద్ ఆతిథ్యం ఇచ్చిందని, రానున్న రోజుల్లోనూ మరిన్ని టోర్నమెంట్లకు అతిథ్యం ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ ఎండీ సోనీ బాలాదేవి, బాక్సింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు సోహెల్, అజయ్ సింగ్, అన్షుమన్, అధ్యక్ష, కార్యదర్శులు చాతిరి బాబురావు, రవీందర్, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ మాజీ కోశాధికారి మహేశ్వర్, మాజీ పార్లమెంటు సభ్యుడు మధు యాష్కీగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు...

8 హైదరాబాద్ ఆదివారం 29 జూన్ 2025







## డిమాండ్ పెంచేసిన శ్రీలీల

పెళ్లి సందడిసినిమాతో తెలుగు సినీ పరిశ్రమకు పరిచయమైన శ్రీలీల ఆ తర్వాత మళ్లీ వెనక్కి తిరిగి చూసుకోవలసిన అవసరం పడలేదు. ఎందుకంటే ఆమెకు వరుస సినీ అవకాశాలు అలా వచ్చి పడ్డాయి. నిజానికి ఆమెకు ఎన్ని హిట్ సినిమాలు ఉన్నాయో అన్ని ఎ÷-లాప్ సినిమాలు కూడా ఉన్నాయి. కానీ ఆమె డిమాండ్ మాత్రం తగ్గడం లేదు, సరికదా ఎప్పటికప్పడు పెరుగుతోంది. ఇప్పటికే ఆమె రెమ్యూనరేషన్ చాలాసార్లు పెంచింది. తాజాగా బాలీవుడ్ ఆఫర్లు వస్తున్నందున ఆమె ఇప్పడు మ-రోసారి రెమ్యూనరేషన్ పెంచినట్లు తెలుస్తోంది. తాజా సమాచారం మేరకు శ్రీలీల ఏకంగా ఏడు కోట్లు డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. తెలుగు సినిమా హీరోయిన్‌కి రెమ్యూనరేషన్ అంటే చాలా పెద్ద అమౌంట్ అని చెప్పాలి.

అయితే బాలీవుడ్ నిర్మాతలు శ్రీలీలకు ఆ మొత్తం ఇవ్వడానికి ఏమాత్రం వెనకాడడం లేదని అంటున్నారు. ఈ నేపథ్యంలో ఆమె రెమ్యూనరేషన్ భారీగా పెంచింది. అయితే ఆమెకు 7 కోట్లు ఇవ్వడానికి తెలుగు నిర్మాతలు ప్రస్తుతానికి సిద్ధంగా లేరు. అందుతున్న సమాచారం మేరకు ఆమె ఇప్పటివరకు రెండున్నర కోట్లు ఒక్కో తెలుగు సినిమాకి తీసుకునేది. పుష్ప సినిమాలో ఐటమ్ సాంగ్ కోసం మూడు కోట్లు తీసుకుంది. ఇప్పడు బాలీవుడ్‌లో అవకాశాలు రావడం మొదలుపెట్టాయి కదా అని, డబ్బులు డిమాండ్ చేసి ఏకంగా ఏడు కోట్లు అడుగుతున్నట్లు తెలుస్తోంది. ఒకవిధంగా అఖిల్ అక్కినేని లెనిన్ సినిమా నుంచి బయటకు వెళ్లిపోవడానికి కూడా ప్రధాన కారణం ఇదే అని అంటున్నారు.



# విజ్జూ.. నిన్ను గర్వపడేలా చేస్తా

## మైసాపై నటి రష్మిక ఆసక్తికర పోస్ట్

విజయ్ దేవరకొండతో రష్మిక డేటింగ్ అంటూ కొన్నేళ్లుగా రూమర్లు వస్తున్నా వీరు మాత్రం స్పందించ ట్లేదు. ఎప్పటికప్పడు అడ్డంగా దొరికిపోతూనే ఉన్నారు. తాజాగా రష్మిక చేసిన పోస్టు వీరిద్దరి డేటింగ్ ను కన్ఫర్మ్ చేసేలా ఉంది. రష్మిక తన మైసా సినిమాను అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. ఈ మూవీకి స్టార్ హీరోలు విషెస్ చెబుతున్నారు. తాజాగా విజయ్ దేవరకొండ కూడా ఆమెకు కంగ్రాట్స్ చెబుతూ విషెస్ చెప్పారు. ఇది అద్భుతంగా ఉంటుంది అని ఇన్ స్టా స్టోరీలో పోస్ట్ చేశాడు. దానికి రష్మిక విజయ్ దేవరకొండను ఉద్దేశిస్తూ రిప్లై ఇచ్చింది. 'విజ్జూ ఈ సినిమాతో నిన్ను గర్వపడేలా చేస్తానని మాటిస్తున్నా' అంటూ లవ్ ఎమోజీతో రిప్లై ఇచ్చింది. ఆమె చేసిన ఈ పోస్టు కాస్త వైరల్ అవుతోంది. విజయ్ దేవరకొండను విజ్జూ అంటూ పిలవడం అందరికీ ఆశ్చర్యంగా అనిపిస్తోంది. ఆమె పోస్టు చూసిన వారందరికీ.. ఆమె విజయ్ ను లవ్ చేస్తోందని కన్ఫర్మ్ చేసినట్టే అంటున్నారు. విజయ్ గర్వపడేలా చేయాల్సిన అవసరం ఆమెకు ఏముంది. వీరిద్దరి మధ్య ఏదో ఉంటేనే కదా ఇలాంటి రిప్లై ఇస్తుంది అని అంటున్నారు. ఏదేమైనా రష్మిక, విజయ్ తమ రిలేషన్ ను ప్రకటించకుండా.. చేయాల్సినవన్నీ చేసేస్తున్నారు. ప్రస్తుతం రష్మిక వరుస సినిమాలతో బిజీగా ఉంది. ఇలాంటి టైమ్ లో లేడీ ఓరియెంటెడ్ సినిమాను చేయడం అందరికీ ఆశ్చర్యంగా అనిపిస్తోంది. ఈ సినిమాలో వయొలెంటిక్ పాత్రలో రష్మిక నటిస్తున్నట్టు తెలుస్తోంది.


## సన్నని నడుములో శ్రియా లెహంగా హొయలు

సినిమా రంగంలో తన నటనతో ఎంతగానో మెప్పించిన శ్రియా శరణ్... ఇప్పడు ఫ్యాషన్ రంగంలోనూ అదరగొడుతోంది. ఇటీవల ప్రముఖ డిజైనర్ లేబుల్ కోసం ఆమె చేసిన ఫోటోషూట్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. మాలిబులో గార్డెన్ ఆఫ్ ఈడెన్ కలెక్షన్‌కి చెందిన ప్యాస్టెల్ బ్లూ కలర్ లెహంగా లుక్‌లో ఆమె ఎటువంటి సందేహాలకూ తావు లేకుండా గ్లామర్‌కు కొత్త నిర్వచనం ఇచ్చింది. మృదువైన రంగులు, ఆకర్షించే డిజైన్, శ్రియా నడుమున మెరిసే ఆ హావభావాలు... అన్నీ కలగలిపి ఈ లుక్‌ను అద్భుతంగా మార్చేశాయి.

ఈ లుక్‌లో కనిపించిన శ్రియా లెహంగా లైట్ బ్లూ షేడ్స్‌తో నాజూకుగా ఉంది. మెరుస్తున్న బ్లౌజు డిజైన్, మ్యాచ్ అయిన స్కర్ట్‌పై ఉన్న నాజూకు పువ్వుల ఎంబ్రాయిడరీ... ఆమెను ఒక ఫెయిరీటేల్ ప్రిన్సెస్‌లా చూపించింది. ఈ ఫోటోల్లో ఆమె వేసుకున్న జుమ్కాలు, మృదువైన హెయిర్‌స్టైల్ మరింత అందాన్ని జోడించాయి. సోషల్ మీడియాలో ఈ లుక్‌కి అభిమానుల నుంచి మంచి స్పందన వస్తోంది.



## హరిహరవీరమల్లు ఆలస్యం..అభిమానుల్లో అసహనం



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా, నిధి అగర్వాల్ హీరోయిన్‌గా, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'హరిహర వీరమల్లు'. ఈ చిత్రం పై అభిమానులు ఏ స్థాయిలో ఆశలు పెట్టుకున్నారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కానీ ఆ అంచనాలకు మేకర్స్ అనుగుణంగా స్పందించకపోవడంపై అభిమానుల్లో అసంతృప్తి పెరిగిపోతోంది. ఇప్పటికే చాలా కాలం క్రితమే షూటింగ్ పూర్తి అయినప్పటికీ, చిత్ర బృందం నుంచి సరైన అప్డేట్స్ లేకపోవడం అభిమానులకు తీవ్ర నిరాశ కలిగిస్తోంది. ముఖ్యంగా, ఈ వారం ట్రైలర్‌కు సంబంధించి అప్డేట్ వస్తుందని ప్రకటించినప్పటికీ, అది ఇప్పటివరకు విడుదల కాలేదు. వారం ముగియబోతున్నా కూడా కనీసం ఒక టీజర్, పోస్టర్, గ్లింప్స్ లాంటి ఏదైనా చిన్న హింట్ ఇవ్వకుండా, పూర్తిగా నిశ్శబ్దంగా ఉండిపోవడం వలన ఫ్యాన్స్ నిరాశకు లోనవుతు న్నారు. దీంతొ చిత్రబృందం సోషల్ మీడియా వేదికగా కూడా ప్రమోషన్ పరంగా ఏమీ చేయకపోవడాన్ని అభిమానులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. సినిమా రిలీజ్‌ను మళ్లీ మళ్లీ వాయిదా వేయడమే కాదు, ఇప్పుడు ట్రైలర్ అప్డేట్స్ విషయంలో కూడా అజాగ్రత్తగా వ్యవహరించడం అభిమానులకు నిజమైన 'వర్స్ట్ ఎక్స్‌పీరియన్స్'గా మారుతోంది. ఇప్పటికే సినిమా ఎన్నోసారి వాయిదా పడింది. పవన్ కళ్యాణ్ షూటింగ్ పూర్తి చేసినప్పటికీ సినిమా విడుదలపై ఇప్పటికీ స్పష్టత లేకపోవడం, దానికి తోడు తాజా ట్రైలర్ అప్డేట్ విషయంలోనూ స్పష్టత లేకుండా మేకర్స్ వ్యవహరించడం వల్ల ఫ్యాన్స్ ఆగ్రహంగా ఉన్నారు. మొత్తంగా చూస్తే, 'హరిహర వీరమల్లు'పై ఉన్న హైప్‌ను సద్వినియోగం చేసుకోవడంలో చిత్రబృందం పూర్తిగా విఫలమైందని చెప్పాలి. ఎంత భారీ బ్జడెట్, స్టార్ కాస్ట్ ఉన్నా.. ఇలా అప్డేట్‌లు లేకుండా డిజప్పాయింట్ చేయడం అభిమానులకు నిజంగా బాధ కలిగించే విషయం.

## హిట్ టాక్‌లో కన్నప్ప మూవీ




మంచు విష్ణు హీరోగా నటించిన కన్నప్ప సినిమా ఎట్టకేలకు నిన్న ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. కొన్నిసార్లు వాయిదా పడిన ఈ సినిమా శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి పాజిటివ్ టాక్ సంపాదించింది. సినిమా బాలేదని అనే వాళ్లు ఉన్నా సరే, ఎక్కువ శాతం మాత్రం సినిమా బాగుందని అంటున్నారు. అయితే ఈ సినిమా టీం మాత్రం ఒక ఆసక్తికరమైన పోస్టర్ రిలీజ్ చేయడం చర్చకు తావిస్తోంది. నిజానికి ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ప్రేక్షకులు కూడా థియేటర్లకు వెళ్లి చూడాలనుకుంటున్నారు. చాలామంది చూస్తున్నారు. అయితే ఏకంగా మొదటి రోజే ఇండస్ట్రీ హిట్ కన్నప్ప అంటూ పోస్టర్ రిలీజ్ చేయడంతో ఒక్క రోజులోనే ఇండస్ట్రీ హిట్ స్టేటస్ సాధించిన ఘనత ఈ సినిమాకే దక్కుతుంది అంటూ సోషల్ మీడియాలో కొందరు ట్రోల్ చేస్తున్నారు. ఇండస్ట్రీలో అప్పటివరకు ఉన్న హిట్ సినిమా రికార్డులను ఈ సినిమా తిరగరాసి అత్యధిక కలెక్షన్లు రాబడితే దాన్ని ఇండస్ట్రీ హిట్ అని అభివర్ణిస్తారు. కానీ మంచు విష్ణు సినిమా టీం ఏమని ఆలోచించిందో తెలియదు, కానీ ఏకంగా రెండవ రోజు ఇలా రికార్డు స్థాయిలో ఇండస్ట్రీ హిట్ పోస్టర్ రిలీజ్ చేయడం చర్చకు తావిస్తోంది.


Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED. RNI NO : TGTEL/25/A0100** Email: netisakshinews@gmail.com. Phone No: **9119949944, 966605221**

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
29 జూన్ 2025


# జూరాలపై మరో కొత్త నిర్మాణం- మంత్రి కీలక ప్రకటన

**జూరాల వద్ద అదనంగా మరో బ్రిడ్జి నిర్మిస్తాము అని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటన**



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** జూరాల వద్ద అదనంగా మరో బ్రిడ్జి నిర్మిస్తాము అని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. జూరాల ప్రాజెక్టుకు సంబంధించి పలు గేట్ల మరమ్మతులు జరగకపోవడం, అవి పని చేయకపోవడం తో ప్రమాదంలో జూరాల అని పెద్ద ఎత్తున మీడియాలో కథనాలు రావడం, ప్రతిపక్ష పార్టీ మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు ప్రభుత్వ తీరుపై విమర్శలు చేయడంతో.. రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీహరి శనివారం ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పలు ప్రాజెక్టులను సందర్శించారు. ముందుగా గద్వాలకు చేరుకున్న మంత్రులు ర్యాలంపాడు రిజర్వాయర్ సామర్థ్యాన్ని నాలుగు టీఎంసీలకు పెంచేందుకు చర్యలు చేపడతామని చెప్పారు. జూరాల ప్రాజెక్టు మీదుగా పెద్ద ఎత్తున వాహనాల రాకపోకలు జరుగుతున్న కారణంగా బ్రిడ్జికి ముప్పు వాటిలో ప్రమాదం ఉంది. ఆ ప్రమాదం జరగకుండా ఉండేందుకు వీలుగా అదనంగా ఒక బ్రిడ్జి నిర్మించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో చర్యలు చేపడతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇందుకోసం రూ. 100 కోట్లు మంజూరు చేస్తున్నట్లు మంత్రి జూరాల సందర్శన సందర్భంగా ప్రకటించారు. ఈ బ్రిడ్జి నిర్మాణం జరిగితే వాహనాల రాకపోకలన్ని ఆ బ్రిడ్జి మీద గా జరగనున్నాయి. మంత్రుల వెంట రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ చిన్నారెడ్డి, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, మెగా రెడ్డి, పరిణికా రెడ్డి, విజయుడు, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, మాజీ జడ్పీ చైర్పర్సన్ సరిత తిరుపతయ్య, కలెక్టర్ సంతోష్ కుమార్ తదితరులు ఉన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన భీంరెడ్డి



**నేటి సాక్షి పాలేరు, జూన్ 28 :** వివిధ చికిత్సల అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్)కి దరఖాస్తు చేసుకున్న వారికి మంజూరైన చెక్కులను కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో శనివారం క్యాంప్ కార్యాలయం ఇంచార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు.. పాలేరు శాసన సభ్యులు, రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సిఫారసు మేరకు మంజూరైన 79 చెక్కులకు గాను రూ. 25,00000/-(లక్షలు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. "అత్యవసర ఆరోగ్య సమస్యలున్న వారికి అపన్న హస్తంగా ముఖ్యమంత్రి సహాయ నిధి ఉపయోగ పడుతుంది. సీఎంఆర్ఎఫ్ బాధితులకు భరోసా కలిగిస్తున్నది అని అన్నారు". తమకు సీఎంఆర్ఎఫ్ నిధులు రావడానికి సహకరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ ఏర్రబోలు సూర్యనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్ట్ లు బొంగ నాయక్, మొక్క ఉపేందర్, జీళ్ళచేరువు గుడి చైర్మన్ సత్యనారాయణ, నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, మాదాసు ఉపేందర్ రావు, మాజీ మార్కెట్ చైర్మన్ వడిత్య సేట్రం, మాజీ ఎంపిపి జూకురి గోపాలరావు, నాయకులు కేశవరెడ్డి, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, బజ్జురి వెంకట్రెడ్డి, చాట్ల పరుశురాం, కంచర్ల జీవన్ రెడ్డి, బిష్మ చారి, వీరభద్రం, చిలకబత్తిని రామారావు, రామిరెడ్డి, పేంద్ర అంజయ్య, ఐతగాని నాగేశ్వరరావు, ఇంటూరి పుల్లయ్య, చందర్,అర్వపల్లి మల్లికార్జున్, పిట్ట సత్యనారాయణ రెడ్డి, మీరా సాహెబ్, యూత్ విభాగం బెల్లంకొండ శరత్ గౌడ్, కొండ మహిపాల్, మొహమ్మద్ రఫీ, వడిత్య కుమార్ నాయక్, వడిత్య సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 20 లక్షల విలువైన ఎర్రచందనం దుంగలు స్వాధీనం

- **ఒకరు అరెస్టు**
- **రవాణాకు ఉపయోగించిన కారు స్వాధీనం**
- **రంగంపేట వద్ద సంఘటన**



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :**తిరుపతి జిల్లా రంగంపేట మార్గంలో అక్రమ రవాణా చేస్తున్న 24 ఎర్రచందనం దుంగలతో పాటు, వాటిని తరలిస్తున్న కారును స్వాధీనం చేసుకుని, ఒకరిని టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఆర్ఎస్ఏ ఎస్టీఎఫ్ హెడ్ శ్రీ ఎల్. సుబ్బారాయుడు గారి ప్రత్యేక కార్యాచరణతో టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీ పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో డిఎస్పీ జి. బాలిరెడ్డి మార్గానిర్దేశకత్వంలో ఆర్ ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ ఎస్ ఐ లింగాధర్ టీమ్ శుక్రవారం నుంచి భాకరాపేట సెక్షన్ నాగపట్ల బీటు పరిధిలో కూంబింగ్ చేపట్టారు. శనివారం తెల్లవారుజామున రంగంపేట - శ్రీనివాస మంగాపురం రోడ్డులో వాహనాలు తనిఖీ చేస్తుండగా వేగంగా వచ్చిన ఒక కారు పోలీసులను చూసి కారు ఆపి ఒక వ్యక్తి దిగి పారి పోతుండగా అతనిని చుట్టుముట్టి అరెస్టు చేశారు. అతనిని తమిళనాడుకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. కారులో 24ఎర్రచందనం దుంగలు ఉండగా వాటిని స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ. 20 లక్షల విలువ ఉంటుందని అంచనా వేశారు. దుంగలు సహా అరెస్టు అయిన వ్యక్తిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. డీఎస్పీ శ్రీనివాస రెడ్డి అతనిని విచారించగా, ఎస్ ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# దొడ్డ మోహన్ రావు జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకం




**మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి**

**నేటి సాక్షి, నర్సంపేట,జూన్ 28:** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామంలో నిర్వహించిన దాత ,పారిశ్రామికవేత్త దొడ్డ మోహన్ రావు సంతాపసభ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి. దొడ్డ మోహన్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట ప్రాంత ప్రజలు గర్వపడేలా గొప్ప దాతగా, పారిశ్రామికవేత్తగా ఎదిగిన దొడ్డ మోహన్ రావు జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకం తను పుట్టి పెరిగిన గ్రామా, ప్రాంతా ప్రజల ఆకాంక్షమేరకు ఎన్నో సేవా అభివృద్ధి కార్యక్రమాలలో దాతగా పాల్గొన్నారు. ఆధ్యాత్మిక, భక్తి భావాన్ని కలిగించే గొప్ప ఆలయాలను శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం,శ్రీ రామ లింగేశ్వర ఆలయలను నిర్మించి శాశ్వతంగా ఈ ప్రాంత ప్రజల మదిలో స్థిరస్థాయిగా నిలిచిపోతారు. నియోజకవర్గ ప్రజల వైద్య సేవలకోసం నిర్మించిన మెడికల్ కళాశాలకు 20 ఎకరాల స్థలాన్ని దాతగా అందించినందుకు వారికి నా కృతజ్ఞతలు తెలియ జేస్తున్నాను నేను శాసనసభ్యుడి గా నియోజకవర్గంలో చేస్తున్నా అభివృద్ధి కార్యక్రమాలలో దాతగా పాల్గొన్నారు ఈ గ్రామంలోని చెరువులను మిషన్ కాకతీయ కార్యక్రమంలో భాగంగా దత్తాత తీసుకొని అభివృద్ధి చేశారు. ఎందరో పేద విద్యార్థుల చదువుల కోసం ఆర్థిక సహాయం అందించారు, కరోనాతో చనిపోయిన పేద కుటుంబ లను ఆదుకున్నారు. దాతగా మోహన్ రావు ఈ ప్రాంత ప్రజలకు చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిఉ ంటాయి. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఇంచార్జి, మాజీ మున్సిపల్ చైర్మ పర్సన్ ,మాజీ జడ్పీటీసీ, కౌన్సిలర్ మాజీ ఎంపిటిసిలు,మాజీ సర్పంచ్ లు, సొసైటీ డైరెక్టర్ లు,వివిధ గ్రామాల ప్రజలు, అన్ని సంఘాల రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మంత్రిలకు స్వాగతం పలికిన...

**జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య**



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** గద్వాల నియోజకవర్గం ప్రియదర్శిని జూరాల ప్రాజెక్ట్ పర్యటన సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర సాగునీటి మరియు పౌరసరఫర శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పశు సంవర్దక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి లకు జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పుష్పగుచ్ఛాం ఇచ్చి స్వాగతం పలికారు. మాజీ ఎఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, సరితా తిరుపతయ్య హెలిప్యాడ్ దగ్గరకు చేరుకొన్నారు. జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్, ఎస్పీ టి శ్రీనివాస్, ఈ ఎస్సీ అధికారులు.

# రేషన్ షాపులను తనిఖీ



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్ యువత సొసైటీ మరియు అర్బన్ కాలనీ లోగల రేషన్ షాపులను శనివారం తనిఖీ చేసిన జిల్లా పౌరసరాఫరాల అధికారి DTCS ఉమాపతి మరియు AM. రేషన్ షాపులలో మిగిలి ఉన్న బియ్యాన్ని త్వరగా పంపిణీ చేయాలని, మరియు రేషన్ తీసుకుంటున్న వారిని రేషన్ డీలర్లు అందుబాటులో ఉండి బియ్యాన్ని సక్రమంగా పోస్తున్నారా లేదా అని తెలుసుకున్నారు, సరైన సమయంలోనే పోయడం జరుగుతుందని కార్డుదారులు తెలిపారని, సంబంధిత రేషన్ డీలర్లు ఎలాంటి అక్రమాలకు పాల్పడడం లేదని, మూడు నెలలకు సంబంధించిన సన్న బియ్యాన్ని సంబంధిత రేషన్ డీలర్లు అందుబాటులో ఉ ండి పంపిణీ చేస్తున్నారని తెలిపారు.

# నూతన కార్యవర్గం ఏర్పాటు

**అధ్యక్షులుగా గువ్వలపల్లి కొండన్న**



**నేటి సాక్షి, నారాయణపేట, జూన్ 28 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో భగత్ సింగ్ ఆటో యూనియన్ నూతన కమిటీ ఏకగ్రీవంగా శనివారం రోజు ఎన్నుకున్నారు. ఉప అధ్యక్షుడు రాము.నూతన కమిటీ గౌరవ అధ్యక్షులు ఎంఏ మసూద్. గౌరవ సలహాదారులుగా టప్ప కృష్ణయ్య. నీరటి ఉసేనప్ప. వి గోవర్ధన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికైన అధ్యక్షుడు గువ్వలపల్లి కొండన్న ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను అందరి సహకారంతో ప్రభుత్వ అధికారులతో రాజకీయ పార్టీలకు అతీతంగా కలిసి ఉండి సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాలు ఆటో డ్రైవర్లకు అందేలా మా శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. అలాగే ఆటో డ్రైవర్లకు సంవత్సరం కి 12 వేల రూపాయలను నగదు తో పాటు జీవిత బీమా సౌకర్యం కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్ సీనియర్ డ్రైవర్లు నీరటి అశోక్. కావాలి రాజు. పూజారి శ్రీరామ్. రఫీ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల కార్డెన్ సెర్చ్



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి జూన్ 28 :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని సుభాష్ కాలనీ తైబా నగర్ అశోక్ కాలనీ రైల్వే స్టేషన్ ఏరియాలలో ఉదయం పోలీసుల ఆధ్వర్యంలో కార్డెన్ సర్చ్ నిర్వహించారు సరైన పత్రాలు లేని ద్విచక్ర వాహనాలు ఆటోలను మహారాష్ట్రకు చెందిన దేశి దారు మద్యం బాటాలను స్వాధీనం చేసుకొన్నారు పోలీసులు మాట్లాడు తూ ఏరియాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కొత్త వ్యక్తులు కనపడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని వార్డు ప్రజలకు వారు సూచించారు యువత మత్తు పదార్థాలకు బానిస కా వద్దన్నారు చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పదని పోలీసులు పలు సూచనలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ డిఎస్పి రామానుజం పట్టణ సీఐ ప్రేమ్ కుమార్ రూరల్ సీఐ శ్రీనివాస్ ఎస్సైలు సుధాకర్ సురేష్ సందీప్ సాగర్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపూరావు

## జిల్లా కలెక్టర్ కు టీడబ్ల్యూజేఎఫ్ నేతల వినతి



**నేటి సాక్షి-కరీంనగర్:** జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ వెంటనే ఇళ్ల స్థలాలు మంజూరు చేసి అందించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపూరావు జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కి టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యం లో వినతిపత్రం అందజేశారు. అనంతరం బాపురావు మాట్లాడారు. జిల్లాలో జర్నలిస్టుల పరిస్థితులు దారుణంగా మారాయని, అనేక ఓడిదుడుకుల మధ్య వృత్తిబాధ్యతలు నిర్వహిస్తున్నారని, చాలీచాలని వేతనాలతో బతుకులీడుస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్నారన్నారని తెలిపారు. అద్దె ఇండ్లలో ఉంటూ దుర్భర జీవితాలు గడుపుతున్న జర్నలిస్టులు చాలామంది ఉన్నారని, జర్నలిస్టుల దయనీయ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని వెంటనే అర్హులైన జర్నలిస్టు లందరికీ నివేషణ స్థలాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కరీంనగర్ జిల్లా కేంద్రం తో పాటు హుజురాబాద్ లో జర్నలిస్టులకు ఇచ్చిన ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించి వెంటనే వారికి నిర్మాణ అనుమతి ఇవ్వాలని ఈ సందర్భం గా కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు గాదె కరుణాకర్ రావు, ఉపాధ్యక్షులు నల్లగొండ సత్తయ్య, సిహెచ్ వెంకట్ రాజు, అతికం రాజశేఖర్, జిల్లా నాయకులు ఆర్ శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ ప్రారంభం

## రైతుల ఆర్థికాభివృద్ధికి కాంగ్రెస్ ముందడుగు: కృష్ణ నాయక్,వైస్ చైర్మన్ సిహెచ్. యాదయ్య




**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని సరస్వతిగూడా గ్రామంలో మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రముఖులు ప్రారంభించారు. ఇందులో మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్,వైస్ చైర్మన్ సిహెచ్. యాదయ్య, టి పి సి సి. ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి, మాజీ జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మరియు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ:- దేశంలో ఆయిల్ పామ్ సాగును విస్తరించడంతో వంట నూనెలలో స్వయం సమృద్ధిని సాధించవచ్చు. రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ఇది ఒక గొప్ప అడుగు అని తెలిపారు. కార్యక్రమం లక్ష్యాలు: ఆయిల్ పామ్ సాగు విస్తరణ, దేశీయంగా వంట నూనె ఉత్పత్తిలో స్వయం సమృద్ధి, రైతులకు ఆదాయవృద్ధి, పర్యావరణ పరిరక్షణతో కూడిన సాగు. చేపట్టిన చర్యలు: ఆయిల్ పామ్ మొక్కల నాట్లు, ప్రాసెసింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు,రైతులకు శిక్షణ, అవగాహన కార్యక్రమాలు, అవసరమైన సబ్సిడీలు, మద్దతు నిధులు అందజేత. ఈ కార్యక్రమం ద్వారా మహేశ్వరం నియోజకవర్గం రైతులకు ఆర్థికంగా నూతన దిశను చూపుతుందని నేతలు తెలిపారు.

# సునీల్ రావు రాజకీయ జీవితమే వెన్నుపోట్లమయం

- **ఎంఐఎంను విమర్శించేందుకే బీజేపీ అతన్ని వాడుకుంటున్నది**
- **ఎంఐఎం నగర సీనియర్ నేత అన్నేమల్ల సురేష్ హెచ్చరిక**



**నేటి సాక్షి, కరీంనగర్:** మాజీ మేయర్ సునీల్ రావు రాజకీయ జీవితం వెన్నుపోట్లమయమని, ఎంఐఎం పార్టీని విమర్శించినంతమాత్రాన బీజేపీ సునీల్ రావును మేయర్ చేయదని ఎంఐఎం నగర సీనియర్ నాయకుడు అన్నేమల్ల సురేష్ ఆరోపించారు. శనివారం ఎంఐఎం పార్టీ జిల్లా కార్యాలయంలో సురేష్ మాట్లాడారు. సునీల్‌రావు ఘన చరిత్ర యావత్తు రాజకీయ పార్టీల అగ్రనాయకులకు పూర్తిస్థాయిలో తెలుసని, కేవలం ఎంఐఎంను విమర్శించడానికి మాత్రమే బీజేపీ ఆయనను వాడుకుంటుందన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ల డీలిమిటేషన్ ప్రక్రియలో ఎంఐఎం అభ్యంతరాలను తెలిపింది తప్ప, ఎక్కడా తమ పార్టీకి అనుకూలంగా డివిజన్లు డిలీమిటేషన్ కాలేదన్నారు. ప్రజల దృష్టిని మరల్చేందుకు బీజేపీ సునీల్ రావుతో కుట్రలు చేయిస్తున్నదని విమర్శించారు. అధికారమే పరమావధిగా చరిత్ర తెలుసుకోకుండా సునీల్ రావు ఎంఐఎంను విమర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌లో ఎమ్మెస్సార్ ను మొదలుకొని బీఆర్ఎస్ లో వినోద్ కుమార్, గంగుల కమలాకర్‌ను వెన్నుపోటు పొడిచి, ఇప్పుడు బండి సంజయ్ ను సైతం సునీల్ రావు చీట్ చేస్తున్నారని విమర్శించారు. మేయర్ పర్సనల్ ట్యాక్స్ పేరిట కలెక్షన్ బాయ్స్ లను పెట్టుకుని, ఏ అపార్ట్‌మెంట్‌లో ఎన్ని దండుకున్నావో, ఏ డాక్టర్ల దగ్గర ఎన్ని వసూళ్లు చేశావో నిరూపించాలా? అని ప్రశ్నించారు. నీ రాజకీయ స్వార్థానికి నిత్యం పదవుల కోసం పాకులాడే నువ్వు.. మొన్న కాంగ్రెస్, నిన్న బీఆర్ఎస్, నేడు బీజేపీలో చేరి ఎంఐఎంను విమర్శిస్తే పుట్టగతులు ఉండవని హెచ్చరించారు.

# యువత రాజకీయాల్లోకి రావాలి

జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ



**నేటి సాక్షి,మంచిర్యాల జిల్లా :** తీన్మార్ మల్లన్న టీం బెల్లంపల్లి నియోజకవర్గం ఇంచార్జి రాంటెంకి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి ఉపాధ్యక్షులు పులుగం రాజేందర్ అధ్యక్షతన తీన్మార్ మల్లన్న టీం ముఖ్య సభ్యుల సమావేశం శనివారం బెల్లంపల్లి పట్టణ కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశానికి జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ పాల్గొని టీం భవిష్యత్ కార్యాచరణ ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ..స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తీన్మార్ మల్లన్న ఆశించిన బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యంగా టీం సభ్యులు పనిచేయాలని,రానున్న ఎన్నికల్లో బహుజనుల గెలుపే లక్ష్యంగా టీం సభ్యులు పనిచేయాలని కోరారు. అగ్రవర్ణాల నాయకులను ఓడగొట్టి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సత్తా చాటాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వివిధ గ్రామ పంచాయతీల్లో ఉన్న ప్రధాన సమస్యలపైన ప్రశ్నిస్తూ సమస్యల పరిష్కారం దిశగా పనిచేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలను కుంటున్న అభ్యర్థుల వివరాలు సేకరించి, పార్టీలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారం దిశగా పని చేయాలను కుంటున్న వ్యక్తులకు మద్దతు తెలిపి వారి గెలుపుకై పనిచేయాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో యువత పోటీ చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో నూతన రాజకీయాలకు జీవం పోయాలని, అన్ని రంగాల్లో బహుజనులు అభివృద్ధి చెందాలని ఆశించారు. అనంతరం టీం సభ్యులకు నియామక పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దీపక్,కార్యదర్శి శివతేజ, కాసిపేట మండల అధ్యక్షులు వేల్పుల కిరణ్, తాండూర్ అధ్యక్షులు వాసాల అనిల్, నెన్నెల అధ్యక్షులు తాళ్ల మహేష్, చంద్ర శేఖర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలను ఆకస్మిక తనిఖీ



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని జ్యోతి, సంస్కృతి లిటిల్ రాకెట్ పాఠశాలలను మండల విద్యాధికారి బాలు నాయక్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో నోటీసు బోర్డుపై ఏర్పాటు చేసిన ఫీజుల వివరాలు, బస్సుల ఫిట్నెస్ వివరాలు, పాఠశాల గుర్తింపు కాపీలను పరిశీలించి, అన్ని ప్రైవేటు పాఠశాలలు తప్పకుండా నోటీస్ బోర్డ్ లో ఫీజు ల వివరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలో ఏ ప్రైవేట్ పాఠశాలలోనైనా పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్స్ అమ్మితే, విద్యార్థులు, తల్లిదండ్రులు ఎంఈఓ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తే, తప్పకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు.

# ఆత్మహత్యలు వద్దు.

## ధైర్యంగా బతకడం ముద్దు -పాల్వాయి హరీష్ బాబు



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి జూన్ 28 :** పెంచికల్పేట్. మండలంలోని అగర్ గూడ గ్రామానికి చెందిన తుమ్మిడ రాజశేఖర్ నాలుగు రోజుల క్రితం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆత్మహత్యకు ఉసిగొల్పిన వ్యక్తిని ఇదివరకే పోలీసు వారు రిమాండ్ చేయడం జరిగింది. ఈ ఈరోజు వారి తల్లిగారు తుమ్మిడ లక్ష్మీ గారిని పరామర్శించి లక్ష రూపాయల చెక్కును అందించిన సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఆత్మహత్యలకు పాల్పడవద్దని, బంగారు భవిష్యత్తును నాశనం చేసుకొని తల్లిదండ్రులకు గర్భశోకాన్ని మిగిల్చడం సరికాదని హితవు పలికారు. అలాగే పారాక్విట్ అనే గడ్డి మందు విరివిగా దుకాణాల్లో దొరుకుతుందని, ఆ గడ్డి మందు తాగితే నూటికి నూరు శాతం మంది చనిపోతున్నారనే విషయాన్ని అసెంబ్లీలో తాను ప్రస్తావించానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ గడ్డి మందును బ్యాన్ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు భాజపా మండల అధ్యక్షులు కుకిడే రాజేశ్వర్ , ఘనపురం నగేష్, బోయిరే నాన్నయ్య, పల్లెం పురుషోత్తం, కుకిడే వెంకన్న, పాలె సంతోష్, పాగిడి అనంత రావు, కాంతా రావు, సిరిపురం భీమయ్య వగాడి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# తేలు కాటుతో బాలిక మృతి

## ఆర్ఎంపి వైద్యం వికటించడంతోనే మృతి చెందిందని తల్లిదండ్రుల ఆవేదన



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్) :** చందుర్తి మండలంలోని కిష్టంపేట గ్రామంలో వైద్యం విఫలమై ఓ ఎనిమిదేళ్ల బాలిక మృతిచెందిన ఘటన తీవ్ర విషాదాన్ని కలిగించింది. గ్రామానికి చెందిన కుదూరిక మహళ (8) అనే చిన్నారి ఈ నెల 19న తేలు కాటుకు గురైనట్టు ఆమె తల్లిదండ్రులు తెలిపారు. బాలిక ఆరోగ్య పరిస్థితి విషమంగా మారడంతో తల్లిదండ్రులు ఆర్.ఎం.పీ డాక్టర్ సంజీవ్‌ను ఫోన్ ద్వారా సంప్రదించగా, డాక్టర్ సంజీవ్ వెంటనే వచ్చి బాలికకు రెండు కాళ్లలో రెండు ఇంజెక్షన్లు వేశారు. "ఏమీ కాదు, త్వరలో నయం అవుతుంది" అంటూ ఇంటికి వెళ్లిపోయినట్టు కుటుంబసభ్యులు పేర్కొన్నారు. అయితే, మరుసటి రోజు ఉదయం మహళ అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో, సంజీవ్ సూచన మేరకు ఆమెను వేములవాడలోని ఓ పిల్లల ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరిస్థితిని గమనించి, నాడీ వ్యవస్థ బలహీనమైందని గుర్తించారు. వెంటనే మెరుగైన వైద్యం కోసం కరీంనగర్‌లోని ప్రతిమ ఆసుపత్రికి తరలించారు. ప్రతిమ ఆసుపత్రిలో మహళను వెంటిలేటర్ పై ఉంచి చికిత్స అందించినప్పటికీ, ఆరోగ్యం క్షీణించి శనివారం ఉదయం మృతి చెందినట్టు బంధువులు తెలిపారు. ఈ ఘటనపై జిల్లా అడిషనల్ ఎస్పీ చంద్రయ్య వేములవాడ లో బాలిక మృతదేహాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. అయన వెంట సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రమేష్ ఉన్నారు. డాక్టర్ నిర్లక్ష్యమే బాలిక మృతికి కారణమా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# గోవును జాతీయ జంతువుగా గుర్తించాలి

## గోంగుపల్లిశ్రీపాల్ బజరంగ్ దళ్ చేవెళ్ల



**నేటి సాక్షి ప్రతినిధి,చేవెళ్ల(చిక్కిరి శ్రీకాంత్):** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గ చేవెళ్ల విశ్వస్య మాతరః సర్వసుఖప్రదఃలిగోమాత సకల దేవతా స్వరూపం. ఒక గోవును పూజించనంతమాత్రాన ముక్కోటి దేవతలను పూజించి నంతా ఫలితము వస్తుంది యజ్ఞ యాగాదులు. దేవీ దేవత ప్రతిష్ఠలు చేసినప్పుడు ముందుగా గోవుపూజ చేసి ప్రారంభించుతాం . పంచ గవ్యాధి వాసానికి. గోవు పాలు. గోవు పెరుగు. గోవుమూత్రము. గోవుపేడ. గోవునెయ్యి వాడుతాము. భగవద్బం ధువులందరికీ తీర్థముగా ఇస్తాము. మన హిందూ బంధువులము అందరము కలిసి గోవులు కళేబరములకు గురికాకుండా గోవులను రక్షించుకుందాం. గోవులను కాపాడుకుందాం. గోశాలలు నిర్మిద్దాం. సకల దేవత అనుగ్రహం పొందుదాం. సీ,,గోమాత ముఖమును- పావనమని యెంచి, పూజలో నరించిన- పుణ్యమబ్బు, పూమాల వేసి- పూజించనంతనే, ముక్కోటి దేవుళ్ళు- ముందు నిలుచు, పాదములకు గంధ- పరిమళాలొ సగిన, వం- ములందించును- వాంఛ ధీర, నుదుట కుంకుమ- పస్పునొనరంగ దిద్దిన, సిరులను కురిజించు- శీఘ్రముగాను, తే,,అతివళ్ళందరి కారాధ్య- మవనీయందు, అట్టి గోమాత వర్ణించు- టలవి గాదు, ప్రేమతో సేవ చేసిన- పీడలలొదులు, భక్తితో పూజ చేసిన- ముక్తి కలుగు, జై గోమాత జై జై గోమాత.

# టిజిఎస్పిసిడిఎల్ సీఎండీ ని కలిసిన బీజేపీ కార్పొరేటర్లు

## సమస్యల పరిష్కారానికి వినతిపత్రం



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** :బీజేపీ కార్పొరేటర్లు శ్రవణ్,ఆకుల శ్రీవాణి,మహేందర్ టి జి ఎస్ పి సి డి ఎల్ సిఎండి ముషరాఫ్ ఫరూకి ని కలిసి పలు ప్రజాసంబంధిత సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలులో అనేక మంది లబ్ధిదారులకు పథకాలు అందడంలేదని తెలిపారు. ముఖ్యంగా సిజిజి సాఫ్ట్వేర్ లోపాలు,శాఖల్లో టెక్నికల్ ఇష్యూస్ కారణంగా ఈ సమస్యలు ఎదురవుతున్నాయని వివరించారు. అలాగే,3 ఫేస్ కన్వర్షన్ పనులు, కొత్త విద్యుత్ దండల (కరెంటు పోల్స్) ఏర్పాటు కోసం తక్షణమే నిధులు విడుదల చేయాలనీ వారు డిమాండ్ చేశారు. జిహెచ్ఎంసి మరియు టి జి ఎస్ పి సి డి ఎల్ మధ్య సమన్వయ లోపం కారణంగా చెట్ల కొమ్మలు కత్తిరించిన తర్వాత గ్రీన్ వేస్ట్ తొలగించకుండా పడేయబడు తున్నదనీ, ఈ సమస్యను కూడా పరిష్కరించాలని కోరారు. ఇంకా, ట్రాన్స్ఫార్మర్లకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాల్సిన బాధ్యత టి జి ఎస్ పి సి డి ఎల్ స్వీకరించాలని స్పష్టంగా తెలిపారు. కార్పొరేటర్ల వినతులను సానుకూలంగా స్వీకరించిన సిఎండి ముషరాఫ్ ఫరూకి, తక్షణమే ప్రత్యేక అధికారిని ద్వారా నివేదిక తెప్పించి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# కాంగ్రెస్ పార్టీ తీర్థం పూచ్చుకున్న అంజన్ గౌడ్



## కాంగ్రెస్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

**నేటి సాక్షి కోదాడ ప్రతినిధి:** TUWJ H 143 (టీయూడబ్ల్యూజే) యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ ఇటీవల తన పదవులకు రాజీనామా చేసిన విషయం విధితమే. అంజన్ గౌడ్ శనివారం కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. అంజన్ గౌడ్ తో పాటు పుట్టా వెంకటేష్, సురేష్ నాయక్, గుండు మధు లను కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. జర్నలిస్టుల యూనియన్ నాయకుడిగా గత కొన్ని సంవత్సరాలుగా జిల్లా వ్యాప్తంగా నియోజకవర్గ వ్యాప్తంగా అంజన్ గౌడ్ విశేషమైన సేవలను అందించారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అంజి పార్టీలో చేరడం పార్టీ బలోపేతానికి ద్రోహద పడుతుందన్నారు. కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలను ప్రభావితం చేయగలిగే వ్యక్తి అంజన్ గౌడ్ అని కొనియాడారు. గత కొన్ని ఏండ్లుగా అంజన్ గౌడ్ ను చూస్తున్నానని జర్నలిస్టు యూనియన్ నాయకుడిగా జర్నలిస్టులను ఏకతాటిపై నడిపి వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేశారని తెలిపారు. పార్టీకి వారి అవసరం తప్పనిసరని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం అంజన్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎంఎల్ఏ ఎన్.పద్మావతి రెడ్డి చేస్తున్న అభివృద్ధి ఎనలేనిదని కొని యాడారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు నిర్విరామంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ కార్పొరేషన్ వైస్ చైర్మన్ ఎంఏ. జబ్బార్,గౌడ సంఘం రాష్ట్ర నాయకులు కేఎల్ఎన్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, దేగ కొండయ్య, కాటంరెడ్డి ప్రసాద్ రెడ్డి, సాధినేని అప్పారావు,పంది తిరపయ్య, సిరికొండ శ్రీనివాస్, తంగెళ్ళపల్లి లక్ష్మణ్, కాసర్ల సత్యారాజ్, మాతంగి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్లు రద్దు చేయాలని జులై 9న దేశవ్యాప్త సమ్మె

## సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి ఓబులు




**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి భక్త కుమార్ :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం ఏళ్ల తరబడిగా కార్మిక వర్గం సాధించుకున్న కార్మిక చట్టాలను హక్కులను కాలరాస్తూ,రద్దు చేస్తూ తెచ్చిన లేబర్ కోడ్ల ను రద్దు చేయాలని జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మె ను జయప్రదం చేయాలని జిల్లాలోని కార్మిక వర్గ శ్రేణులకు వ్యవసాయ కూలీలకు రైతాంగానికి సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి ఓబులు పిలుపునిచ్చారు శనివారం స్థానిక సీఐటీయూ కార్యాలయం లో కౌలు రైతు సంగం నాయకులు రమేష్ బాబు రైతు సంగం జిల్లా కార్యదర్శి యస్. రామచంద్ర, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సి హెచ్ చంద్రశేఖర్ అధ్యక్ష వర్గం లో జరిగిన జిల్లా విస్తృత స్థాయి సదస్సు లో ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాల మధ్య యుద్ధలను ప్రోత్సహించి, ఆయుధాలు అమ్ముతూ అమెరికా తన సామ్రాజ్యవాదం విస్తరించడానికి దేశాల మీద విచ్చల విడిగా సుంకాలు విధిస్తూ దోపిడీ చేస్తున్న ట్రంపు యొక్క మెప్పు కోసమే ఈ దేశంలో మోడీ కార్మిక వర్గం మీద భారాలు వేస్తూ లేబర్ కోడ్లు తెస్తూ వ్యవసాయ నల్ల చట్టాలు అమలు చేస్తూ పర్మినెంట్ ఉద్యోగాలను రద్దు చేస్తూ ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ విశాఖ ఉక్కు లాంటి సంస్థలో కార్మికులను తొలగించి ప్రైవేటీకరణ చేయడానికి పూనుకుంటే రాష్ట్రంలో టిడిపి జనసేన వైసీపీలో నోరు మెదపకపోవడం దారుణమన్నారు. రాష్ట్రం ఆర్థిక పరిస్థితి బాగా లేకుంటే సంపద సృష్టించడానికి పరిశ్రమలు వ్యవసాయం ఆధారంగ ఆర్థిక సంపద పెంచాలని అన్నారు. పారిశ్రామిక ప్రాంతాల్లో కొత్త రంగాలకు విస్తరించి కార్మిక వర్గ విస్తరణ కు కృషి పెట్టుబడి దారులకు తీవ్ర ప్రతి ఘటన చేయాలన్నారు వ్యవసాయ రంగం రాష్ట్ర కార్యదర్శి పి శ్రీనివాసులు మాట్లాడుతూ కార్మికుల పనిగంటలు పెంచి జీతం పెంచక పోవడం దారుణమన్నారు రాష్ట్రం లో లేబర్ కోడ్లు రద్దు చేస్తామనకుండా క్యాబినెట్ మీటింగ్ లో 8 గంటలు పని 12 గంటలు పెంచి మహిళకు రాత్రి డ్యూటీ లు వేయడం అంటే కట్టు బానిసలుగా మార్చడమే నని, విజన్ 2047 భూటకమని తెలిపారు. కార్మికుల చట్టాల రక్షణకి జరుగుతున్న దేశ వ్యాప్త సమ్మె లో ప్రతి ఒకరు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జూలై 9 సమ్మె కు విస్తృత కరపత్ర ప్రచారం బైక్ ర్యాలీ గేట్ మీటింగులు పెట్టి అన్నమయ్య జిల్లా కార్మికులు ఐక్య పోరాటాలు చేసి లేబర్ కోడ్స్ రద్దు కు కదిలి రావాలన్నారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ ఆఫీస్ బేరర్స్ రవికుమార్, భాగ్యలక్ష్మి రాజేశ్వరి, వెంకట్రామయ్య, సురేంద్ర బాబు, శ్రీలక్ష్మి ఓబుళమ్మ, మెహరున్నిసా, రైతు సంఘం బసిరెడ్డి ఈశ్వరయ్య lic నాయకులు అది నారాయణ రెడ్డి, సమగ్రశిక్ష నాయకులు మురళి జిల్లా వ్యాప్త అన్ని రంగాల కార్మికులు పాల్గొన్నారు

# ఏఎస్ఐ పదవీవిరమణ




**నేటిసాక్షి, గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న ఏఎస్ఐ పాటకుల లక్ష్మీనారాయణ జూన్ 30 వ.తేదీ వరకు విధులు నిర్వర్తించి పదవి విరమణ పొందనున్నారు. పోలీస్ శాఖలో 36 సంవత్సరాలు సేవలను అందించారు. మొదటిగా జగిత్యాల జిల్లా రాయికల్ మండల్ పోలీస్ స్టేషన్లో 1990 సంవత్సరంలో జాయిన్ అయ్యారు. గన్నేరువరం పోలీస్ స్టేషన్లో మూడు నర సంవత్సరాలు సేవలందించి మంచి పేరు తెచ్చుకున్నారు.. ముందస్తుగా లక్ష్మీనారాయణ ను శనివారం నాడు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సిపి గౌస్ అలం సన్మానించి జ్ఞాపిక ను అందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మామిడాల సురేందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కార్యకర్తలు కు వైసీపీ తోడుంటుంది



**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి భక్త కుమార్ :** రాయచోటి నియోజకవర్గం లక్కిరెడ్డిపల్లి మండలం అన్నమయ్య జిల్లా కార్యకర్తలు, నాయకులకు వైఎస్ఆర్ సిపి ఎల్లవేళలా తోడుంటుందని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బెయిల్ పై శనివారం విడుదల అయిన లక్కిరెడ్డిపల్లె ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డిని ఆయన నివాసంలో మాజీ ఎమ్మెల్యే మోహన్ రెడ్డి తో కలసి శ్రీకాంత్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, నాయకులు ఎదుర్కొంటున్న ఏ కష్ట నష్టాలలోనూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వారికి ఎల్లవేళలా తోడుంటుందన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

## కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు.



**నేటి సాక్షి, నల్లబెల్లి, జూన్ 28:** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కార్యక్రమంలో భాగంగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాలతో శనివారం మండల కేంద్రంలోని వివిధ వార్డుల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రోసిడింగ్ పత్రాలను అందచేసి వారి నూతన గృహానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి. గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తిని మహేష్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. అర్హులైన ఇల్లు లేని నిరుపేదలందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడమే కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి లక్ష్యం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు ఇస్తారు శేఖర్ గౌడ్. వైనాల అశోక్ . మండల నాయకులు కొమురారెడ్డి. బత్తిని మల్లయ్య. దేగల కృష్ణ. ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా కల్వర్టు



**నేటి సాక్షి, కోటపల్లి :** కోటపల్లి మండలంలోని నక్కలపల్లి కి వెళ్లె దారిలో ఉన్నటువంటి కల్వర్టు వేసవి కాలంలో శిధిలావస్థలో ఉండగా భారీ వాహనాలు నడిచి పూర్తిగా కల్వర్టు కూలిపోగా వాహనాల నడిచేందుకు అందులో మట్టిపోసి నింపారు. ఇప్పుడు వర్షాకాలం కావడంతో ఆ కల్వర్టు లో నింపిన మట్టి భారీ వర్షాలకు కొట్టుకుపోయే ప్రమాదం ఉందని, వాహనాలు కల్వర్టు నుండి వెళ్ళే టప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రయాణికులు వాపోయారు. భారీ వర్షాలు కురిసి ఆ కల్వర్టు లోని మట్టి పూర్తిగా కొట్టుకొని పోతే పూర్తిగా రాకపోకలు స్తంభించి పోతాయని,వర్షాకాలం కావడం వల్ల రైతులు యూరియా బస్తాలు తెచ్చుకోవడానికి ఇబ్బందులు తలెత్తుతాయని అధికారులు స్పందించి కల్వర్టు ను మరమ్మత్తు చేయించాలని కోరారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# పీవీ జయంతి సందర్భంగా నివాళులు

**అర్పించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలో తెలుగుజాతి గర్వకారణమైన స్వర్గీయ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా మహేశ్వరం నియోజక వర్గంలోని ఆర్కేపురం డివిజన్, అల్కాపురిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీవీ నరసింహారావు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. దేశ రాజకీయాల్లో ఆయన చూపిన దూరదృష్టి, సాహసోపేతమైన ఆర్థిక సంస్కరణలను స్మరించుకున్నారు. తెలుగు ప్రజలందరికీ గర్వకారణమైన నేత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్కేపురం డివిజన్‌కు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉత్కృష్ట సేవా పతకం



**నేటి సాక్షి,రామగుండం కమిషనరేట్ :** పోలీస్ శాఖలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు కేంద్ర ప్రభుత్వం అందజేసే ఉత్కృష్ట సేవా పతకానికి రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఎంపికైనారు. 2009 ఐపిఎస్ బ్యాచ్ కి చెందిన సీపీ వివిధ హోదాలలో సుదీర్ఘకాలం వృత్తిపరమైన నైపుణ్యంతో విధులు నిర్వర్తించినందుకు గాను ఉత్కృష్ట సేవా పతకానికి ఎంపికైన రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ను అధికారులు,సిబ్బంది శుభాకాంక్షలు తెలిపినారు.

# నివాళులర్పించిన మాజీ శాసనసభ్యులు



నేటి సాక్షి, నల్లబెల్లి,జూన్ 28: వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం ముడుచెక్కలపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు,మాజీ శాసనసభ్యులు కంభంపాటి లక్ష్మారెడ్డి సోదరుడు కంభంపాటి సుధాకర్ రెడ్డి అనారోగ్యంతో మృతిచెందగా. శనివారం వారి భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గందె శ్రీనివాస్ గుప్తా,ఎంపిటిసి,మాజీ సర్పంచ్,మండల యూత్ నాయకులు,గ్రామ పార్టీ అధ్యక్షులు పార్టీ,నాయకులు పాల్గొన్నారు.

# మహాన్యూస్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి జూన్ 28 :** మహా న్యూస్ కార్యాలయంపై దాడి చేసిన బి ఆర్ ఎస్ గుండాలను కఠినంగా శిక్షించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భోగే ఉపేందర్,మండల కార్యదర్శి రాయుల నరసయ్య,CPI నాయకులు సాగర్ గౌడ్ డిమాండ్ చేశారు ఫోన్ ట్యాపింగ్ లో విస్తు పోయే విషయాలు బయటపెట్టిన మహా న్యూస్. ఫోన్ టాపింగ్ కథనాలను జీర్ణించుకోలేక మహా న్యూస్ పై బిఆర్ఎస్ దాడి చేయడం సిగ్గు చేటు అన్నారు,ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభం పై దాడులు ఆందోళనకరం అని,రాజకీయ పక్షాన ఈ దాడిని ఖండిస్తున్నాం. అని అన్నారు,కలానికి సంకెళ్లు వేయాలనే బిఆర్ఎస్ కుట్ర బహిర్గతం అయిందని,ఈ దాడి బిఆర్ఎస్ నాయకుల ఆగడాలకు నిదర్శనం అని,మహా న్యూస్ కార్యాలయ సిబ్బందిపై దారుణంగా దాడికి పాల్పడిన బిఆర్ఎస్ నాయకులు వెంటనే అరెస్ట్ చేయాలని,పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించేలా మీడియా సంస్థల ఆస్తుల ధ్వంసం చేయడం కరెక్ట్ కాదని,వాస్తవ కథనాలు ప్రచారం చేశారని తట్టుకోలేకనే దాడికి తెగబడ్డ బిఆర్ఎస్ అని అన్నారు,

# పేదలకు ఇళ్ల స్థలాలు మరియు ఇండ్ల పంపిణీ

- కార్మికులకు కనీస వేతనాల అమలు.
- సిపిఐ మండల కార్యదర్శిగా పి.దేవేంద్ర గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మహేశ్వరం కందుకూరు 12వ మండల మహాసభ మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో ఉన్న ఎస్‌విజె కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించబడింది. ఈ మహాసభలో మండల స్థాయి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పి.దేవేంద్ర గౌడ్ మండల కార్యదర్శిగా, డి.బ్రహ్మాచారి మండల సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. అంతేకాకుండా 21 మంది కౌన్సిల్ సభ్యులు,9 మంది కార్యవర్గ సభ్యులు కూడా ఎన్నికయ్యారు. మహాసభలో పలు కీలక తీర్మానాలు చేశారు. ముఖ్యంగా: పేదలకు ఇళ్ల స్థలాలు మరియు ఇండ్ల పంపిణీ, కార్మికులకు కనీస వేతనాల అమలు, నాలుగు లేబర్ కోడ్‌ల రద్దు, తుక్కుగూడలో ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు. ఈ తీర్మానాలను రాబోయే మూడేళ్ల కాలంలో అమలు చేయాలనే సంకల్పంతో నూతన కమిటీ బాధ్యతలు స్వీకరించింది. మహాసభలో తీసుకున్న తీర్మానాలను అమలు చేయడంలో అందరూ భాగస్వాములు కావాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి.దత్తు నాయక్ పిలుపునిచ్చారు. జిల్లా నాయకత్వం అందించిన సహకారానికి మహాసభ తరపున అభినందనలు తెలిపారు.




# గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ కమిటీలు

**కల్వకోల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కమిటీలు**



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కల్వకోల్ గ్రామంలో. ఇంచార్జి కిచ్చన్న గారి లక్ష్మా రెడ్డి ఆదేశానుసారం గ్రామాలలో మౌలిక సదుపాయాలు వీధి లైట్స్, సీసీ రోడ్స్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వంటి అంశాల మీద గ్రామ నాయకులతో చర్చించడం జరిగింది మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి కిచ్చన్న గారి లక్ష్మా రెడ్డి ఆదేశానుసారం నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి మహేశ్వరం మండలం తూప్రాకుర్దు, కల్వకోల్ గ్రామాలలో క్లస్టర్,కందుకూరు మండల్ కో-ఆర్డినేటర్ యండి అఫ్జల్ బేగ్ మరియు క్లస్టర్ సభ్యులు యస్ రాంరెడ్డి,యండి ఖాజామోనొద్దీన్, ఎన్ కృష్ణా రెడ్డి, అనిల్ సందర్శించి, గ్రామ నాయకులతో కలిసి పార్టీ విధివిధానాలపై, గ్రామ కమిటీ ,బూత్ కమిటీ , ఇందిరమ్మ కమిటీ , మహిళా కాంగ్రెస్ కమిటీ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు కేటాయించిన ఇండ్ల నిర్మాణం పలు వివరాలు, అలాగే గతం లోని స్థానిక ఎన్నికల ఫలితాలు మరియు జరగబోయే స్థానిక ఎన్నికలకు రిజర్వేషన్ ప్రకారం పోటీచేయబోయే అభ్యర్థుల వివరాలు, గ్రామాలలో మౌలిక సదుపాయాలు వీధి లైట్స్, సీసీ రోడ్స్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వంటి అంశాల మీద గ్రామ నాయకులతో చర్చించడం జరిగింది. అలాగే కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై మైనార్టీ నాయకులు మహమ్మద్ గాయస్, మహమ్మద్ ఇలియాజ్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గోల్లూరి రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు యండి ఆదిల్, తిర్మల్ జంగయ్య, కమిటీ సభ్యులు అశోక్,రమేష్, రవికుమార్, బొజ్జ కిష్టయ్య, గోపాల్ రెడ్డి, పోచయ్య, బావయ్య, యాదయ్య, పోలేపల్లి శ్రీనివాస్, పస్లాది హరికృష్ణ, ఇందిరమ్మకమిటీ సభ్యులు, గ్రామ యూత్ కాంగ్రెస్ కమిటీ దామర్లపల్లి రాజు, సాయి కిరణ్, యండి మిస్కిన్ భాష, నేదునూరు పర్వేజ్ మరియు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆలయాలకైనా దారి ఇవ్వాలి-ఎమ్మెల్యే సబితా



**మామిడిపల్లి గ్రామ సరిహద్దుల్లో ప్రభుత్వ భూముల వెతుకులాటలో కాలం వృథా చేస్తున్న రేవంత్ సర్కార్**

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మామిడిపల్లి గ్రామ సరిహద్దుల్లో ఎన్నో సంవత్సరాలుగా రైతులు వ్యవసాయం చేసుకుంటూ, కొందరు తమ భక్తిశ్రద్ధలతో ఆలయాలు నిర్మించుకున్నారు. అయితే తాజాగా హౌసింగ్ బోర్డు అధికారులు ఈ ప్రాంతాల్లో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ, ఆలయాలకు వెళ్లే మార్గాలను కూడా అడ్డుకుంటుండటం తీవ్ర ఆందోళనకు కారణమవుతోంది. గ్రామస్తుల ఆహ్వానం మేరకు నేడు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మామిడిపల్లి ప్రాంతాన్ని పరిశీలించారు. ఆలయాలను సందర్శించి, స్థానికుల సమస్యలను స్వయంగా వినిపించారు. అనంతరం హౌసింగ్ బోర్డు అధికారులతో మాట్లాడిన ఆమె, "ఇది ఏళ్ల తరబడి సాగుచేసే భూములు, ఇక్కడ ప్రజలు స్వంతంగా ఆలయాలు నిర్మించుకున్నారు. కనీసం ఆ ఆలయాలకు వెళ్లేందుకు దారులు నిర్బంధించడం ఎంతవరకు న్యాయసంగతమో ప్రభుత్వమే తేల్చాలి" అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే, తక్షణమే ఆలయాలకు రహదారి అందుబాటులోకి తీసుకురావాలని, గ్రామస్తులను ఇబ్బందులకు గురిచేయకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్శనలో స్థానిక మాజీ కార్పొరేటర్లు సుక్క శివకుమార్, యాతం పవన్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# రైతన్నను ప్రధానిగా చేసిన చరిత్ర కాంగ్రెస్‌కే చెల్లింది!

- పీవీ సేవలు చిరస్మరణీయం
- యువత ఆదర్శంగా తీసుకోవాలి: దేప భాస్కర్ రెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** భారత మాజీ ప్రధాని, ఆర్థిక సంస్కరణల పితామహుడు పాములపర్తి వేంకట నరసింహారావు జయంతిని పురస్కరించుకొని ఆర్కేపురం డివిజన్‌లో అల్కాపురి చౌరస్తాలో పీవీ నరసింహారావు వేడుకల్లో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ:-పీవీ నరసింహారావు ఓ సాధారణ రైతు కుటుంబం నుంచి దేశ ప్రధాని పదవి వరకు ఎదిగిన మహానేత. 1991లో దేశం ఆర్థిక సంక్షోభంలో ఉన్న సమయంలో విప్లవాత్మక ఆర్థిక సంస్కరణలు చేపట్టి దేశ ఆర్థిక వ్యూహాన్ని మలిచారు. ఉమ్మడి మార్కెట్ విధానం, విదేశీ పెట్టుబడులకు దారి తీసిన విధానాలు, విదేశాంగ వ్యవహారాల్లో తెచ్చిన స్పష్టత దేశ అభివృద్ధికి పునాది వేశాయి. తెలంగాణ మట్టికి పుట్టిన పీవీ గారు దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమైనవి. ఆయన లాంటి గొప్ప నాయకుడిని స్మరించుకోవడం ప్రతీ భారతీయుని బాధ్యత. అని అన్నారు. ఈ కార్యక్రమంలో చిలుక ఉపేందర్ రెడ్డి, పున్న గణేష్ నేత,బండి మధుసూదన్ రావు,సురేష్, తలాటి రమేష్, రాజు నాయక్, ధనరాజ్ గౌడ్, యాదవ రెడ్డి, ముప్పిడి లింగస్వామి గౌడ్, పగడాల ఎల్లన్న, రామకృష్ణ గౌడ్, పగడాల శ్రీశైలం, ప్రేమ్ నాయక్, నబి,పెద్దవూర సైదులు, మహమ్మద్, సలీం, సంతోష్, జగన్నాథం, శ్రీనివాస్, సైదారావు, గంటి నరేష్, రఫీ, మహిళా నాయకురాళ్లు లక్ష్మి, రేణుక, మాధవి, మమత, లావణ్య తదితరులు పాల్గొన్నారు. సరూర్నగర్, ఆర్కేపురం, హరిపురి, అల్కాపురి కాలనీల వాసులు, పెద్దలు పాల్గొని పీవీ కి ఘనంగా నివాళులు అర్పించారు.

# జూరాల ప్రాజెక్టును సందర్శించిన భారీ నీటి శాఖ మంత్రి

## ప్రియదర్శని జూరాల ప్రాజెక్టును సందర్శించిన భారీ నీటి శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 28 :**ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టును భారీ నీటి శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, క్రీడాల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఇద్దరు మంత్రులు డ్యామ్ మొత్తం గేట్లను పరిశీలించారు. దానిలో 8, 12, 16, 24, 26, 30, 55, 7 గేట్లకు రూపు తెగిపోయినది కావున ఈ సందర్భంగా బారి నీటి శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ..వాటిని త్వరగా మైనర్ రిపేరు చేస్తామన్నారు. ప్రియదర్శిని జూరాల డ్యాము వాహనాలు రాకపోకలు రహదారి మరియు డ్యాము నిర్మాణ కట్ట ఒకేదానిపై ఉండడం వలన ఇబ్బందిగా ఉన్నది, ఇట్టి దానికి మరో 100 కోట్లు మంజూరు చేస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షంగా నిలబడుతుందని రైతునే రాజుగా చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి,అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు,వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి, సరితా తిరుపతయ్య..వారితోపాటు కాంగ్రెస్ నాయకులు వారితో పాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తిరుపతి మంచినీళ్ల కుంట కలుషితం కాకుండా చర్యలు

## జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :**తిరుపతి పట్టణంలోని మంచినీళ్ల కుంట కలుషితం కాకుండా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు.శనివారం సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసుల తో కలిసి జిల్లా కలెక్టర్ మంచి నీళ్లకుంట ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ, మంచినీళ్ల కుంటకు ఎంతో చరిత్ర ఉందని, తిరుపతిలో ఏకైక మంచి నీళ్లకుంటగా దీన్ని చెప్పుకోవచ్చని,ఇది సుమారు 100 అడుగుల పైచిలుకు విస్తీర్ణంలో ఉందన్నారు. దీని యొక్క మరొక ప్రత్యేకత శ్రీ గోవిందరాజ స్వామి వారి మూలవిరాట్ విగ్రహం కూడా ఈ మంచినీటి కుంట వద్దే ఉందన్నారు. ఇక్కడి సమీప 30 నుంచి 40 వేల మంది ప్రజలు ఈ నీటి కుంట లో ఉన్న కలుషిత నీరు వారి బోర్లలోకి చేరుతోందన్నారు. అదేవిధంగా రుయా, స్విమ్స్ ల నుండి కూడా భూగర్భ జల డ్రైనేజీ ద్వారా కలుషిత నీరు ఇందులో కలుస్తుందని స్థానికులు,కార్పొరేటర్లు, ఎమ్మెల్యే కూడా చెప్పడం జరిగిందన్నారు. ఇదివరకు కూడా తిరుపతి ఐఐటి వారి అభిప్రాయం తీసుకొని దాన్ని ఎలా కలుషితం కాకుండా చూడాలని కోరడం జరిగిందన్నారు. దీన్ని టి టి డి ఆధీనంలోకి తీసుకు రావడానికి టిటిడి ఈవో మరియు చైర్మన్ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. అలాగే మూలవిరాట్ గోవిందరాజస్వామి విగ్రహం కూడా ఇక్కడ ఉన్నందున దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా మనపై ఉ ందన్నారు. ఈ అంశాన్ని ప్రభుత్వ దృష్టికి కూడా తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. అలాగే మరొక మారు తిరుపతి ఐఐటి బృందాన్ని వారి అభిప్రాయాన్ని తీసుకొని దీన్ని ఎలా పునరుద్ధరించాలో తగు చర్యలు కూడా తదుపరి రోజుల్లో తీసుకోవడం జరుగుతుందన్నారు.స్థానిక ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ, తిరుపతి నగరంలో ప్రసిద్ధిగాంచిన మంచినీటి కుంట ఎప్పటి నుంచే ఉందని ,ఈ నీటితోనే గోవిందరాజ స్వామికి అభిషేకం కూడా చేయడం జరుగుతుందన్నారు. ఇక్కడ నీరు కలుషితం కావడం వల్ల ఈ ప్రాంతంలోని సుమారు లక్ష జనాభా కు సంబంధించిన బోర్లలో ఈ నీరు కలుస్తోందని తన దృష్టికి ఇటీవల తీసుకురావడం జరిగిందన్నారు. ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటీ, టిటిడి వారికి తెలపడం జరిగిందన్నారు. అలాగే ఇక్కడ పెరిగిన చెట్లను కూడా తొలగించమని తెలిపామన్నారు.ఈ నీరు కలుషితం కాకుండా ఏ విధంగా చర్యలు తీసుకోవాలో టిటిడి అధికారులతో చర్చించి ,దీనికి మరమ్మతులు చేపట్టడం కలుషిత నీటిని ఎలా శుభ్రం చేయాలో పరిశీలించమని కూడా కోరడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వంశి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య, డిప్యూటీ మేయర్ ఆర్ .సి.మునికృష్ణ ,కార్పొరేటర్లు ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 163 వ వాకర్స్ ఇంటర్నేషనల్ కౌన్సిల్ సమావేశం




## మనిషికి నడకే ఆరోగ్య భాగ్యం

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :**వయసు పైబడిన ప్రతి మనిషికి నడకే ఆరోగ్య భాగ్యమని వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ప్రభావతి పేర్కొన్నారు. శనివారం తిరుపతిలో జరిగిన వాకర్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్స్ ఎలక్ట్ గవర్నర్స్ ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఎలెక్ట్ గవర్నర్ డాక్టర్ పాతపాటి రవిరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రభావతి మాట్లాడుతూ ఇంటర్నేషనల్ స్థాయిలో ఎంపికైన గవర్నర్స్ కు శిక్షణ తరగతులు తిరుపతిలో జరగడం అభినందనీయమన్నారు. డాక్టర్ రవి రాజు మాట్లాడుతూ 40 ఏళ్ల క్రితం వైజాగ్ లో ఆల్వార్ దాస్ ఆధ్వర్యంలో పదిమంది సభ్యులతో ఏర్పడిన వాకర్స్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ నేడు అయిదు లక్షల మంది సభ్యులు కలిగి ఉన్నారన్నారు. భవిష్యత్తులో ఈ సంఖ్యను పది లక్షలకు చేర్చి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. పాస్ట్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు డాక్టర్ రామానందం మాట్లాడుతూ నూతనంగా ఎలక్టయినా గవర్నర్లకు విధివిధానాలను వివరించి ప్రతి మూడు నెలలకు ఒకసారి కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్నారు. డాక్టర్ శర్మ మాట్లాడుతూ సభ్యత్వ సంఖ్యను పెంచి క్లబ్బులను నూతనంగా ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కాగా నేడు 163వ వాకర్స్ ఇంటర్నేషనల్ కౌన్సిల్ మీటును తిరుపతిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభావతి డాక్టర్ రవి రాజు, డాక్టర్ రమానందం, డాక్టర్ శర్మ, సీతారామయ్య కృష్ణకుమారి సుబ్బారెడ్డి నాగభూషణం ఐజాక్ డాక్టర్ విజయలక్ష్మి కోనేటి రవిరాజు మాధవ నాయుడు అమర్నాథ్ పేరూరు సుధాకర్ రెడ్డి కృష్ణారావు గోపి చల్లముని కృష్ణయ్య ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ రావు కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# సేవ చేసేందుకు లయన్స్ క్లబ్ చక్కని వేదిక

- సేవలను మరింత విస్తృత పరచాలి
- లయన్స్ క్లబ్ మల్టీపుల్ కౌన్సిల్ చైర్మన్ రాజారెడ్డి



**నేటిసాక్షి, రాయికల్ :**నిరుపేదలకు సేవ చేయడానికి లయన్స్ క్లబ్ ఒక చక్కని వేదిక అని లయన్స్ క్లబ్ మల్టీపుల్ కౌన్సిల్ చైర్మన్ హనుమండ్ల రాజారెడ్డి అన్నారు. రాయికల్ లయన్స్ క్లబ్ 13వ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం రాయికల్ పట్టణంలోని వి ఎస్ గార్డెన్ లో శనివారం నిర్వహించారు. 2024, -25 సంవత్సరంలో చేపట్టిన 83 సేవా కార్యక్రమాల జాబితాను అధ్యక్షులు మచ్చ శేఖర్ సమావేశంలో వివరించారు. రానున్న నూతన కార్యవర్గానికి సహకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్స్ క్లబ్ మల్టీపుల్ కౌన్సిల్ చైర్మన్ హనుమండ్ల రాజారెడ్డి,రీజియన్ చైర్ పర్సన్ గుంటుక సురేష్ హాజరై 2025 , -26 సంవత్సర నూతన అధ్యక్షులుగా కొత్తపెల్లి రంజిత్, ప్రధాన కార్యదర్శి బొడగం అంజిరెడ్డి, కోశాధికారి బెక్కం తిరుపతి, ఉపాధ్యక్షులు వాసం స్వామి, ఎర్ర సుమన్, జి ఎస్టి కోఆర్డినేటర్ బొమ్మకంటి నవీన్, జి ఏంటి కోఆర్డినేటర్ వాసం ప్రసాద్, జి ఎల్ టి కోఆర్డినేటర్ పారిపెల్లి శివప్రసాద్ లచే ప్రమాణస్వీకారం చేయించారు . ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మచ్చ శేఖర్, మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు, జోన్ చైర్పర్సన్ ప్రకాష్, ఎక్స్టెన్షన్ చైర్ పర్సన్ ఆడెపు మధు, ప్రోగ్రాం చైర్మన్ బత్తిని భూమయ్య, మాజీ జోన్ చైర్పర్సన్ మ్యాకల రమేష్, కాటిపెల్లి రాంరెడ్డి, కోశాధికారి కడకుంట్ల నరేష్, కోశాధికారి కట్ల నర్సయ్య, మాజీ అధ్యక్షులు గంప ఆనందం, దాసరి గంగాధర్, ఎద్దండి దివాకర్, కొమ్ముల ఆదిరెడ్డి, ఎం జె ఎఫ్ ఇందూరి గంగాధర్, క్లబ్ సభ్యులు కట్కం కళ్యాణ్, కొయ్యేడి మహిపాల్,ఆడెపు రాంప్రసాద్,నిమ్మల వెంకట్ రెడ్డి,ఎలిగేటి అనీల్, సుధావేణి మురళి గౌడ్,సామల్ల గోపాల్, కనపర్తి శ్రీనివాస్, మండల్ శ్రీనివాస్, జిల్లాల సూర్యం రెడ్డి, సాంబారు శ్రీనివాస్, మోర రామ్మూర్తి, శ్రీ గద్దె రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# మరికల్ ఎంఈఓ కి ఘన సన్మానం



**నేటి సాక్షి, నారాయణపేట, జూన్ 28 :** పదవి విరమణ పొందిన మరికల్ మండల విద్యాధికారి శ్రీమతి మనోరంజని గారికి శాలువతో సన్మాన కార్యక్రమం జిల్లా విద్యాశాఖ అధికారి గోవింద్ రాజ్ తేదీ 28 -6- 2025 శనివారము కలెక్టర్ కార్యాలయంలో పదవి విరమణ పొందిన మరికల్ మండల విద్యాధికారి శ్రీమతి మనోరంజని గారికి శాలుతో ఘనంగా సన్మానించిన జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు మాట్లాడుతూ మండలానికి మంచి సేవలు చేయడమే కాకుండా మండలానికి ఒక మండల విద్యాధికారి కోల్పోవడం చాలా బాధాకరమని తెలియజేశారు కార్యక్రమంలో ఏ ఎం ఓవిద్యాసాగర్ సీఎంఓ రాజేంద్రకుమార్ సెక్టోరియల్ అధికారి నాగార్జున రెడ్డి శ్రీనివాస్ మధ్యాహ్న భోజన ఇంచార్జ్ అధికారి యాదవ్ శెట్టి జిల్లా సైన్స్ అధికారి హెచ్ భాను ప్రకాష్ జి సి డి ఓ నర్మద బుక్స్ ఇంచార్జి సాయినాథ్ మరియు మండల విద్యాధికారులు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నిజాముద్దీన్ కృష్ణారెడ్డిహొబాలాజీ శంకర్ బాలకృష్ణప్ప ఆంజనేయులు అనిల్ గౌడ్ మాధవి గౌరమ్మ పాల్గొన్నారు.

# తుడా భివృద్ధికి తోడ్పాటు

## జిల్లా కలెక్టర్ ని కోరిన తుడా చైర్మన్..




**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (తుడా) అభివృద్ధికి అన్ని విధాల తోడ్పటును అందించాలని జిల్లా కలెక్టర్ శ్రీ వెంకటేశ్వర్ గారిని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారు కోరారు. శనివారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ గారిని తుడా డాలర్స్ దివాకర్ రెడ్డి గారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు పుష్పగుచ్చం అందజేసి దుస్సాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం తుడా భివృద్ధిపై చర్చించారు. తుడా పరిధిలో చేస్తున్న అభివృద్ధి పనులను కలెక్టర్ కు వివరించారు. తుడా పరిధిలోని అన్ని నియోజకవర్గాలలోని గ్రామాలు, పల్లెల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని తుడా చైర్మన్ వివరించారు. అందుకు అవసరమయ్యే ఆదాయ వనరులపై దృష్టి సారించామన్నారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ తుడా అభివృద్ధికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

# శంకరన్నకు.. ధన్యవాదాలు

## చటాన్ పల్లి రైల్వే బ్రిడ్జి వేగవంతం



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ని కలిసిన సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ... చటాన్ రైల్వే బ్రిడ్జి దగ్గర ఉన్నటువంటి సమస్య గత 30 సంవత్సరాల నుండి వాహనాల రద్దీ ఎక్కువ ఉండడం వలన రాకపోకలకు అంతరాయం కలగడం అలాగే గంటలకొద్దీ రైల్వే గేట్ దగ్గర వాహనదారులు వేచి చూడడం జరుగుతూ వస్తుంది షాద్నగర్ ఎమ్మెల్యే వెంటనే స్పందించి అక్కడ ఉన్న సమస్య పై ఉన్నత అధికారులకు.. తెలియపరచి వెంటనే చటాన్ పల్లి రైల్వే బ్రిడ్జి ఏర్పాటుకి రంగం సిద్ధం చేసినటువంటి వీర్లపల్లి శంకర్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ అలాగే వాహనదారులకు కూడా ఈ యొక్క బ్రిడ్జి ధార ట్రాఫిక్ సమస్యలు తీరిపోతాయని సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ తెలియజేశారు

# రైతులకు కంది విత్తనాల పంపిణీ



**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 28:** నారాయణపేట జిల్లాలోని మక్తల్ పట్టణంలో వ్యవసాయాధికారి కార్యాలయంలో రైతులకు ఉచితంగా కంది విత్తనాలను అందజేసిన తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, క్రీడలు, యువజన మరియు మత్స్యశాఖ మంత్రివర్యులు డా వాకిటి శ్రీహరి అనంతరం వారు మాట్లాడుతూ, రైతులకు నాణ్యమైన విత్తనాలను సకాలంలో అందించాలని సంబంధిత వ్యవసాయ అధికారులను ఆదేశించారు.

# ఆయిల్ ఫామ్ వల్ల అధిక లాభాలు

## చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



**నేటి సాక్షి ప్రతినిధి, చేవెళ్ల (చిక్కిరి శ్రీకాంత్) :**రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం చేవెళ్ల మునిసిపాలిటీ పరిధిలోని దేవుని ఎర్రవల్లి గ్రామ సమీపంలో ఫామ్ ఆయిల్ మెగా ప్లాంటేషన్ తోటను ప్రారంభించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి "తుమ్మల నాగేశ్వర రావు" , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు మరియు చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య ముందుగా ఎమ్మెల్యే మంత్రి శాలువా వేసి స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ ద్వారా నేడు రైతులకు అనేక రకాల లాభాలు చేకూరుతున్నాయని, రైతులు వైవిధ్యమైనటువంటి ఆయిల్ ఫామ్ పంటను ఎక్కువ సంఖ్యలో వేయాలని కోరారు. అనంతరం ఆయిల్ ఫామ్ మొక్కలను నాటి, రైతులకు యూరియాను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధికి నిధులు

## వాకిటి శ్రీహరికి వినతి



**నేటిసాక్షి,నారాయణపేట, జూన్ 28 :** జిల్లా సమాగ్రాభివృద్ధికి అధిక నిధులు కేటాయించి జిల్లా అభివృద్ధికి పూనుకోవాలని పశుసంవర్ధక ,డైరీ అభివృద్ది,యువజన మరియు మత్స్యకార్మిక శాఖ మంత్రి శ్రీ వాకిటి శ్రీహారిని తన నివాసంలో సిపియం జిల్లా నాయకత్వం మర్యాదపూర్వకంగా కలిసి భగత్ సింగ్ జీవిత చరిత్ర పుస్తాకాన్ని అందజేశారు. అనంతరం వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా సిపియం జిల్లా కార్యదర్శి జి వెంకట్రామారెడ్డి గారు మాట్లాడుతూ వాకిటి శ్రీహారి గారు మంత్రి అయినందుకు సంతోశాన్ని వ్యక్తం చేశారు. నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్ట్ క్రింద భూములు కోల్పోతున్న రైతులకు 2013 చట్ట ప్రకారం మార్కెట్ రేట్ కు అదనంగా మూడురేట్లు కలిపి ఇచ్చి ప్రాజెక్ట్ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని కోరారు.జిల్లా సమగ్రాభివృద్ధి, విద్యా,వైద్యం తో పాటు జిల్లాలోని వాగులపై చెక్ డ్యామ్ ల నిర్మాణం చేపట్టాలని అన్నారు,జిల్లా కేంద్రం అభివృద్ధికి 500కోట్లు నిధులు కేటాయించాలని కోరారు. సిపియం జిల్లా నాయకులు గోపాల్ ,అంజిలయ్య గౌడ్, పుంజనూర్ ఆంజనేయులు, గోవింద్ రాజ్ భరత్ కుమార్ నరహింహా, మహేష్ కుమార్,శ్రీకాంత్ ,గొల్ల నరేష్ బ్యాగరి నర్సింలు తదితరులు మంత్రి గారిని సన్మానించారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలి

## ఎం సిపిఐ( యు )ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి పత్రం



**నేటి సాక్షి, నల్లబెల్లి, జూన్ 28:** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో శనివారం ఎం సిపిఐ( యు ) మండల కార్యదర్శి దామ సాంబయ్య. మండల సహాయ కార్యదర్శి మార్త నాగరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని ఎం సి పి ఐ (యు) నల్లబెల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ ముప్పు కృష్ణ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల కార్యదర్శి దామ సాంబయ్య మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించిన ప్రజలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారంటీలనూ నమ్మి ఓట్లు వేసి గెలిపించినారు, కానీ అధికారాంలోకి వచ్చి సవంత్సరాలు గడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వము ఎన్నికల్లో ఇచ్చిన ఒకటి , రెండు హామీలు తప్ప మిగిలిన ఎన్నికల హామీలు బడ్జెట్ లేదనే పేరుతో సంవత్సరం ఆరు నెలల కాలం నుండి కాలయాపన చేయడంలో ఆరితేరిన చేయి అన్నచందంగా ప్రభుత్వపాలన కొనసాగుతున్నది. ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలలో భాగంగా నిరుద్యోగ యువత పెన్షన్, నెలకు ఆటో కార్మికులకు 12000 చొప్పున హామీ ఇవ్వడం జరిగింది.వ్యవసాయ కార్మిక సంక్షేమం కోసం సంవత్సరంకు 15000/ కౌల్ రైతులకు ఇచ్చిన హామీలు మహిళలకు నెలకు ఉచిత రూపాయలు 2500/- హామీ అమలు చేయాలని అలాగే తెలంగాణ ఉద్యమకారులకు, కళాకారులకు, ఇంటి స్థలాలతో పాటు నెలకు 25వేల రూపాయల ఉద్యమ పెన్షన్ హామీని జర్నలిస్టులకు ఇంటి స్థలాలు మొదలగు హామీలను తక్షణమే అమలు చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. మరోవైపు మౌలిక వసతులను కల్పించడంలో ఇతర రంగాలలో తీవ్రంగా విఫలమవ్వడంతో ప్రజలు తీవ్రమైన సమస్యలను ఎదురుకోవాలిసి వస్తుంది, రాష్ట్రంలో విద్యా, వైద్యం దోపిడీ వచ్చలవిడిగా పెరిగింది. సీజనల్ వ్యాధుల విజృంభణ జరుగుతున్న, గ్రామాలలో హెల్త్ క్యాంపులు లేవు.రాష్ట్రంలో ఇప్పటికీ వందలాది గ్రామాలకు బస్సు సౌకర్యం లేదు, జాతీయ రహదారులు మినహా మిగిలిన రహదారులు రోడ్లపై ప్రయాణం చేయాలంటే ప్రజలకు చుక్కలు కనిపిస్తున్నాయి. కావున ఇప్పటికైనా ప్రజా ప్రభుత్వమని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిచి ప్రజా సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కరించాలని కోరుతున్నాము. లేని పక్షంలో రానున్న రోజులలో ప్రజా వ్యతిరేక విధానాలపై ఎం సి పి ఐ( యు) పార్టీ యావత్తు జిల్లా వ్యాప్తంగా ప్రజా ఆందోళనలు ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో, సారయ్య, సాంబయ్య, ఏసోబు, రాజు, రమేష్ ,తదితరులు పలుగొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలపై ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)** రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గంలోని బడంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్‌లో ఉన్న మల్లాపూర్ ప్రభుత్వ పాఠశాలను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించిన ఆమె, సమస్యలు, వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకం అమలుపై పూర్తి సమాచారం తీసుకున్నారు. విద్యార్థులు త్రాగునీటి లభ్యత లేకపోవడం వంటి సమస్యలను వ్యక్తపరచగా, వెంటనే స్పందించిన ఆమె మౌలిక సదుపాయాల లేని పరిస్థితి ఆవేదనకు గురిచేస్తోంది అన్నారు. పక్కనే ఉన్న అంగన్వాడీ పిల్లలతో కాసేపు సరదాగా వారితో ముచ్చటించారు. పిల్లల ప్రకారంగా ఇస్తున్నటువంటి పుడ్డు మరియు ఇతర వివరాలు అడిగి మరీ తెలుసుకున్నారు కావలసిన సదుపాయాల గురించి తక్షణమే వారికి ఏర్పాటు చేయాలని చెప్పి స్థానిక నాయకులకి అప్పజెప్పి త్వరితగతులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "విద్యా వ్యవస్థను గాలికి వదిలేసిన రేవంత్ రెడ్డి సర్కార్ బాధ్యత గలదిగా వ్యవహరించాలి. పాఠశాలలకు తక్షణమే తాగునీరు, మరుగుదొడ్లు, భద్రత, విద్యా సామగ్రి వంటి మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరిస్తున్నాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కృష్ణయ్య, మల్లాపూర్ పాఠశాల హెడ్‌మాస్టర్, మాజీ కార్పొరేటర్ జనగే భారతమ్మ-కొమురయ్య యాదవ్, మాజీ కౌన్సిలర్ దండు గణేష్ ముదిరాజ్, పోరెడ్డి వెంకటరెడ్డి, సిల్వేరి సాంబశివ, శ్రీనివాస్ యాదవ్, కుక్కల పురుషోత్తం, కాల్వ గణేష్ ముదిరాజ్, బొర్రా మాధవరెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎస్.కె. ఖలీల్ పాషా, సంధ నాగేష్, సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వారాహి నవరాత్రులు ఉత్సవాలు

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** రామచంద్రాపురం మండలంలోని రాయల చెరువు లో వెలసియున్న శ్రీ శక్తి పీఠం నందు శుక్రవారం శ్రీ వారాహీ దేవి నవరాత్రుల ఉత్సవాలు, కుర్తాళం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సిద్దేశ్వరానందభారతీ మహాస్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ శ్రీ శ్రీ రమ్యానందభారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా జరుగుతున్నాయి. ముడవ రోజు శ్రీ ధూమ్ర వారాహీ దేవి రూపములో భక్తులకు దర్శనం ఇచ్చారు.ఉదయం పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు మరియు హెూమాలు నిర్వహించారు. శ్రీ ధూమ్ర వారాహీ దేవికి దర్బారు సేవ నిర్వహించారు. ముడవ రోజు సుమారు 6000 మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. తిరుపతి పట్టణానికి చెందిన లాలితపరాయణ మహిళా బృందం వారు ప్రతి సంవత్సరము లాగానే ఈ సంవత్సరం కూడా శ్రీ శ్వేత వరహీ దేవికి సారే సమర్పించారు.అందరికీ అన్న ప్రసాద



వితరణ చేశారు ఈ ఉత్సవాలు వేడుకగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పథకాలపై గిరిజనులకు అవగహన

## జగన్నాథ్పూర్ లో అధికారుల బృందం

**నేటిసాక్షి, రాయికల్ :** గిరిజన మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం పి. యం. ధర్తి ఆబా జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ మరియు జన భగీధరి అభియాన్ పథకం క్రింద జగిత్యాల జిల్లా రాయికల్ మండలం జగన్నాథ్ పూర్ గ్రామము లో శనివారం జిల్లా, మండల స్థాయి అధికారులు పర్యటించారు. కేంద్ర, ప్రభుత్వ పథకాలపై అక్కడి గిరిజనులకు అవగహన కల్పించారు. గిరిజనుల వికాసానికి సామాజిక ఆర్థిక అభ్యున్నతికి అమలు చేస్తున్న పథకం గూర్చి అన్ని లైన్ డిపార్టుమెంటుల ద్వారా అవగాహనా సదస్సును నిర్వహించారు.ఈ సందర్భముగా తహసీల్దార్ నాగార్జున, ఎంపిడిఓ చిరంజీవి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జూన్ 15 నుండి జూలై 15 వరకు బిర్సా ముందా జయంతి ఉత్సవాల సందర్భముగా మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ అథారిటి (మోటా) ద్వారా ఈ కార్యక్రమము దేశ వ్యాప్తముగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ స్కీము కు కేటాయించిన నిధులు రోడ్లు, నీటి సౌకర్యం, ఇండ్లు ఆధార, ఆబా కార్డ్, బ్యాంకు ఖాతాలు అంగన్వాడి కేంద్రాలు మొదలైన సౌకర్యాలు కల్పిస్తూ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చి దిద్దడమే ఈ స్కీము యొక్క ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈ సదస్సుకు జిల్లా వైద్యాధికారి



ప్రమోద్, ఆర్డబ్ల్యుఎస్ డిఇ రామారావు, ఎఇ తరుణ్, మేడికల్ అధికారి సతిష్ , ఎంపిఓ సుష్మ, ఎపిఓ దివ్య, పిఆర్ఎఇ ప్రసాద్, విద్యుతు ఎఇ అరుణ్, ఎఫ్ఆర్ఓ భుమేష్సిడిపిఓ మమత, ఎంఇఓ రాఘవులు, ,ఎటిడిఓ దివాకర్ రావు తదితరులు పాల్గొన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
29 జూన్ 2025


# ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత-ట్రాఫిక్ నియమాల అవగాహన

**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు శనివారం హనుమకొండ ట్రాఫీక్ పోలీస్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత-ట్రాఫిక్ నియమాల గురించి శుభం గార్డెన్ లో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో అడిషనల్ డిప్యూటి కమీషనర్ ఆఫ్ పోలీస్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆటోడ్రైవర్ యూనిఫామ్ ధరించాలని, ఆటో నడపటానికి అవసరమైన పేపర్స్ కలిగి ఉండాలని, మద్యం తాగి ఆటో నడపవద్దని, ప్రయాణికులతో మర్యాదగా నడుచుకోవాలని ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, పరిమితికి మించి అధిక వేగం తో ఆటో నడపవద్దని, అధిక ప్రయాణికులతో ప్రయాణం చేయద్దని , నిర్దేశించిన ప్రదేశం లోనే ఆటోలు పార్కింగ్ చేయాలని, ఏదైనా నేర సమాచారం ఉంటే అట్టి సమాచారాన్ని పోలీస్ వారికి తెలియ పరచాలని మరియు ట్రాఫిక్ పోలీస్ కి సహకరించి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమం లో టి. సత్యన్నారాయణ ఏసిపి ట్రాఫిక్ వరంగల్ జి. సీతారెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ హనుమకొండ ఎస్సై లు కొమురెల్లి,



నారాయణ, సిబ్బంది మరియు 600 వందల మంది ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇవ్వాలి

- **మిగతా వారికి అందరికీ కూడా ఇళ్లు మంజూరు చేయాలి**
- **6 గ్యారంటీ లు 420 హామీలు నెరవేర్చాలి**

**నేటి సాక్షి, బెజ్జంకి:** బెజ్జంకి మండల కేంద్రంలో తాజా మాజీ ఎంపీపీ నివాసంలో భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా లేదని,ఎంపీడీవో కు సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేసుకోగా అధికారులు ఇచ్చిన సమాచారం మే- రకు 501ఇళ్లు మంజూరు అయితే 492 మందికి మాత్రమే ప్రొసీడింగ్స్ ఇచ్చారని, ఆ ప్రొసీడింగ్స్ కూడా పోలీస్ పహారాలో అందజేశారని,మిగతా వారికి ఇవ్వలేదని,వారికి ఇచ్చేంతవరకు కలెక్టర్ గారికి పిర్యాదు చేస్తామని, వారికి కూడా ముగ్గు పోయాలని వీటితోపాటు మండల వ్యాప్తంగా 4200 లబ్ధిదారులు ఉన్నారని కాబట్టి వారికి తక్షణమే ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. అనంతరం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్ మాట్లాడుతూ బెజ్జంకి,తోటపల్లి,చీలాపూర్ గ్రామాల్లో డబుల్ బెడ్ రూములు పూర్తి పారదర్శకంగా ఇవ్వడం జరిగిందని, ఆర్ఐ, ఎమ్మార్వో ఎంక్వయిరీ చేసి పూర్తిగా అర్హులైన వారికే డబల్ బెడ్ రూములు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా బేగంపేట్ నుండి బెజ్జంకి వరకు



రోడ్డు 6 కిలోమీటర్ల మేరకు మేము మంజూరు చేశాము. అందులో 4 కిలోమీటర్ల నిర్మాణం పూర్తి అయ్యిందనీ,మిగతా పనులను మీరు అతి త్వరలో పూర్తి చేయాలని,6 గ్యారంటీ లు,420 హామీలు, ఈ ప్రభుత్వం అమలు చేయాలని ఎమ్మెల్యేను డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు బోయినపల్లి శ్రీనివాసరావు,మాజీ సర్పంచులు చింతలపల్లి సంజీవరెడ్డి,జెల్ల ఐలయ్య, మాజీ ఎంపీటీసీ దుంబాల రాజా మహేంధర్ రెడ్డి, ముక్కిస రాజిరెడ్డి,ఎలుక దేవయ్య, నలువాల స్వామి,మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ ముక్కిస తిరుపతి రెడ్డి,మాజీ దేవస్థానం చైర్మన్ బండారి రాములు,సోషల్ మీడియా ఇంచార్జి ఎల శేఖర్ బాబు,పట్టణ అధ్యక్షులు వంగల నరేష్, కుర్ర అయిలయ్య, బామండ్ల లక్ష్మణ్,యువజన విభాగం మండల అధ్యక్షులు బిగుళ్ల మోహన్, బిగుళ్ల దుర్గ సుదర్శన్,చౌదరి మల్లేశం, మామిడ్ల తిరుపతి, దొంతర వేణి ఓదెలు, రాగుల మహేష్, కనగండ్ల సతీష్,గజ్జెల రాజు,లింగాల బాబు, అడుకని వెంకటేశ్, బోనగిరి నవీన్ ,రావుల అనిల్, మంకాల రాజు, బొడిగే అనిల్, బండిపెళ్ళి రాములు, నాగరాజు, డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆరోపణలపై తీవ్ర నిరసన

- **లబ్ధిదారుల మీడియా సమావేశం**
- **నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇచ్చారు.**
- **గుంట భూమి లేని నాకు దళిత బంధు పథకం ఇచ్చారు**

**నేటి సాక్షి, బెజ్జంకి:** బెజ్జంకి మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు శనివారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ నిన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన అసత్య ప్రచారాన్ని ఖండిస్తున్నామని, నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేశారని, మేము ఒక్క రూపాయి కూడా ఎవరికి ఇవ్వలేదని, పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక నిర్వహణ జరిగిందని,అదేవిధంగా దళిత బంధు పథకం లబ్దిదారులు మాట్లాడుతూ గుంట భూమి లేని నాకు దళిత బంధు పథకం వచ్చిందని, ప్రస్తుత కాంగ్రెస్ నాయకులు



అనుచిత వ్యాఖ్యలు,పసలేని ఆరోపణలు చేస్తున్నారని,మా పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని తెలిపారు. ఈ సమావేశంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల,దళిత బంధు పథకం లబ్దిదారులు పాల్గొన్నారు.

# బాలల సంరక్షణకై సమన్వయంతో పని చేయాలి

## అడిషనల్ డీసీపీ రవి

**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** బాలలను సంరక్షించుటకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని వరంగల్ పోలీస్ కమిషనరేట్ అడ్మిన్ అడిషనల్ డీసీపీ సూచించారు. జులై 1వ తారీఖు నుండి నెల రోజుల పాటు నిర్వహించబడే ఆపరేషన్ ముస్కాన్-11వ విడత కార్యక్రమంపై అదనపు డీసీపీ ఆధ్వర్యంలో శనివారం కమిషనరేట్ కార్యాలయంలో అధికారుల సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. హ్యూమన్ ట్రాఫిక్ విభాగంతో పాటు వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాల వివిధ ప్రభుత్వ శాఖలు అనగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైల్డ్ లైన్1098 విద్యాశాఖ, కార్మిక శాఖ చెందిన అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి ఎన్ రవి మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ భారతదేశ వ్యాప్తంగా తప్పిపోయిన పిల్లలను, భిక్షాటన చేయుచున్న పిల్లలను, నిరాదరణ కలిగిన పిల్లలకు మరి ముఖ్యంగా బాల కార్మికులను సంరక్షించే ప్రాథమిక ఉద్దేశాలతో నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమం వలన బాధితులైన పిల్లల్ని సంరక్షించి వారి కుటుంబాలకు అప్పగించడం జరుగుతుందని ఈ సంవత్సరము11వ విడత ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని జులై 1 నుంచి 31 వరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహిస్తు బాలల సంరక్షణ కొరకు ప్రత్యేకంగా పోలీస్ టీం లను ఏర్పాటు చేయడం జరిగిందని అంతేగాక హాజరైన అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను అందరం సమన్వయంతో కలిసి



పనిచేసి జిల్లాలో బాలల సమస్యలు లేని విధానంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ను తెలంగాణ రాష్ట్రంలో ముందు ఉండేలా కృషి చేయాలని సూచించారు వివిధ శాఖల మధ్య ఏమన్నా సమస్యలు ఉత్పన్నమైతే తప్పని సరిగా నా దృష్టికి తీసుకు రావాలని తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎవరైనా 18 సంవత్సరాల లోపు పిల్లల్ని హింసించిన భిక్షాటన చేపించిన పిల్లల్ని బాల కార్మికులుగా మార్చిన అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారము కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు డీసీపీ హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో భాగంగా ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంపై రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించడం తో పాటు అన్ని శాఖల ప్రతినిధులతో ఆపరేషన్ ముస్కాన్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ అన్నమనేని అనిల్ చందర్, ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ చాణక్య, వినోద్, రజిత చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబెర్స్ వరంగల్ జనగాం నుండి సుజాత, శ్రీలత, ఎఫ్ ఎం ఎం సోషల్ సర్వీస్ సొసైటీ డైరెక్టర్ సిస్టర్ సహాయ, మై ఛాయిస్ ఫౌండేషన్ రాష్ట్ర కో..ఆర్డినేటర్ జన్ను క్రాంతి తో పాటు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏర్పాటు చేయబడిన 9 పోలీసు టీముల ఇంచార్జి సిస్ మరియు సిబ్బంది, బాలల సంరక్షణ అధికారులు, చైల్డ్ లైన్ కో..ఆర్డినేటర్లు, విద్యాశాఖ నుండి అధికారులు ఎన్జీవో ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గోరింటాకు సంబరాలు



**నేటిసాక్షి, రాయికల్:** రాయికల్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో అంగరంగ వైభవంగా గోరింటాకు సంబరాలు శనివారం జరుపుకున్నారు. ఎన్నో ఔషధ గుణాలున్న గోరింటాకు ఈ ఆషాడ మాసంలో పెట్టుకోవడం వల్ల శరీరంలోని వేడిని తగ్గిస్తుందని ఇది శుభానికి సూచన అని రాయికల్ మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు అన్నారు. సాధారణంగా ఇళ్లల్లో జరుపుకునే ఈ గోరింటాకు ఉత్సవాన్ని బాలికల పాఠశాలలోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు బాలబాలికలు అంతా ఒక కుటుంబం లాగా కలిసి ఒక పండగ వాతావరణం లాగా జరుపుకోవడం జరిగింది. 110 మంది విద్యార్థులు కొత్తగా చేరడం వల్ల మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ విద్యార్థుల చేరికతో మరింత ఉత్సాహంగా పనిచేస్తామని ఉపాధ్యాయులు తమ ఆనందాన్ని వెలిబుచ్చారు మరియు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పొన్నం రమేష్, రవీందర్, మల్లేశం, గంగ జమున, సత్యనారాయణ, అలీ, రాజా, తిరుమల, గంగాధర్, వనిత, శివానందం, గంగాధర్, యాస్మిన్ ఫాతిమా, పద్మజ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :**కార్వేటి నగరరంగాధర నెల్లూరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ వి యం థామస్ పుట్టినరోజు సందర్భంగా కార్వేటినగరం రాస్ వృద్ధాశ్రమం నందు తెలుగు దేశం పార్టీ నాయకులు వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి, వృద్ధులకు అన్న దానం చేసి , పండ్లని పంచి పెట్టారు ఎమ్మెల్యే పుట్టిన రోజు వేడుకలు వృద్ధుల సమక్షంలోఘనంగా ఆనందోత్సహాలతో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగు దేశం నాయకులు బాబు యాదవ్ , ఆర్ కె వి బి పేట నాయకులు చెంగల్రాయులు,నాగభూషణం రెడ్డి,ఢిల్లీ బాబు రెడ్డి ,సతీష్ రెడ్డి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కి జన్మదిన శుభాకాంక్షలు



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్ వి. ఎం. థామస్ పుట్టినరోజు సందర్భంగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువత అధ్యక్షులు కిషన్ చంద్ ఆధ్వర్యంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ పుష్పగుచ్చాలు అందించి దుశ్శాలవతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు బట్టే చాణిక్య ప్రతాప్, ఇనాం కొత్తూరు టిడిపి సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, యువ నాయకులు మురళి రెడ్డి, జక్కదోనా బూత్ కన్వీనర్ లోకేష్ యాదవ్ మరియు బిజెపి జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పాముల శేషాద్రి.

# ఆగ్రో ఇండస్ట్రీస్ మిల్లులు తనిఖీ



**నేటి సాక్షి, కొడిమ్యాల జూన్ 28:** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని శ్రీరాములపల్లి, కొడిమ్యాల పూడూర్ గ్రామల లో రేషన్ షాపులను శనివారం మల్యాల ఫుడ్ ఇన్స్పెక్టర్, కట్ట విష్ణు, తనిఖీ చేసి, శ్రీ హరి హర ఆగ్రో ఇండస్ట్రీస్ శ్రీ అమృత ఆగ్రో ఇండస్ట్రీస్ మిల్లులు తనిఖీ చేయడం జరిగింది మిల్లులు రబీ సీజన్ 23-24 కి సంబంధించి ప్రభుత్వానికి చెల్లంచవలసిన సిఎంఆర్ గడువు తేదీ లోపల చెల్లించుటకు ఆదేశించినైనది. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బి.ఎస్ లత , డిఎం సివిల్ సప్లై జితేంద్ర ప్రసాద్,డిటిసిఎస్ మల్యాల శ్రీ కట్ట విష్ణు,స్వామి ఫుడ్ ఇన్స్పెక్టర్, కట్ట ఆర్ ఐ కరుణాకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...




## ఆలయం అభివృద్ధికి గ్రామస్తుల కృషి



**నేటి సాక్షి, బెజ్జంకి:** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని దాచారం గ్రామంలో ఉన్న శతాబ్దాల చరిత్ర కలిగిన శ్రీ సీతారామస్వామి ఆలయం ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్న నేపథ్యంలో, గ్రామంలోని అన్ని కుల సంఘాలు ఏకమై ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంగా శనివారం నూతన ఆలయ అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి అధ్యక్షులుగాధీటి బాలనర్సును ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఉపాధ్యక్షులు గుండారం రాజయ్య,రెడ్డబోయిన చంద్రశేఖర్,కొలిపాక రాజు, గాజుల సంపత్ కుమార్, ప్రధాన కార్యదర్శి పెంటమీధి వెంకయ్య, కనగండ్ల తిరుపతి కోశాధికారి మంగళహారపు దామోదర్,కార్యదర్శులు కనపర్తి భూశంకర్, దయాల నరేష్, లింగాల సంజీవయ్య, గాజ రాజు,సభ్యులుగా బొడిగ కనకయ్య, వడ్లకొండ శ్రీనివాసు లను ఎన్నుకున్నారు.

## వరంగల్ ఏ. ఎస్పీగా శుభం ప్రకాష్



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధి లోని వరంగల్ డివిజన్ ఏ ఎస్పీగా ఎన్. శుభం ప్రకాష్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2022 ఐ. పి. ఎస్ బ్యాచ్ కు చెందిన శుభం 2024 సంవత్సరంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో ఆరు నెలల పాటు ట్రైనీ ఐ. పి. ఎస్ గా విధులు నిర్వహించారు. ప్రస్తుతం వరంగల్ ఏసీపీ గా పని చేస్తున్న నందిరాం నాయక్ డిజిపి కార్యాలయంకు బదిలీ అయ్యారు.

## మిత్రున్ని పరామర్శించిన ...



**నేటి సాక్షి- మేడిపెల్లి దుమాల అనీల్ జూన్ 28 :**మేడిపల్లి మండల కేంద్రానికి చెందిన మకిలి రవితేజ, కి నిన్న రాత్రి ఆక్సిడెంట్ జరిగింది జగిత్యాల లోని నరహరి హాస్పిటల్లో ఉన్న విషయం తేలుకున్న వారి స్నేహితులు. అనిల్, అజయ్, రాకేష్,మధు, అజయ్, వెళ్ళి చూసి పరామర్శించడం జరిగింది.

## కంది విత్తనాలు పంపిణీ



**నేటి సాక్షి, బెజ్జంకి:** బెజ్జంకి మండల కేంద్రంలోని రైతువేదిక లో జాతీయ ఆహార భద్రత మిషన్ కార్యక్రమంలో భాగంగా నాలుగు కిలోల కంది పంట విత్తనాల బ్యాగులను శనివారం పంపిణీ చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ పులిక్రిష్ణ.కంది పంట సాగు విస్తీర్ణం పెంపుదల కొరకు ప్రభుత్వం రైతులకు చేయూతగా వంద శాతం సబ్సిడీపై ఇస్తుందని అన్నారు. రైతులు పప్పు దినుసు పంట సాగుపై శ్రద్ధ చూపాలని తెలిపారు. పంట సాగు మెలకువల గురించి వ్యవసాయ అధికారి సంతోశ్ రైతులకు వివరించారు. ఆలయ చైర్మన్ జెల్ల ప్రభాకర్, మాజీ మార్కెట్ చైర్మన్ పోచయ్య, డైరెక్టర్ మల్లేశం, కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి, బోనగిరి మధు పర్శరాములు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితులకు చెక్కులు



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్లలో ఇటీవలే గణపతి విగ్రహాల తయారీ దగ్గర విద్యుత్ షాక్ తో ప్రమాదవశాత్తు మరణించిన కోరుట్ల కి చెందిన ఎల్లుట్ల సాయి,అల్వాల వినోద్ కుటుంబ సభ్యులకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తో కలిసి పది లక్షల రూపాయల విలువగల చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ అందజేశారు. వీరి వెంట జువ్వాడి బ్రదర్స్ ఉన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి దర్శనం చేసుకున్న దేవదాయ శాఖ కమిషనర్

**నేటి సాక్షి . కొడిమ్యాల జూన్ 28:** శనివారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా దేవస్థానల సహాయ కమిషనర్ దేవాదాయ శాఖ నాయని సుప్రియ, కొడిమ్యాల మండలంలోని నల్లగొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంకు విచ్చేసి శ్రీ స్వామి వారిని దర్శనం చేసుకొని దేవస్థానంకు సంబంధించిన భూములను పక్కనే ఉన్న రైతులు ఆక్రమించిన భూములను పరిశీలించి అక్రమణ దారులను పిలిచి వారిపై ఆగ్రహం వ్యక్తం చేసి ఇది దేవస్థానం నకు చెందిన భూమి ఇందులో సాగు చేయటం తప్పు సాగు చేసినచో చట్టపరమైన చర్యలు తీసుకుంటాము. ఒకవేళ దేవస్థానం భూమి హద్దులు దాటి చేస్తే ట్రాక్టర్ ద్వారా చెడగొడతాము అని హెచ్చరించినారు. తర్వాత వనమహోత్సవ కార్యక్రమంలో శ్రీయుత సహాయ కమిషనర్ దేవాదాయ ధర్మదాయ శాఖ ఉమ్మడి కరీంనగర్ జిల్లా శ్రీమతి నాయిని సుప్రియ, పాల్గొని గుట్టపైన పార్కింగ్ ప్లేస్ లో 200 చెట్లు నాటరు ఇందులో స్థానిక ఎస్సై సందీప్,దేవదాయ ధర్మాదాయ శాఖ జగిత్యాల డివిజన్ పరిశీలకు శ్రీ యం. రాజమౌళి, దేవస్థానం కార్యనిర్వాణాధికారి వీ. వెంకన్న,స్థానికులు చెన్నాడి రమాపతి రావు,మాజీ సర్పంచ్ మల్లేశం, అర్చకులు కే



శ్రీనివాసచార్యులు, రజనీకాంత్ చార్యులు,మనోజ్ కుమార చార్యులు, జూనియర్ అసిస్టెంట్లు కే కమలాకర్, జి రవి ఆలయ సిబ్బంది మహేష్ రమేష్ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపితె జైలు శిక్ష

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా గత వారంలో 19 మంది వాహన దారులు జైలు శిక్ష అనుభవించారని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వానదారులు మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా పత్యక్షంగాని, పరోక్షంగాని రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారకులు కావడంతో కొన్ని సందర్భాల్లో సదరు మద్యం సేవించి వాహనదారుడు సైతం రోడ్డు ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్నారు. తద్వారా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఇది దృష్టిలో వుంచుకోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ మద్యం సేవించి వాహనదారుల వలన కలిగే రోడ్డు ప్రమాదాల నివారణకై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఇందులో భాగంగా వరంగల్ ట్రైసిటి పరిధిలో ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ పోలీసులు నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీలు చేపట్టడం జరుగుతుందని అలాగే గ్రామీణా ప్రాంతాల్లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీలు నిర్వహించబడుతున్నాయి. ప్రధానం వరంగల్ ట్రై పరిధిలో ట్రాఫిక్ పోలీసులు చేపట్టే డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీల్లో పట్టుబడిన వాహన దారులకు ముందుగా కమిషనరేట్ కార్యాలయములోని ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్ వాహనదారుల కుటుంబ సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం కోర్టులో న్యాయమూర్తి ఎదుట పర్చడం ద్వారా వాహనదారులకు కోర్టులో జైలు శిక్ష లేదా జరిమానా విధించడం జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనరేట్లో గత వారం ట్రైసిటి ట్రాఫిక్ పోలీసులు ముమ్మరంగా జరిపిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీల్లో మొత్తం 368 కేసులు నమోదు కాగా, ఇందులో 19 మందికి వాహన దారులకు జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు ఇవ్వగా, 5 లక్షల 82వేల రూపాయలు వాహన దారులపై ఫైన్ రూపంలో కోర్టులో జరిమానాలు చెల్లించారని పోలీస్ కమిషనర్ వెల్లడిరచారు. నమోదైన కేసుల్లో అత్యధికంగా వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో 168 కేసులు నమోదు కాగా ఇందులో 06 మందికి జైలు శిక్ష పడగా, 2 లక్షల 22వేల ఐదు వందల రూపాయల్లో వాహనదారులు కోర్టులో జరిమానా చెల్లించారు. ఇదే రీతిలో హన్మకొండ పరిధిలో 104 కేసులో 08 మందికి జైలు శిక్ష, 1 లక్ష 09 వేల రూపాయల జరిమానా, కాజీపేట పరిధిలో మొత్తం 95 కేసులు నమోదు కాగా ఇందులో ఐదుగురి కి జైలు శిక్ష పడగా, మిగితా కేసుల్లో మొత్తం 2 లక్షల 50 వేల ఐదు వందల రూపాయలు జరిమానా చెల్లించారని పోలీస్ కమిషనర్ వెల్లడించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ వాహన దారులకు సూచన చేస్తూ మీ కుటుంబాన్ని దృష్టిలో వుంచుకోని వాహన దారులు మద్యం సేవించి వాహనం నడపవద్దని, మీరు చేసే తప్పిదాలతో ఇతరులు కూడా ప్రాణాలు కోల్పోయినవారు కొందరైతే మరి కొందరు ఆంగ వైకల్యంగా జీవితాలను కొనసాగిస్తున్నారని. ఇకన్నైన వాహన దారులు మద్యం సేవించి వాహానాలు నడపవద్దని మీ గమ్యానికి సురక్షితంగా చేరుకోవడమే ప్రధాన లక్ష్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.

## చెవిరెడ్డి లక్ష్మీకి మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి ఓదార్పు



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అక్రమ లిక్కర్ కేసులో అరెస్టు చేసి జైలుకు పంపడం, ఆయన కుమారునిపై కూడా అక్రమ కేసు బనాయించడంను తెలుసుకున్న అనంతపురం జిల్లా ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి శనివారం తుమ్మలగుంటకు చేరుకున్నారు. ఇంటి వద్దనే మానసిక వేదనను అనుభవిస్తున్న చెవిరెడ్డి లక్ష్మీని ఓదార్చుతూ ధైర్యం చెప్పారు. దేవుని ఆశీస్సులతో ప్రజలందరి దీవెనలతో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిలు కడిగిన ముత్యంలా బయటకు వస్తారన్నారు. అంత వరకు చెవిరెడ్డి కుటుం‘ సభ్యులకు చంద్రగిరి ప్రజలు అందరూ అండగా నిలబడతారన్నారు. అనంతరం ఆయన చెవిరెడ్డి ఇంటి వద్దనున్న పార్టీ నేతలు, కార్యకర్తలతో మాట్లాడుతూ జగనన్న స్ఫూర్తితో చెవిరెడ్డి పోరాట పటిమ కలిగిన నాయకుడని, ఆయన బిడ్డ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి అశేష ప్రజాదరణ కలిగియున్న యువ నాయకుడుగా విశ్వేశ్వరరెడ్డి వెల్లడించారు. ఆ ఇద్దరినీ చంద్రగిరి నియోజకవర్గం నుంచి దూరం చేయడానికి కూటమి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని, అందులో భాగమే ఈ అక్రమ అరెస్టులు జరిగాయన్నారు. చంద్రబాబు కుట్రపూరిత పాలనకు చెవిరెడ్డి కుటుంబం బలవడం దురదృష్టకరమైన విషయమన్నారు. భవిష్యత్తులో ఇంకా ఎంత మంది ముఖ్యనేతలను జైలు పాలు చేస్తారో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు తిరగబడే రోజులు దగ్గరలో వున్నాయని, జగనన్న పాలనలో అందరికీ మళ్లీ మంచి రోజులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## దేశ భవిష్యత్తు నవతరం చేతిలో ఉంది-ఎమ్మెల్యే



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** నవతరం, యువతరం చేతుల్లోనే దేశ భవిష్యత్ ఉందని.. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. ఆడవాళ్లు మగవాళ్లు అనే బేధం లేకుండా ప్రతి ఒక్కరు తమ ప్రతిభను చాటుకొని ఉద్యోగాల్లో రాణించాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పేర్కొన్నారు. కోరుట్ల లోని కటకం సంగయ్య ఫంక్షన్ హాల్ లో జాబ్ మేళా ద్వారా 556 మంది కోరుట్ల యువతకు కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ ఉద్యోగ అవకాశాలు కల్పించారు. పట్టణంలోని కట్కం సంగయ్య ఫంక్షన్ హాల్లో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళా లో 1756 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ మెగా జాబ్ మేళా ద్వారా 556 యువతకు ఉపాధి కల్పించారు. తెలంగాణలో యువతరం గళం ఎత్తితేనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని పేర్కొన్నారు. కొత్త తరం తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు గడించేలా ముందుకు తీసుకెళ్లవలసిన అవసరం ఉందన్నారు. యువత తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని తమ స్కిల్స్ ను ఉపయోగించి దేశ పునర్నిర్మాణానికి అవసరమైన మేధోసంపత్తిని పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. జాబ్ ప్రొఫైల్స్ రోజురోజుకు మారిపోతున్నాయని కృత్రిమ మేదస్సు ద్వారా సరికొత్త ప్రపంచం ఆవిష్కరణం కానుందని తెలిపారు. 30 ఏళ్ల క్రితం చైనా, ఇండియా స్థూల ఉత్పత్తిలో తలసరి ఆదాయంలో సరి సమానంగా ఉండేవన్నారు. కాలక్రమమైన చైనా అభివృద్ధి చెందిన దేశంగా వృద్ధి సాధించిందన్నారు. భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశం గానే మిగిలిపోయిందని పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో భారతదేశం అభివృద్ధి చెందాలంటే మహిళలు విద్య ,వైజ్ఞానిక, ఉద్యోగ రంగాల్లో రాణించాలన్నారు. జాబ్ మేళాలో ఏ ఉద్యోగం సాధించిన జాయిన్ కావాలని, హైదరాబాదులో మహిళలకు ఏ అవసరం ఉన్న తనను సంప్రదించాలని సాయం అందించేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే సంజయ్ హామీ ఇచ్చారు. తొలిమెట్టు నుంచే మలీ మెట్టుకు చేరుకుంటామని, ఉన్నత ఉద్యోగంలో స్థిరపడేందుకు ఉద్యోగ అనుభవం దోహదం చేస్తుందని తెలిపారు. 75 కంపెనీలకు చెందిన ప్రతినిధులు ప్రత్యేకంగా స్టాల్స్ ఏర్పాటు చేసి కేటగిర్లవారీగా నిరుద్యోగ యువతకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఐటీ, ఫార్మా, ఫైనాన్స్, బ్యాంకింగ్ రంగాలకు చెందిన కంపెనీలు జాబ్ మేళాలో పాలుపంచుకున్నాయి.